సూర్య 19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com








visit us @ http://epaper.suryaa.com

సంపుటి 19 | సంచిక 16

గురువారం | 6 నవంబర్ 2025 | విజయవాడ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక బహుళ పాడ్యమి సా.4.51 వరకు, భరణి ఉ.8.40, వర్జ్యం రా.7.49 నుంచి 9.18 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.50 నుంచి 10.35 వరకు తిరిగి మ.2.22 నుంచి 3.07 వరకు


### భారత్‌కు రష్యా
## బంపర్ ఆఫర్



6లో

- శత్రు దేశాల గుండెల్లో పరుగెడుతున్న రైళ్లు..!
- "కెహెచ్ -69 స్టెల్త్ ఎయిర్-లాంచ్డ్ క్రూయిజ్" క్షిపణి టెక్నాలజీ భారత్‌కు బదిలీ
- సుఖోయ్-30 ఎంకెఎల్ ఫైటర్ జెట్లలో ఉపయోగించేందుకు రష్యా అనుమతి

### భారత్‌కు
## సాయం చేస్తాం




6లో

- చైనా కీలక ప్రకటన
- దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం తగ్గించేలా సాయం
- ఎక్స్‌లో పోస్టు చేసిన భారత్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి

### గిరిజన 'గూడెం'లో తొలిసారి
# విద్యుత్ కాంతులు

- కేంద్ర ప్రభుత్వ నిధులు, రాష్ట్ర విద్యుత్ శాఖ సాయంతో పనులు
- 17 కుటుంబాలున్న గిరి శిఖర గ్రామానికి సుమారు 9.6 కిలో మీటర్ల మేర 217 విద్యుత్ స్తంభాలు
- ప్రతీ ఇంటికీ 5 బల్బులు, ఒక ఫ్యాన్ ఏర్పాటు
- పవన్ కళ్యాణ్ ఫొటోకి పాలాభిషేకం చేసిన గిరి పుత్రులు



2లో

ప్రపంచానికి దూరంగా విసిరేసినట్టు అడవిలో ఉండే 'గూడెం' అనే గ్రామం అది. అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, రొంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉంది. గూడెం గ్రామ ప్రజల ఇళ్ళలో నేటి వరకూ విద్యుత్ వెలుగులు లేవు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలైనా వారు పడుతున్న వెతలు బాహ్య ప్రపంచానికి తెలియవు. అలాంటి గిరిపుత్రుల సమస ్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన సుతో అర్థం చేసుకున్నారు. ఐదు నెలల్లోనే ఆ గిరిజన గ్రామ ంలో వెలుగులు నింపారు. గిరిపుత్రుల ముఖాల్లో ఆనంద కాంతులు వెల్లివిరిసేలా చేశారు. బుధవారం ఆ గ్రామంలో ఉన్న 17 ఇళ్ళకీ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు. కార్తీక పౌర్ణమి రోజున బయట వెన్నెల కాంతులు... గూడెం ప్రజల ఇళ్ళలో విద్యుత్ కాంతులు విరుస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, రొంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గూడెం గ్రామం ఉంది. మండల కేంద్రానికి 50 కిలోమీటర్ల దూరంలో 17 ఆవాసాలతో ఉంది ఆ గ్రామం.

### విజన్ ఉంటేనే ఏ రంగంలోనైనా
# అభివృద్ధి సాధ్యం

- ప్రభుత్వాలు, ప్రైవేటు రంగం కలిసి పని చేస్తేనే భావితరం సురక్షితం
- 2047 నాటికి ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది భారత్ ఆకాంక్ష
- సాంకేతికత ఆధారిత డేటా, రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థల వల్ల కచ్చితమైన తుఫాన్ అంచనాలు
- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న చంద్రబాబు
- భాగస్వామ్య సదస్సుకు రావాలంటూ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

ప్రపంచాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న వాతావరణ మార్పుల సమస్య పరిష్కారానికి దేశాలన్నీ అత్యవసరంగా పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతికూల వాతావరణంతో పెనుముప్పు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు రాక ముందే మేల్కోవాలని అభిప్రాయపడ్డారు. లండన్‌లోని గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న చంద్రబాబు భవిష్యత్తు తరాలకు మెరుగైన పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు. ప్రభుత్వాలు, ప్రైవేటు రంగం కలిసి పని చేస్తేనే భావితరం సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు.



3లో

### ఎమ్మెల్యేల పని తీరుపై
# లోకేష్ అసహనం

- ఐదువేల ఫిర్యాదులు స్వీకరణ 70వ ప్రజా దర్బార్ నిర్వహణ
- ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై లోకేష్ హాట్ కామెంట్
- రాష్ట్ర కార్యాలయంలో 10 గంటల పాటు ఉన్న లోకేష్
- నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు సరిగా పనిచేయడం లేదని భావించిన లోకేష్



2లో

టీడీపీ రాష్ట్రకార్యాలయంలో దాదాపు పది గంటల పాటు గడిపిన మంత్రి లోకేశ్ ప్రజల నుంచి సుమారు 5 వేల ఫిర్యాదులను స్వీకరించారు. టీడీపీ యువనేత నారా లోకేశ్ ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. మంగళ వారం టీడీపీ రాష్ట్రకార్యాలయంలో దాదాపు పది గంటల పాటు గడిపిన మంత్రి లోకేశ్ ప్రజల నుంచి సుమారు 5 వేల ఫిర్యాదులను స్వీకరించారు. అధికారంలోకి వచ్చిన నుంచి లోకేశ్ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారు. గెలిచిన కొత్తలో రోజూ ఈ కార్యక్రమం నిర్వహించగా, ఇటీవల పని ఒత్తిడి పెరిగిపోవడంతో వీలు చిక్కినప్పుడు మాత్రమే ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. కొద్దిరోజులుగా అధికారిక విధులతో పూర్తిగా బిజీ అయిపోయిన మంత్రి లోకేశ్ మంగళవారం తీరిక చూసుకుని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు.

# భారత సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగొద్దు
### రాహుల్ గాంధీకి రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్

### తుఫాన్ వల్ల నష్టపోయిన
# ప్రతి రైతుని ఆదుకుంటాం

- అన్ని కుటుంబాలకు న్యాయం చేస్తాం
- పది రోజుల తర్వాత బయటకు వచ్చి పనికిమాలిన విమర్శలు చేసిన జగన్




2లో

మోంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతీ రైతుని, ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. ఏలూరు జిల్లాలోని నూజివీడు టిడిపి కార్యాలయంలో బుధవారం పాత్రికేయులతో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టం జరగకుండా ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం, కూటమి నాయకులు కార్యకర్తలు తుఫాన్ కు మూడు రోజుల ముందు నుండి ప్రజలను అప్రమత్తం చేసి, తుఫాన్ తరవాత సహాయక చర్యలు చేపట్టామన్నారు. తుఫానుకు ముందు, తరవాత కూడా అధికార యంత్రాంగం ఎంతో చిత్తశుద్ధితో పనిచేసిందన్నారు. తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టాలు, ఆస్థి నష్టాలను వెంటనే గుర్తించి రైతులకు, బాధిత కుటుంబాలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మోంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో 1, 63, 366 హెక్టార్లలో పంటల నష్టం జరిగిందన్నారు. గత సంవత్సర కాలంలో రాష్ట్రంలో తుఫానులు, వరదలు కారణంగా నష్టపోయిన రైతులకు 310. 30 కోట్ల రూపాయలు పరిహారంగా అందించామన్నారు. రైతుల పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




ఫ్రీ బస్సు హామీ అంటే గెలుపు పక్కా!

### బీసీలకు ఆదరణ 3.0 ఆధునిక
# పరికరాలు అందజేత


- చైర్మన్లు, డైరెక్టర్ల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటాం
- ప్రభుత్వ పథకాలను చైర్మన్లు, డైరెక్టర్లు ప్రజలకు చేరువ చేయాలి
- మూడో రోజు వివిధ కార్పొరేషన్స్ పాలక మండళ్లతో మంత్రి భేటీ
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత

బీసీలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆదరణ 3.0 ద్వారా ఆధునిక పనిముట్లు అందిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్ లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లతో ఆదరణ 3.0 పథకం అమలుపై మూడు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి మంత్రి ఎస్. సవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లు అందించిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆదరణ 3.0 పథకాన్ని అమలు చేసేలా కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు పాలనలో పెద్ద పీట వేస్తుందని అందుకే వారికి అనేక కార్పొరేషన్స్ పదవులను అందివ్వడం జరిగిందన్నారు. కుల, చేతివృత్తులు వారికి ఆధునిక పరికరాలతో శాశ్వత ఉపాధి కల్పన కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.




2లో

### సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో
## ఏసీబీ సోదాలు





2లో

### 120 చోట్ల తనిఖీలు

ఏపీ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. మొత్తం 120 చోట్ల ఏసీబీ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా, కోనసీమ, ఏలూరు, ప్రకాశం, విశాఖ, నెల్లూరు, శ్రీసత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లాల్లో ఏకకాలంలో రైడ్స్ జరుగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ మేరకు సోదాలు చేపట్టారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు.. అనుమానాస్పదంగా ఉన్న ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు.


### పర్యాటక రంగంలో
# పెట్టుబడులు పెట్టండి

- లండన్‌లో జరుగుతున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం)-2025 ప్రదర్శన వేదికగా ఇన్వెస్టర్లను ఆహ్వానించిన మంత్రి కందుల దుర్గేష్
- నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని పిలుపు




2లో


ఏపీ పర్యాటక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించేందుకు వరల్డ్ ట్రావెల్ మార్కెట్ - 2025 ఎగ్జిబిషన్ చక్కని వేదికగా దోహదపడిందని తెలిపిన మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఇన్వెస్టర్లను సాదరంగా ఆహ్వానించారు.



"గొప్ప పని చేయడానికి ఏకైక మార్గం మీరు చేసే పనిని ప్రేమించడమే."
- స్టీవ్ జాబ్స్



"ప్రతి కష్టం మధ్యలో అవకాశం ఉంటుంది."
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"ఆనందం అనేది రెడీమేడ్ కాదు. అది మీ స్వంత చర్యల నుండి వస్తుంది."
- దలైలామా

# గిరిజన 'గూడెం'లో తొలిసారి విద్యుత్ కాంతులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచానికి దూరంగా విసిరేసినట్టు అడవిలో ఉండే 'గూడెం' అనే గ్రామం అది. అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, రొంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉంది. గూడెం గ్రామ ప్రజల ఇళ్ళలో నేటి వరకూ విద్యుత్ వెలుగులు లేవు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలైనా వారు పడుతున్న వెతలు బాహ్య ప్రపంచానికి తెలియవు. అలాంటి గిరిపుత్రుల సమస్యను ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మన సుతో అర్థం చేసుకున్నారు. ఐదు నెలల్లోనే ఆ గిరిజన గ్రామం లో వెలుగులు నింపారు. గిరిపుత్రుల ముఖాల్లో ఆనంద కాంతులు వెల్లివిరిసేలా చేశారు. బుధవారం ఆ గ్రామంలో ఉన్న 17 ఇళ్ళకీ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు. కార్తీక పౌర్ణమి రోజున బయట వెన్నెల కాంతులు... గూడెం ప్రజల ఇళ్ళలో విద్యుత్ కాంతులు విరుస్తున్నాయి.

**ఉప ముఖ్యమంత్రికి వినతులు :** అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, రొంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గూడెం గ్రామం ఉంది. మండల కేంద్రానికి 50 కిలోమీటర్ల దూరంలో 17 ఆవాసాలతో ఉంది ఆ గ్రామం. గూడెంలో నివసించే గిరిపుత్రులకు రోడ్లు, రక్షిత తాగునీరు, విద్యుత్ వంటి కనీస మౌలిక వసతులు అందటం లేదు. బాహ్య ప్రపంచంతో వీరి సంబంధాలు అంతంత మాత్రమే. పగటి వేళల్లో ఉపాధి కోసం బయటకు వచ్చే గూడెం గ్రామస్తులు, రాత్రిళ్లు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీసేవారు. అడవి జంతువులు వచ్చి తమ ఊరి మీద పడతాయేమోనని భయంతో బతికేవారు. గతంలో ఎన్నోమార్లు అధికారులకు తమ సమస్యను చెప్పుకొన్నా పరిష్కారం లభించలేదు. అయిదు నెలల కిందట రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తమ సమస్యను తీసుకువచ్చారు. అడవితల్లి బాటతో గిరిపుత్రుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మీరు మా గ్రామంలో విద్యుత్ కాంతులు నింపమంటూ కోరారు.. తన ముందుకు వచ్చిన సమస్యను పరిష్కరించి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని అల్లూరి జిల్లా కలెక్టర్ కి స్పష్టం చేశారు. 17 ఆవాసాల కోసం 9.6 కిలోమీటర్ల పొడవునా అడవులు, కొండల్లో విద్యుత్ లైన్లు వేయాలి. సుమారు రూ. 80 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. దీంతో వారికో దారి చూపేందుకు ముందున్న దారులను పవన్ కళ్యాణ్ వెతికారు. ఈ సమస్యను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కి, ఏపీ జెన్కో సీఎండీలకు తెలియచేశారు. అవసరం అయితే కేంద్ర ప్రభుత్వ సాయం తీసుకుని తక్షణం సమస్య పరిష్కరించాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి సూచనతో భారత ఇంధన మంత్రిత్వశాఖ పరిధిలోని నాన్ పీవీజీటీ పథకం ద్వారా ఆ గిరిజన గ్రామంలో విద్యుత్ శాఖ వెలుగులు నింపింది.

**9.6 కి.మీ... 217 స్తంభాలు :** రూ. 80 లక్షల పైగా అంచనా వ్యయంతో సుమారు 9.6 కిలోమీటర్ల మేర, 217 విద్యుత్ స్తంభాలు వేసుకుంటూ వెళ్లి 17 ఆవాసాలకు విద్యుత్ సరఫరా ఇచ్చారు. ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా సోలార్ ప్యానళ్లు కూడా ఏర్పాటు చేసి ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ కి అనుసంధానించారు. గూడెం గ్రామానికి విద్యుత్ లైను వేసేందుకు విద్యుత్ శాఖ ఒక యజ్ఞమే చేసింది. విద్యుత్ స్తంభాల రవాణా, పాతడం వంటి పనులు అత్యంత క్లిష్ట పరిస్థితుల మధ్య పూర్తి చేశారు. మానవ వనరులను ఉపయోగించి స్తంభాలు రవాణా చేయడం, రాతి కొండలను తవ్వేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మొదలు పెట్టిన 15 రోజుల్లోనే పనులు విజయవంతంగా పూర్తి చేశారు. పీఎం జన్మన్ పథకం కింద రూ.10.22 లక్షలతో సోలార్, పవన విద్యుత్ తో కూడిన హైబ్రిడ్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గిరిజన గ్రామాల్లో మొట్టమొదటిసారి ఈ తరహా గ్రిడ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఒక్కో ఇంటికీ ఐదు బల్బులు, ఒక ఫ్యాన్ కూడా అందించారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రజలు నివసించే శిఖర ప్రాంతంలో విద్యుత్ వెలుగులను నింపేలా నిధులు కేటాయించిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియచేశారు.

# కొంతమంది ఎమ్మెల్యేల పని తీరుపై లోకేష్ అసహనం

● ఐదువేల ఫిర్యాదులు స్వీకరణ 70వ ప్రజా దర్బార్ నిర్వహణ ● ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై లోకేష్ హాట్ కామెంట్ ● రాష్ట్ర కార్యాలయంలో 10 గంటల పాటు ఉన్న లోకేష్ ● నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు సరిగా పనిచేయడం లేదని భావించిన లోకేష్



టీడీపీ రాష్ట్రకార్యాలయంలో దాదాపు పది గంటల పాటు గడిపిన మంత్రి లోకేశ్ ప్రజల నుంచి సుమారు 5 వేల ఫిర్యాదులను స్వీకరించారు. టీడీపీ యువనేత నారా లోకేశ్ ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. మంగళ వారం టీడీపీ రాష్ట్రకార్యాలయంలో దాదాపు పది గంటల పాటు గడిపిన మంత్రి లోకేశ్ ప్రజల నుంచి సుమారు 5 వేల ఫిర్యాదులను స్వీకరించారు. అధికారంలోకి వచ్చిన నుంచి లోకేశ్ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారు. గెలిచిన కొత్తలో రోజూ ఈ కార్యక్రమం నిర్వహించగా, ఇటీవల పని ఒత్తిడి పెరిగిపోవడంతో వీలు చిక్కినప్పుడు మాత్రమే ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. కొద్దిరోజులుగా అధికారిక విధులతో పూర్తిగా బిజీ అయిపోయిన మంత్రి లోకేశ్ మంగళవారం తీరిక చూసుకుని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు. ఇది ఆయన 70వ ప్రజాదర్బార్ కాగా, మంత్రితో తమ సమస్యలు చెప్పుకునేందుకు దాదాపు 5 వేల మంది వచ్చారు. ఇంతమంది రావడం చూసి ఆశ్చర్యపోయిన మంత్రి లోకేశ్.. ప్రజాదర్బార్ కు భారీ స్పందన ఒక విధంగా పార్టీ ఎమ్మెల్యేల వైఫల్యంగా భావించారు. కార్యక్రమం అనంతరం పార్టీ నేతలతో సమావేశమైన మంత్రి.. ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరుపై హాట్ కామెంట్స్ చేశారు. తన ప్రజాదర్బార్ కు 5 వేల మంది వచ్చారంటే.. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు సరిగా పనిచేయడం లేదని, అదేవిధంగా పార్టీ కార్యాలయంలో ప్రతిరోజూ ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం సజావుగా సాగడం లేదనే అర్థం చేసుకోవాలని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. ప్రతిరోజూ పార్టీ కార్యాలయంలో ఒక మంత్రి, ఎమ్మెల్యే, పార్టీ ఆఫీస్ బేరర్లుతో గ్రీవెన్స్ సెల్ నిర్వహించాలని సీఎం చంద్ర బాబు గతంలో ఆదేశించారు. అయితే గత ఏడాది ఈ కార్యక్రమం కొద్దిరోజులు క్రమం తప్పకుండా కొనసాగినా, కొద్దినెలలుగా గ్రీవెన్స్ నిలిపివేసినట్లు చెబుతున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేలు కూడా నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ సెల్ నిర్వహించాలని పార్టీ ఆదేశించింది. దీనిని కూడా ఎవరూ పట్టించుకోవడం లేదని మంత్రి లోకేశ్ భావిస్తున్నారు. నియోజకవర్గాల్లోనూ పార్టీ కార్యాలయాల్లోనూ గ్రీవెన్స్ నిర్వహించకపోవడం వల్లే తనకు 5 వేల ఫిర్యాదులు వచ్చినట్లు లోకేశ్ అభిప్రాయ పడ్డారు. పార్టీ ఆదేశాలను పట్టించుకోకుండా ఎమ్మెల్యేలు ఇలా వ్యవహారించడం సరికాదని మంత్రి స్పష్టం చేశారు. ఇకపై గ్రీవెన్స్ నిర్వహణపై కఠినంగా వ్యవహరిస్తామని, పార్టీ ఆదేశాలు పట్టించుకోని నేతలు, ఎమ్మెల్యేలు తగిన చర్యలకు సిద్ధంగా ఉండాలని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇప్పటివరకు ఎన్నిసార్లు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరి ంచారు. వారి నియోజకవర్గాల్లో ఎన్ని కార్యక్రమాలు నిర్వహించారనే విషయమై తనకు నివేదిక ఇవ్వాలని పార్టీ రాష్ట్ర కార్యాలయ సిబ్బందిని మంత్రి లోకేశ్ అదేశించారు. ఇదే సమయంలో పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై మంత్రి లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రధానంగా నెల్లూరు జిల్లా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వ్యవహారశైలిని మంత్రి లోకేశ్ ప్రస్తావించినట్లు చెబుతున్నారు. పార్టీ సీనియర్ నేత మాలేపాటి సుబ్బానాయుడు మరణిస్తే స్థానిక ఎమ్మెల్యే తగిన రీతిలో స్పందించలేదని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి ఫరూక్ ను కారులో కూర్చోబెట్టి తప్పుగా ప్రొజెక్టు చేశారని మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. సుబ్బానాయుడు కార్యక్రమానికి తాను కావలి వెళతానని మంత్రి సంకేతాలిచ్చారు. అదేవిధంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు 'ఏ నియోజకవర్గం ఏం జరుగుతుందో ఓ కన్నేసి ఉంచాలి' అని మంత్రి లోకేశ్ సూచించారు. ఇదేసమయంలో సీనియర్ కొనకళ్ల నారాయణ విషయంలో కాస్త అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు విషయంలో ఆయన కులం కార్డు ప్రయోగిస్తే, కృష్ణా జిల్లాకు చెందిన సీనియర్ నేత కొనకళ్ల సరిగా స్పందించలేదని లోకేశ్ ఎత్తిచూపారు. పార్టీలో సీనియర్లు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని, ప్రతిపక్షం తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టాలని హితవుపలికారు.

# ఏపీకి రండి..పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి

● లండన్‌లో జరుగుతున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం)-2025 ప్రదర్శన వేదికగా ఇన్వెస్టర్లను ఆహ్వానించిన మంత్రి కందుల దుర్గేష్ ● నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని పిలుపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ పర్యాటక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించేందుకు వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 ఎగ్జిబిషన్ చక్కని వేదికగా దోహదపడిందని తెలిపిన మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఇన్వెస్టర్లను సాదరంగా ఆహ్వానించారు. రెండో రోజు లండన్ పర్యటనలో భాగంగా వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 లో పాల్గొన్న మంత్రి దుర్గేష్ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ నే ఎందుకు ఎంచుకోవాలి, ఏపీకి ఉన్న ప్రత్యేకతలేమిటి, ఏపీలో పెట్టుబడులు పెడితే ఎన్డీయే ప్రభుత్వం కల్పించే రాయితీలు ఏమిటి అన్న విషయాలను అక్కడికి వచ్చిన అంతర్జాతీయ ప్రతినిధులతో పంచుకున్నారు. అదే విధంగా ఏపీ స్టాల్ ద్వారా పర్యాటక రంగంలో అమలు చేస్తున్న నూతన పర్యాటక పాలసీ విధానాలను, పర్యాటక హోదా కల్పన తదితర అంశాలను కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా ఏపీకి వచ్చి పర్యాటక ప్రదేశాలను చూడండి అని, రాష్ట్ర సహజ సౌందర్యాలను ఆస్వాదించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ సహకారంతో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ ఇండస్ కంపెనీకి చెందిన యూకే లీడింగ్ ఏషియా ట్రావెల్ స్పెషలిస్ట్ హరి దగ్గుబాటి, ఏకే ట్రావెల్ ఏజెన్సీ ఫౌండర్ ఆంథోని కింగ్స్లే, యూరోప్, నార్త్ ఆఫ్రికాకు చెందిన సీఎంసీవో సంస్థ మైస్ స్పెషలిస్ట్ క్రిస్ ఫోర్డ్, తమిళనాడు టూరిజం బోర్డు డైరెక్టర్ జెక్కు కురియన్ కురియాకోస్ తదితర ప్రతినిధులతో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. లికా రేడియో ఛానల్ ప్రజెంటర్ రూబిరాజ, ట్రావెల్ అండ్ టూర్ వరల్డ్ ఆన్ లైన్ ట్రావెల్ పబ్లికేషన్ ఎడిటర్ లకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అనేక మంది అంతర్జాతీయ మీడియా ప్రతినిధుల ద్వారా ఏపీ పర్యాటక వాణిని వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగంలో అమలు చేస్తున్న విధి విధానాలను వెల్లడించి పలువురు ఇన్వెస్టర్లను ఆకర్షించేందుకు డబ్ల్యూటీఎం సరైన వేదికగా భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పీపీపీ విధానంలో ఏపీ పర్యాటక రంగాన్ని వృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇక్కడికి వచ్చిన ఇన్వెస్టర్లు ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెడితే మరింత వృద్ధి సాధించి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే తాము రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులను ఆకర్షించామన్నారు. ఈ క్రమంలో క్యారవాన్, హోమ్ స్టే, టెంట్ సిటీ, ల్యాండ్ అలాట్ మెంట్ పాలసీలను వివరించారు. పర్యాటక పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు పలు రాష్ట్రాల్లో, దేశాల్లో రోడ్ షోలను నిర్వహిస్తున్నామన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టే ఇన్వెస్టర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగిల్ విండో విధానంలో అనుమతులు జారీ చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ప్రఖ్యాత స్టార్ హోటళ్లు, బీచ్ రిసార్ట్స్ ఏపీకి వచ్చాయన్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ పార్ట్ నర్స్ పర్యాటక రంగాన్ని వృద్ధి చేసేందుకు తమదైన శైలిలో ముందుకు వస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాలతో,దేశాలతో అనుసంధానం చేసేందుకు ఏపీకి రోడ్డు,జల, వాయు, రైలు తదితర మార్గాలు అనేకం ఉన్నాయన్నారు. కడప, కర్నూలు, తిరుపతి, విశాఖ, విజయవాడ, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల్లో ఎయిర్ పోర్ట్స్ ఉన్నాయన్నారు.త్వరలోనే ఏపీలోని ప్రతి జిల్లాల్లో ఒక ఎయిర్ పోర్ట్ నెలకొల్పేందుకు సంకల్పించామన్నారు. తద్వారా మరిన్ని ప్రాంతాలకు నేరుగా అనుసంధానం ఉంటుందని భావిస్తున్నామన్నారు. విభిన్న మార్గాలతో ఇండియాలోనే ఏపీ అత్యధిక కనెక్టివిటీ ఉన్న ప్రాంతంగా నిలిచిందన్నారు. 2014న ఏపీ రాష్ట్రం విభజనకు గురైందని, అనంతరం పర్యాటకాన్ని అభివృద్ధి చేశామని, కానీ 2019-24లో ఏపీలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పర్యాటక రంగాన్ని కుదేలు చేసిందని తెలిపారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టిసారించిందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఇద్దరూ పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని,వారి సారథ్యంలోని ఏపీ ప్రభుత్వం కేంద్రం సహకారంతో రాష్ట్ర పర్యాటక రంగంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టిందన్నారు.రాష్ట్ర పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించారని, పారిశ్రామిక రంగానికి ఇచ్చే అన్ని రకాల రాయితీలు పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి అందిస్తున్నామని వెల్లడించారు. నూతన పర్యాటక పాలసీ - 2024-29 తో పర్యాటక రంగానికి ఊతం వచ్చిందన్నారు. విభిన్నమైన పర్యాటక ప్రదేశాలతో కూడిన ప్రదేశం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ఇక్కడ ఎకో, అడ్వెంచర్, వెల్ నెస్, హెరిటేజ్, బీచ్, క్రూజ్ తదితర పర్యాటక ప్రక్రియల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలమని అన్నారు. రాష్ట్రంలో సందర్శనకు వచ్చే పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభవాలు అందిస్తున్నామన్నారు. సుదీర్ఘమైన సముద్ర తీరం, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం, సూర్యలంక, నెల్లూరులో అందమైన బీచ్ లు, తిరుపతి, విశాఖపట్నం, అమరావతి(విజయవాడ) లాంటి మూడు ప్రధాన నగరాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయన్నారు. విశాఖకు సమీపంలో దట్టమైన అడవులతో కూడిన అరకువ్యాలీ, లంబసింగి, అనంతగిరి లాంటి అందమైన ప్రకృతి రమణీయ ప్రదేశాలను మరింత వృద్ధి చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. తొట్లకొండ, బావికొండ, బొజ్జనకొండ, నాగార్జునకొండ, అమరావతి, ఘంటసాల, విజయవాడ తదితర ప్రదేశాల్లో బుద్ధిస్ట్ సర్క్యూట్ లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే విశాఖ-చెన్నై- పాండిచ్చేరికి క్రూజ్ టూరిజంను ప్రారంభించి పర్యాటకులకు సముద్రతీర అనుభవాలను అందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.అదే విధంగా రాష్ట్రంలో చాలా సంఖ్యలో టైగర్ రిజర్వ్స్, దట్టమైన అడవులు, గిరిజన ప్రాంతాలు ఉన్నాయన్నారు.వీటన్నింటిని పీపీపీ విధానంలో మరింత అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

# బీసీలకు ఆదరణ 3.0 ఆధునిక పరికరాలు అందజేత

● చైర్మన్లు, డైరెక్టర్ల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటాం ● ప్రభుత్వ పథకాలను చైర్మన్లు, డైరెక్టర్లు ప్రజలకు చేరువ చేయాలి ● మూడో రోజు వివిధ కార్పొరేషన్స్ పాలక మండళ్లతో మంత్రి భేటీ ● రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బీసీలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆదరణ 3.0 ద్వారా ఆధునిక పనిముట్లు అందిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్ లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లతో ఆదరణ 3.0 పథకం అమలుపై మూడు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి మంత్రి ఎస్. సవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లు అందించిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆదరణ 3.0 పథకాన్ని అమలు చేసేలా కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు పాలనలో పెద్ద పీట వేస్తుందని అందుకే వారికి అనేక కార్పొరేషన్స్ పదవులను అందివ్వడం జరిగిందన్నారు. కుల, చేతివృత్తులు వారికి ఆధునిక పరికరాలతో శాశ్వత ఉపాధి కల్పన కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత రెండు రోజులుగా ఈ వర్క్ షాపులో 17 మంది చైర్మన్లు, డైరెక్టర్లతో సమావేశం కావడం జరిగిందని, వారి నుంచి అనేక విషయాలు తెలుసుకున్నామన్నారు. కార్పొరేషన్ చైర్మన్ల గౌరవానికి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించేలా ప్రాధాన్యతనిచ్చారన్నారు. నాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్.టీ.రామారావు, నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో బీసీ కులాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీసీ బిడ్డలకు ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్న విషయాన్ని మరచిపోకూడదన్నారు. నిరుద్యోగ యువతకు వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి ఉచితంగా కోచింగ్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయి నుంచి యూనిట్ల ఏర్పాటుల్లో ఆధునిక పరికరాల అందజేసే అంశంపై వివరాలు సేకరించటం జరిగిందన్నారు. ఏ వృత్తిదారుడు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారనే విషయమై సర్వే రూపంలో ఒక నివేదిక రూపొందించటం జరిగిందని దానిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అందిస్తామన్నారు.

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి :** అంతకుముందు 17 బీసీ కార్పొరేషన్ల చైర్మన్లతో మంత్రి సవిత సమావేశమయ్యారు. ఆదరణ 3.0 అమలుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంతో పాటు చైర్మన్లు, డైరెక్టర్లకు వారి గౌరవాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కార్పొరేషన్ల పాలక మండళ్లను ఉత్సవ విగ్రహాల మాదిరిగా కాకుండా వారికి బాధ్యతలు కూడా అప్పజెబుతామన్నారు. 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత చైర్మన్లపైనా, డైరెక్టర్లపైనా ఉందన్నారు. అనంతరం ఆయా కార్పొరేషన్ల వారీగా మంత్రి ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, ఆయా బీసీ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, బీసీ సంక్షేమ శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఎదురు మొండి బ్రిడ్జి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నో దశాబ్దాలుగా దివి సీమ ప్రజలు కోరుకుంటున్న బ్రిడ్జి నిర్మాణ కల నెరవేరబోతుంది. గతంలో నాబార్డ్ నిధులు మంజూరు అయినప్పటికీ బ్రిడ్జి నిర్మాణంలో ఎటువంటి పురోగతి లేదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ అవనిగడ్డ నియోజకవర్గంలో తుఫాను పర్యటనకు వచ్చినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, అవనిగడ్డ ఎం ఎల్ ఏ బుద్ధ ప్రసాద్, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గతంలో మంజూరు అయిన రూ. 109 కోట్లకు అదనంగా అవసరం అయిన మరో రూ. 51 కోట్లను నాబార్డ్ ద్వారా మంజూరు చేయించడానికి ఉప ముఖ్యమంత్రి అంగీకరి ంచరు. త్వరలో నిధులు మంజూరు అయి పనులు ప్రారంభం అవుతాయి. ఎదురు మొండి బ్రిడ్జికి నిధులు మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఎంపీ బాలశౌరి, అవనిగడ్డ ఎంఎల్ఏ బుద్ధ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతుని ఆదుకుంటాం



ఏలూరు, ఉమ్మడి ప. గో. జిల్లా సూర్య బ్యూరో : మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతీ రైతుని, ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. ఏలూరు జిల్లాలోని నూజివీడు టిడిపి కార్యాలయంలో బుధవారం పాత్రికేయులతో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టం జరగకుండా ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం, కూటమి నాయకులు కార్యకర్తలు తుఫాన్ కు మూడు రోజుల ముందు నుండి ప్రజలను అప్ర మత్తం చేసి, తుఫాన్ తరవాత సహాయక చర్యలు చేపట్టామన్నారు. తుఫానుకు ముం దు, తరవాత కూడా అధికార యంత్రాంగం ఎంతో చిత్తశుద్ధితో పనిచేసిం దన్నారు. తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టాలు, ఆస్థి నష్టాలను వెంటనే గుర్తించి రైతు లకు, బాధిత కుటుంబాలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో 1, 63, 366 హెక్టార్లలో పంటల నష్టం జరిగిందన్నారు. గత సంవత్సర కాలంలో రాష్ట్రంలో తుఫానులు, వరదలు కారణంగా నష్టపోయిన రైతులకు 310. 30 కోట్ల రూపాయలు పరిహా రంగా అందించామన్నారు. రైతుల పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.

**10 రోజులు తర్వాత బయటకు వచ్చి పరామర్శలా?**

తుఫాన్ ముందు 10 రోజులు, తరవాత వారంరోజుల వరకు ప్రజలకు కనీసం ప్రజలకు మొఖం కూడా చూపించకుండా బెంగుళూరులో సేదదీరుతున్న వైసిపి నాయకుడు తుఫాన్ పూర్తిగా వెలిసిన తరవాత కలుగులోంచి ఎలుకలాగా బయటకు వచ్చి భీభత్సం చేసి, రైతులు, ప్రజలపై కపట ప్రేమ చూపుతూ, మొంథా తుఫాన్ కారణంగా 15 లక్షల ఎకరాలలో తుఫాన్ నష్టం జరిగిందని, ప్రభుత్వం నష్టాన్ని తక్కువ చేసి చూపిస్తోందని ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మంత్రి పార్థసారధి ఎద్దేవా చేశారు. వైసిపి నాయకులూ 10 మంది, కూటమి పార్టీల నుండి తాను, మరో పది మంది నాయకులూ రాష్ట్రంలో పర్యటించి పంట నష్టాలను పరిశీలిస్తామని, తమ ప్రభుత్వం చెప్పిన లెక్కలు తప్పు రుజువైతే తాము దేనికైనా సిద్ధమని, వైసిపి పార్టీ వాళ్ళు చెప్పింది తప్పు అయితే కనీసం క్షమాపణకు చెప్పాలని మంత్రి వైసిపి నాయకులను డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం పంట భీమా చెల్లించకుండా రైతులను మోసం చేసిందని, పార్లమెంట్ లో కూడా దీనిపై చర్చ జరిగిందన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఆనాడు నారా చంద్రబాబునాయుడు ధర్నా చేస్తే రైతులకు అప్పటికప్పుడు పరిహారం అందించారని ధరకే స్థిరీకరణ పేరుతో గత ప్రభుత్వం రైతులకు చేసిందేమి లేదని, తమ కూటమి ప్రభుత్వం పొగాకు, మామిడి, ఉల్లి, కోకో తదితర రైతులకు 811 కోట్ల రూపాయలు మార్కెట్ ఇంటెర్వెన్షన్ పథకం కింద 811 కోట్ల రూపాయలు అందించామన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు 6 నెలలకు పైగా పెట్టిన బకాయిలు 1670 కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం వచ్చిన తరవాత రైతులకు చెల్లించామన్నారు. గత ప్రభుత్వ సమయంలో కేవలం 1. 43 లక్షల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి 7500 రూపాయలు మాత్రమే సహాయం చేసారని, కానీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 9. 13 లక్షల మంది కౌలు రైతులు రుణార్హత కార్డులు జారీ చేసి 10 వేల రూపాయలు చొప్పున రెండు విడతలలో 20 వేల రూపాయలు అందిస్తామనని మంత్రి పార్థసారథి చెప్పారు.

## పీఎంజేవీకే పనుల కోసం రూ.203.69 కోట్లు విడుదల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ప్రధానమంత్రి జన్ వికాస కార్యక్రమం (పీఎంజేవీకే) ద్వారా మైనారిటీల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పనుల కోసం ూ.203.69 కోట్లు మొత్తాన్ని కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర బడ్జెట్ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మైనారిటీ సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్ లో పీఎంజేవీకే కింద రూపొందించిన పనులు, అభివృద్ధి ప్రణాళిక, ఆర్థిక తోడ్పాటు, తదితర వాటి పూర్తికి రూ. 203.69 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి పేర్కొన్నారు. మైనారిటీలు ఎక్కువగా ఉండే ప్రాంతాల అభివృద్ధి, సమస్యలను పరిష్కరించడానికి కేంద్రం నేతృత్వంలో, రాష్ట్రాల భాగస్వామ్యంతో పీఎంజేవీకే పథకాన్ని అత్యంత పటిష్టంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మైనారిటీ వర్గాల సంక్షేమానికి కార్యాచరణ బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సమన్వయంతో ముందుకు సాగడంలో భాగంగానే 2025-2026 ఆర్థిక సంవత్సరంలో పీఎంజేవీకే పనుల కోసం నిధులు విడుదల చేయడం తో విస్తృత మౌలిక వసతుల కల్పనకు అవకాశం కలుగుతుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఏసీబీ సోదాలు

### 120 చోట్ల తనిఖీలు


ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. మొత్తం 120 చోట్ల ఏసీబీ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా, కోనసీమ, ఏలూరు, ప్రకాశం, విశాఖ, నెల్లూరు, శ్రీసత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లాల్లో ఏకకాలంలో రైడ్స్ జరుగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ మేరకు సోదాలు చేపట్టారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు.. అనుమానాస్పదంగా ఉన్న ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు.ప్రకాశం జిల్లాలోని ఒంగోలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ అధికారులు రావడం చూసిన కొంత మంది సిబ్బంది.. తమ తమ జేబుల్లో ఉన్న నగదు బయటకు విసిరేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. విశాఖపట్నంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. మధురవాడ, భోగాపురం, టర్నర్ చౌల్ట్రీతో పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ సోదాలు చేస్తోంది. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. శ్రీ సత్యసాయి జిల్లాలోని చిలుమత్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు రైడ్స్ చేశారు. ఇటీవల కాలంలో సబ్ రిజిస్టర్‌పై పలు ఫిర్యాదులు వెళ్లడంతో ఏసీబీ రంగంలోకి దిగింది. కార్యాలయం తలుపులు మూసివేసి మరీ ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు.ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్స్ ఏసీబీ డీఎస్పీ బీవీ రావు తనిఖీ చేస్తున్నారు.



"విజయం అంతిమం కాదు,
వైఫల్యం ప్రాణాంతకం కాదు
కొనసాగించాలనే ధైర్యమే
ముఖ్యం." - విన్స్టన్ చర్చిల్



"మీరు ఉన్నదానితో,
మీరు ఉన్న చోట మీరు
చేయగలిగినది చేయండి."
- థియోడర్ రూజ్వెల్ట్



"అది పూర్తయ్యే వరకు
అది ఎల్లప్పుడూ అసాధ్యం
అనిపిస్తుంది."
- నెల్సన్ మండేలా

# సీఎం సతీమణి భువనేశ్వరికి ప్రతిష్టాత్మక అవార్డు

● లండన్‌లోని గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌లో కార్యక్రమం ● హెరిటేజ్ ఫుడ్స్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డు అందజేత
● లండన్‌లో ప్రదానం చేసిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ

లండన్ : ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రతిష్ఠాత్మక 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్-2025' అందుకున్నారు. లండన్లోని గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్లో భారత కాలమానం ప్రకారం మంగళవారం రాత్రి 1.30 సమయంలో జరిగిన కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐవోడీ) సంస్థ ప్రతినిధులు ఆమెకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు 'ఎక్సెలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్' విభాగంలో లభించిన గోల్డెన్ పీకాక్ అవార్డునూ ఆ సంస్థ వీసీఎండీ అయిన భువనేశ్వరికి ఇదే వేదికపై అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హోదాలో ప్రజాసేవ- సామాజిక సాధికారత రంగాల్లో చేసిన విశేష కృషికిగానూ భువనేశ్వరికి 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్-2025' పురస్కారాన్ని అందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, మహిళా సాధికారత, విపత్తుల్లో సహాయం తదితర అంశాల్లో ఆమె విస్తృత సేవలందిస్తున్నారు. రక్తదాన శిబిరాలు, విద్యార్థి సహాయ పథకాలు, మహిళల ఆర్థిక స్వావలంబన వంటి సేవా కార్యక్రమాలు అమలుచేస్తూ ప్రజల మన్ననలు పొందారు. తలసేమియా రోగులకు ఉచితంగా రక్తమార్పిడి చేయిస్తున్నారు. దీనిపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలూ నిర్వహించారు.దేశంలోనే ప్రతిష్ఠాత్మక డెయిరీ బ్రాండ్గా హెరిటేజ్ను తీర్చిదిద్దడం, ఆ సంస్థ ఎదుగుదల, కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణలు, కోట్ల మంది వినియోగదారులకు ఆ ఉత్పత్తులు చేరువయ్యేలా చేయడంలో భువనేశ్వరిది క్రియాశీలక పాత్ర. ఈ సంస్థ కార్యకలాపాల ద్వారా రైతుల సాధికారతకు ఆమె పెద్దపీట వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు ఎక్సెలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో లభించిన గోల్డెన్ పీకాక్ అవార్డును ఆ సంస్థ వీసీఎండీ హోదాలో భువనేశ్వరి అందుకున్నారు.

అబ్దుల్ కలాం, రాజశ్రీ బిర్లా సరసన నారా భువనేశ్వరి – ప్రజాసేవ రంగంలో కృషికి గుర్తింపుః నవంబర్ 4వ తేదీన లండన్లో జరిగిన గ్లోబల్ కన్వెన్షన్ 2025 కార్యక్రమంలో నారా భువనేశ్వరి ఈ అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార, సామాజిక, పరిపాలనా రంగాలకు చెందిన




ప్రముఖులు పాల్గొన్నారు.

భువనేశ్వరి ఈ అవార్డుతో దేశానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.అబ్దుల్ కలాం, రాజశ్రీ బిర్లా సరసన భువనేశ్వరి: ఇంతకు ముందు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కోఛైర్మన్ గోపీచంద్ హిందూజా, ఆదిత్య బిర్లా గ్రూప్ కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ఛైర్పర్సన్ రాజశ్రీ బిర్లా వంటి ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు అందుకున్నారు. ఆ జాబితాలో ఇప్పుడు నారా భువనేశ్వరి పేరు చేరడం రాష్ట్రానికి గౌరవం, దేశానికి గర్వకారణం అని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలి

● ఎవరైనా పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే చర్యలు తప్పవు
● క్రమశిక్షణతో పని చేయండి. 15వ తేది లోపు గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ కమిటీల వరకు నియామకాలు పూర్తి కావాలి
● కూటమి నాయకులతో సఖ్యతగా, సమిష్టిగా కలుపుకుంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
● పార్టీ నాయకులతో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు టెలీ కాన్ఫరెన్స్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నియోజకవర్గాల్లో సరిగ్గా గ్రీవెన్స్ నిర్వహించడం లేదని, నాయకులు ప్రజల సమస్యలు సరైన రీతిలో పరిష్కరించివుంటే మంత్రి లోకేష్ గారి ప్రజాదర్బార్ కు 4వేల మంది ఎందుకు వస్తారు అని నాయకులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు మండిపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పర్యటించిన ఆయన పార్టీ ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో ఆయన మాట్లాడుతూ.. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలి అని ఆదేశించారు. ఇక అదే రోజు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని కోరారు. నవంబర్ 15వ తేది లోపు నియోజకవర్గ కమిటీల నుంచి గ్రామ స్థాయి కమిటీల వరకు పార్టీ నియామకాలు పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించారు. 15వ తేది లోపు పూర్తి చేయలేకపోతే జాతీయ అధ్యక్షులు ఎదుట హాజరుకావాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అంటే ఒక సంస్కృతి. క్రమశిక్షణకు మారు పేరు తెలుగుదేశం పార్టీ. కొందరి నాయకుల వలన పార్టీకి చెడ్డపేరు వస్తుందని, పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి నాయకులు వారి ప్రవర్తన మార్చుకోవాలని, మరలా పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో పార్టీ నాయకులు సఫలం కావాలి, దానికి తగ్గట్టు నియోజకవర్గాల్లో కార్యక్రమాల్లో నిర్వహిస్తూ.. క్యాడర్ ను కలుపుకుంటూ.. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని సూచించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తుంది.. అందరూ సఖ్యతతో పనిచేయాలి.. సంయమనం పాటించండి.. సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టండంతో పాటు వైసీపీ దుష్ప్రచారాలకు ప్రజలు ప్రభావితం కాకుండా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపై ఉందని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పని చేయండని కోరారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, పార్లమెంట్, నియోజకవర్గ ఇంచార్జులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాల విభజన సమస్యలు పరిష్కరిస్తాం-మంత్రుల బృందం

● నియోజకవర్గం అంతా ఒకే డివిజన్‌లో ఉండేలా ఉత్తర్వులు ● 10న జరిగే క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో అమరావతి సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం బుధవారం సమావేశమైంది. ఈ భేటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి నారాయణ, సత్య కుమార్ యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు మాట్లాడుతున్నారు.జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది. ఈ రోజు మంత్రుల బృందం సమావేశమై తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే నివేదిక ఇచ్చేందుకు జీవోఎం ప్రయత్నిస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక చర్చలు జరిపి మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.



# వైఎస్సార్సీపీ బలం తగ్గింది -కూటమి బలం పెరుగుతోంది

● ఇక జగన్‌కు చెక్ పెడతాం ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ● జగన్, భారతీరెడ్డి ఏదారుణమైనా చేస్తారు, వివేకాను చంపించింది వాళ్లే ● కేంద్రం ఎంపిక చేసిన ఆరు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ - పూర్వోదయ పథకం కింద రూ.65 వేల కోట్ల నిధులు



కడప : కూటమి బలం క్రమంగా పెరుగుతోందని, జగన్ బలం తగ్గుతోందని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం కేసుల్లో అనేక మంది వైఎస్సార్సీపీ నేతలు ఇరుక్కున్నారన్నారు. ఇటీవల జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ బలం బాగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. తాము జగన్కు చెక్ పెట్టబోతున్నామన్నారు. ఆయనకు అధోగతి తప్పదని, ప్రజలే ఛీ కొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని హెచ్చరించారు.పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీని ప్రజలు తరిమికొట్టారని చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ ఉద్యోగులకు అనేక హామీలిచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తోందని ఆయన తెలిపారు. కేంద్రం ఎంపిక చేసిన ఆరు రాష్ట్రాల్లో మనం కూడా ఉన్నామని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి స్పష్టం చేశారు.పూర్వోదయ పథకం కింద మన రాష్ట్ర ప్రాజెక్టులకు కూడా నిధులు వస్తాయని ఆయన వివరించారు. దీని కింద రూ. 65 వేల కోట్లు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రానికి 4 విమానాశ్రయాలు, సాగరమాల కింద 4 పోర్టులు వస్తున్నాయన్నారు. మిగతా రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్కే ఎక్కువ టిడ్కో ఇళ్లు మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. సూపర్ సిక్స్, సూపర్ హిట్ అయిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. జీఎస్టీ-2 ద్వారా ప్రజలకు అనేక లాభాలు కలుగుతున్నాయ అని ఆదినారాయణ రెడ్డి అన్నారు.'మద్యం కేసులోనూ జగన్ ముద్దాయి కాబోతున్నారు. ఇటీవల వాళ్ల నాయకులు ఎందరో జైలుకు వెళ్లారు. జగన్ హయాంలో ఎన్నో అరాచకాలు చేశారు.ఎంతో దోచుకున్నారు. జగన్, భారతీరెడ్డి ఏ దారుణమైనా చేస్తారు. వైఎస్ వివేకానందరెడ్డిని చంపించింది వాళ్లే. ఆ కేసును సీబీఐ మళ్లీ విచారణ జరపాలి.' – ఆదినారాయణరెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే అన్నారు.

**వైఎస్సార్సీపీ నేతలపై కేసు నమోదు**

ఇదిలా ఉండగా పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, పలువురు వైఎస్సార్సీపీ నేతలపై కృష్ణా జిల్లా పమిడిముక్కల పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం జరిగిన వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ పర్యటనలో వీరంతా పోలీసు నిబంధనలు అతిక్రమించారని, విధులకు ఆటంకం కలిగించారని అందులో పేర్కొన్నారు. పమిడిముక్కల మండలం గోపువానిపాలెం వద్ద హైవేపై ట్రాఫిక్కు ఇబ్బంది కలిగించవద్దని సీఐ చిట్టిబాబు మంగళవారం వైఎస్సార్సీపీ నేతలను కోరారు. ఈ క్రమంలో తమ ఇష్టమంటూ అనిల్, ఇతర వైఎస్సార్సీపీ నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో వారిపై బుధవారం కేసు నమోదు చేశారు. డ్రోన్ విజువల్స్ ద్వారా గుర్తించి మిగిలిన వారిపైనా కేసులు పెడతామని సీఐ చిట్టిబాబు తెలిపారు.

# నాణ్యమైన విద్యుత్‌తో ప్రజల అవసరాలు తీరుస్తాం

● తీర్చడానికే సబ్ స్టేషన్లు ఏపీఈపీడీసీఎల్ పరిధిలో 65పైగా సబ్ స్టేషన్ల నిర్మాణం జిల్లాలోని 20 వేల ఎస్సీ , ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా పీఎం సూర్యఘర్ వైసీపీ ప్రభుత్వ ట్రూ అప్ ఛార్జీలలో 13 పైసలు తగ్గించాం ● అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన అజెండా : ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి (అనకాపల్లి) – ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చడంతో పాటు నాణ్యమైన విద్యుత్ ను నిరంతరాయం సరఫరా చేయడానికే సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా అనకాపల్లిలో రూ.5.50 కోట్లతో నిర్మించనున్న సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం భవానికి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో కలిసి మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. అనంతరం మాడుగుల నియోజకవర్గ పరిధిలోని కే.కోటపాడు మండలం చౌడువాడతో పాటు మాడుగుల మండలం కింతలిలో నిర్మించిన 3311 కేవీ విద్యుత్ ఉప కేంద్రాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఆ తరువాత చౌడువాడ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాకు 10 సబ్ స్టేషన్లు మంజూరు చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. బయట నుంచి విద్యుత్ కొనుగోళ్లను కూడా గణనీయంగా తగ్గించామన్నారు. దీని ద్వారా శాఖాపరమైన వ్యయాన్నితద్వారా ప్రజలపై పడే భారాన్నీ తగ్గిస్తున్నామని తెలిపారు. ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చడం కోసం ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలోని 11 జిల్లాలలో రూ.250 కోట్లతో మొత్తం 65పైగా సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. ప్రజల అవసరార్థం మాడుగుల నియోజక వర్గానికే రెండు సబ్ స్టేషన్లు కేటాయించామన్నారు. స్థానిక శాసనసభ్యుని విజ్ఞప్తి మేరకు ఇదే నియోజకవర్గానికి మరో సబ్ స్టేషన్ మంజూరు చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. అదే విధంగా రాయితీతో కూడిన పీఎం సూర్యఘర్ పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని మంత్రి కోరారు. అనకాపల్లి జిల్లాలోని 20 వేల ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా పీఎం సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. వారి ఇళ్లకు సోలరైజేష్ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనకాపల్లి పరిధిలోని కే.కోటపాడు, వెంకన్నపాలెం విద్యుత్ కేంద్రాలపై పెరుగుతున్న ఒత్తిడి(లోడ్)ను తగ్గించేందుకు చౌడువాడలో 3311 కేవీ ఉప విద్యుత్ కేంద్రాన్ని నిర్మించినట్లు మంత్రి తెలిపారు. ఎప్పుడూ లేని విధంగా తుఫాను సమయంలో కేవలం 24 గంటల వ్యవధిలోనే 16,000పైగా దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేసి, విద్యుత్ సరఫరా పునరుద్ధరించామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దార్శనిక పాలనలో తీసుకున్న విద్యుత్ సంస్కరణల ఫలితంగానే రాష్ట్రంలో విద్యుత్ ఇబ్బందులు తొలగిపోయాయని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ శాఖను ఆదాయ వనరుగా చూసి, ప్రజలపై మోయలేని భారాలు మోపారని ఆయన విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం విధించిన 40 పైసల ట్రూ అప్ ఛార్జీలలో ఇప్పటికే 13 పైసలను తగ్గించామని తెలిపారు. ఈ ఆర్థిక ప్రయోజనాలన్నీ విద్యుత్ వినియోగదారులకు నేరుగా అందించడం జరుగుతుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం తీసుకున్నసబ్ స్టేషన్ల నిర్మాణం వంటి నిర్ణయాలతో ఇకపై లో ఓల్టేజ్ సమస్యలు, తాత్కాలిక విద్యుత్ అంతరాలు గణనీయంగా తగ్గిపోతాయని వెల్లడించారు. కింతలిలో అందుబాటులోకి వచ్చిన నూతన ఉప విద్యుత్ కేంద్రంతో ఆ ప్రాంత గ్రామాల వాసులకు ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా సంక్షేమ పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా సుమారు 65 లక్షల మంది లబ్ధిదారులకు రూ.34 వేల కోట్లను పెన్షన్ రూపంలో అందిస్తున్నామని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే భర్తలు చనిపోయిన 1.57 లక్షల మంది వితంతువులకు పెన్షన్లను జారీ చేశామని చెప్పారు. ఉచిత బస్, తల్లికి వందనం అమలు చేయడంతో పాటు డిఎస్సీతో 16,300 టీచర్ ఉద్యోగాలతో పాటు పోలీస్ శాఖలోనూ ఉద్యోగాలను భర్తీ చేశామని ఆయన వివరించారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలోని వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

అనంతరం అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ., మాడుగుల నియోజకవర్గంలో రెండు వేల ఎకరాలను గుర్తించామని., వాటిని పరిశ్రమల స్థాపనకు అవసరమైన విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. స్థానిక శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మాట్లాడుతూ మాడుగుల ప్రాంతంలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ వంటి విద్యా సంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, అనకాపల్లి ఎస్ఈ ప్రసాద్ తో పాటు పలువురు కూటమి నేతలు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## గవర్నర్‌కి దక్కిన అరుదైన గౌరవం

● ఆంధ్రప్రదేశ్ ప్రజలకు గర్వకారణం
● విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి: గవర్నర్ అబ్దుల్ నజీర్ గారు చట్టం, న్యాయం పరిరక్షణకు చేస్తున్న అపారమైన కృషికి అరుదైన గౌరవం దక్కిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కర్ణాటక స్టేట్ లా యూనివర్శిటీ నుండి గౌరవ డాక్టరేట్ గవర్నర్ అబ్దుల్ నజీర్ గారు అందుకున్న సందర్భంగా మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సేవకు దక్కిన గౌరవంగా మంత్రి అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ఇది గర్వకారణమని ప్రకటించారు.

## ఈనెల 27న సింగపూర్‌కు ఉత్తమ ఉపాధ్యాయులు!

● డిసెంబర్ 5న మెగా పిటిఎంకు ఏర్పాట్లు చేయండి
● డిఇఓలు, ఎంఇఓలు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే విద్యాశాఖపై రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి: అధునాతన విద్యావిధానాలపై అధ్యయనానికి రాష్ట్రంలో 78మంది బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతలను ఈనెల 27వతేదీన సింగపూర్ పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై మంత్రి లోకేష్ బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈనెల 27నుంచి డిసెంబర్ 2వతేదీ వరకు వారంరోజుల పాటు ఉత్తమ ఉపాధ్యాయులు సింగపూర్ లోని ప్రముఖ స్కూళ్లను సందర్శించాలి, అక్కడి అధునాతన సాంకేతికలతో అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, క్లాసు రూముల్లో వాతావరణం తదితరాలపై పూర్తిస్థాయి అధ్యయనంచేసి, రాష్ట్రంలో విద్యాప్రమాణాల మెరుగుకు మనం ఏం చేయగలమో నివేదిక రూపంలో అందజేయాలని అన్నారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి. గత ఏడాది మాదిరిగానే డిసెంబర్ 5వతేదీన మెగా పేరెంట్ టీచర్ మీట్ ను రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి. ఇందులో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలి. విద్యార్థుల పనితీరును తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా లీప్ యాప్ ను డిజైన్ చేశాం, దీని పై విస్తృతంగా ప్రచారం చెయ్యాలని అన్నారు. డిఇఓ, ఎంఇఓలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పాఠశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలి. ఈ-ఆఫీసును బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలి. లీప్ -1 గైడ్ లైన్స్ కు అనుగుణంగా ఎఫ్ ఎల్ ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ)పై వందరోజుల కార్యాచరణను సిద్ధం చేయండి. రాష్ట్రవ్యాప్తంగా కడప మోడల్ స్మార్ట్ కిచెన్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. నేషనల్ బెంచ్ మార్కుకు అనుగుణంగా పరక్, ఇతర విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా భవిత ఆటిజం సపోర్టు సెంటర్ల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీపై దృష్టిపెట్టాలి. ఇందుకోసం ఏర్పాటుచేసిన శాసనసభ్యుల కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్పులకు ఎంపికకు అవసరమైన 8వతరగతి విద్యార్థులను చైతన్యపర్చి వారికి ప్రోత్సాహం కల్పించాలని మంత్రి నారా లోకేష్ అధికారులకు సూచించారు. అమరావతి లో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు, పబ్లిక్ లైబ్రరీల బలోపేతం, పాఠశాలల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మానవవనరులశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయ రామరాజు, సమగ్రశిక్ష స్టేట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ పర్యటన అట్టర్ ఫ్లాప్..

● పర్యటనలో ఎక్కడా కూడా రైతులు కనిపించలేదు
● పక్కగ్రామాల నుండి రైతులను తెప్పించుకుని పబ్లిసిటీ స్టంట్లు చేశారు ● జగన్ కృష్ణా జిల్లా పర్యటనపై మంత్రి కొల్లు రవీంద్ర సెటైర్లు



అమరావతిః : మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పర్యటనపై సెటైర్లు వేశారు మంత్రి కొల్లు రవీంద్ర.. వైఎస్ జగన్ కృష్ణా జిల్లా పర్యటన అట్టర్ ఫ్లాప్ అని పేర్కొన్నారు.. జగన్ పర్యటనలో ఎక్కడా కూడా రైతులు కనిపించలేదన్న ఆయన.. తాను పర్యటిస్తున్న ప్రాంతాల్లో రైతులు లేక పక్క గ్రామాల నుండి రైతులను తెప్పించుకుని పబ్లిసిటీ స్టంట్లు చేశారని దుయ్యబట్టారు.. పొలం గట్ల మీద నడిచి ఫొటోలకు స్టిల్స్ ఇచ్చాడు.. తుఫాన్ తీరం దాటిన తొమ్మిది రోజుల తర్వాత పరామర్శ పేరుతో రాజకీయ డ్రామా చేశారని మండిపడ్డారు.. జగన్ పర్యటన ఆద్యంతం పచ్చి అబద్దాలతో సాగింది.. జగన్ మాట్లాడిన మాటల్లో ఒక్క నిజం కూడా లేదు.. కేవలం ప్రభుత్వం మీద బురదజల్లేందుకే జగన్ ప్రయత్నించాడు.. జగన్ దిగిన పొలాల్లో ఎక్కడా కూడా వర్షపు నీరు నిలిచి లేదని పేర్కొన్నారు.ఇక, పంట కాలువలను బాగు చేయడం వల్లే పంట పొలాల్లో నిలిచిన వర్షపు నీరు ఎప్పటికప్పుడు కాలువల గుండా వెళ్లిపోయింది.. ఫలితంగా రైతులు చాలా వరకు నష్టపోకుండా చూడగలిగాం అన్నారు కొల్లు రవీంద్ర.. వైసీపీ ఐదేళ్ల పాలనలో కాలువల్లో చారడు మట్టి కూడా తీయలేదన్న ఆయన.. చంద్రబాబు, లోకేష్ లపై విమర్శలు చేసే అర్హత జగన్ కు లేదన్నారు.. తల్లిని చెల్లిని పట్టించుకోని వ్యక్తి జగన్.. సీఎం చంద్రబాబుపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు.. నుండి తుఫాన్ సహాయ చర్యలపై చంద్రబాబు, లోకేష్ నిరంతరం ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.. తుఫాన్ తీరం దాటిన మరుసటి రోజే ఏరియల్ సర్వే ద్వారా పంట నష్టాన్ని సీఎం చూశారు.. ఆ మరుసటి రోజే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షేత్ర పర్యటన చేసి పంట నష్టం అంచనాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.. రాష్ట్రవ్యాప్తంగా 1.82 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగినట్టు ప్రాథమిక అంచనాలు తయారు చేశాం.. పంట నష్టం నమోదుపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం.. ప్రాణ నష్టం లేకుండా ప్రభుత్వ యంత్రాంగం విశేషంగా కృషి చేసింది.. తుఫాన్ సమయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతాహితంగా పని చేశారు.. కానీ, పని చేసే అధికారులను అవమానపరిచే విధంగా జగన్ మాట్లాడిన తీరు గర్హనీయం అని మండిపడ్డారు మంత్రి కొల్లు రవీంద్ర.

## ఏపీలో ఆవర్తనం ఎఫెక్ట్.. ఇవాళ భారీ వర్షాలు..



అమరావతిః ఆంధ్రప్రదేశ్ తీరప్రాం తానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగు తోందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. దీని ప్రభావంతో ఇవాళ కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు తెలిపారు. రేపు నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు చెట్ల కింద నిల్చోవద్దని సూచించారు.

## అరుదైన ఖనిజాల కోసం అరుదైన సంస్కరణలు!

అరుదైన భూ ఖనిజాల విషయంలో భారతదేశం ప్రస్తుతం చాలా ఇబ్బందికరమైన పరిస్థితిలో ఉంది. సాంకేతికత , రక్షణ రంగాల అభివృద్ధికి ఈ 17 లోహ మూల కాలు అత్యంత కీలకం. ఆధునిక స్మార్ట్ఫోన్ల తయారీ నుంచి ఎలక్ట్రిక్ వాహ నాలు, క్షిపణి వ్యవస్థల దాకా వీటి అవసరం ఉంది. ప్రపంచ సరఫరాలో దాదాపు 90 శాతం వరకు చైనా నియంత్రణలో ఉండటం వల్ల, భారతదేశం తీవ్రమైన సరఫరా ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. మన దేశంలో ఈ ఖనిజ నిక్షేపాలు ఉన్నప్పటికీ, వాటిని తవ్వి, శుద్ధి చేసి, వాడే సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల, మన దేశీయ పరిశ్రమలు కీలకమైన ముడి పదార్థాల కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఈ వ్యూహాత్మక లోహాల విషయంలో స్వయం సమృద్ధి సాధించడం అనేది భారతదేశ జాతీయ భద్రతకు మరియు ఆర్థికాభివృద్ధికి అత్యవసరం. భారత్లో ఈ ఖనిజాల నిక్షేపాలు ముఖ్యంగా మోనజైట్ ఇసుక రూపంలో ఉన్నాయి. అయినప్పటికీ, వీటిని ముడి పదార్థం నుండి ఉపయోగపడే లోహాలుగా మార్చే శుద్ధి సాంకేతికత మనకు అందుబాటులో లేదు. ఈ ప్రక్రియ చాలా ఖరీదైనది, క్లిష్టమైనది. దీనికి తోడు, శుద్ధి సమయంలో ఉత్పత్తి అయ్యే రేడియోధార్మిక వ్యర్థాలను నిర్వహించడం కూడా పెద్ద సవాలు. ఈ సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం తక్షణమే కొన్ని కీలక సంస్కరణలు చేపట్టాలి. ప్రస్తుతం ఈ రంగంపై ప్రభుత్వ సంస్థల నియంత్రణ ఎక్కువగా ఉంది. ఆవిష్కరణలు మరియు పెట్టుబడులు రావాలంటే, ప్రైవేట్ రంగానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. ఈ ఖనిజాల శుద్ధి మరియు తవ్వకం చేపట్టే కంపెనీలకు పన్ను రాయితీలు మరియు ఆర్థిక ప్రోత్సాహకాలను భారీగా అందించాలి. ఈ రంగంలో నిపుణులైన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు దేశం విడిచి వెళ్లకుండా వారిని ప్రోత్సహించాలి. వారికి ప్రాజెక్టులలో నిర్ణయాధికారం ఇవ్వాలి. అలాగే, ముడి ఖనిజాల ధరలను ప్రభుత్వం ఏకపక్షంగా కాకుండా, ప్రైవేట్ మరియు ప్రభుత్వ సంస్థలు చర్చించుకుని పరస్పర అంగీకారంతో నిర్ణయించే విధానాన్ని తీసుకురావాలి. ఆస్ట్రేలియా, చిలీ వంటి అరుదైన భూ ఖనిజ నిక్షేపాలు ఉన్న దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను వేగవంతం చేయాలి. ఈ ఒప్పందాల ద్వారా ఆ దేశాల నుండి సాంకేతికతను పొందవచ్చు, లేదా ముడి పదార్థాల సరఫరాను సులభతరం చేసుకోవచ్చు. విదేశీ సంస్థలు భారతదేశంలో శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేయడానికి సంయుక్త వెంచర్లను ప్రోత్సహించడం ద్వారా టెక్నాలజీ బదిలీ అవుతుంది. పాత ఎలక్ట్రానిక్ వస్తువులు, ఎలక్ట్రిక్ వాహన బ్యాటరీల నుండి ఈ ఖనిజాలను పునర్వినియోగం చేసే అత్యాధునిక సాంకేతికతపై పరిశోధన మరియు అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించాలి. ఈ సంస్కరణలను అమలు చేయడం ద్వారా, అరుదైన భూ ఖనిజాల సరఫరా గొలుసులో భారతదేశం తన స్థానాన్ని బలోపేతం చేసుకుని, టెక్నాలజీ రంగంలో స్వయం సమృద్ధిని సాధించగలదు.

అరుదైన భూ ఖనిజాల విషయంలో మనం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారం వెతకడంలో, దాదాపు మూడు దశాబ్దాల క్రితం పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన 1991 ఆర్థిక సంస్కరణలను మనం గుర్తు చేసుకోవాలి. ఆ సమయంలో దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు అడుగంటి, అప్పులు తీర్చలేని పరిస్థితి వచ్చింది. ఈ క్లిష్ట సమయంలోనే నరసింహారావు మరియు మన్మోహన్ సింగ్ ధైర్యంగా కీలకమైన సంస్కరణలను అమలు చేశారు, వీటిని సరళంగా ఎల్ పి జి (లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్) సంస్కరణలు అంటారు. లైసెన్స్ రాజ్ వ్యవస్థను పూర్తిగా తొలగించారు. పరిశ్రమలు పెట్టడానికి ప్రభుత్వ అనుమతులు (లైసెన్సులు) తప్పనిసరి కాదన్నారు. దీనివల్ల ప్రైవేట్ పెట్టుబడులు మరియు పోటీ పెరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలలో వాటాలను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మడం లేదా కొన్ని సంస్థలను పూర్తిగా ప్రైవేట్కు అప్పగించడం జరిగింది. దీనివల్ల సామర్థ్యం పెరిగింది. విదేశీ పెట్టుబడులకు, విదేశీ వాణిజ్యానికి ద్వారాలు తెరిచారు. దిగుమతి సుంకాలను తగ్గించారు, దీనివల్ల అంతర్జాతీయ పోటీ పెరిగి, దేశీయ పరిశ్రమలు నాణ్యతను మెరుగుపరచుకోవాల్సి వచ్చింది.

ఈ సంస్కరణల ఫలితంగానే భారతదేశం గత మూడు దశాబ్దాలుగా వేగవంతమైన ఆర్థిక వృద్ధిని నమోదు చేయగలిగింది.

ప్రస్తుత ప్రపంచ అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుంటే, అరుదైన భూ ఖనిజాలు వంటి వ్యూహాత్మక రంగాలలో భారతదేశానికి 1991 నాటి తరహా ఆర్థిక సంస్కరణలు అత్యవసరం. 1991లో మన దేశం ఎదుర్కొన్నది ప్రధానంగా ఆర్థిక సంక్షోభం కాగా, ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న సవాళ్లు అంతకంటే భిన్నమైనవిబీ అవి భౌగోళిక రాజకీయ అనిశ్చితి మరియు సరఫరా గొలుసు ప్రమాదాలు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధం, మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు వంటి యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ అనిశ్చితి కారణంగా, చమురు, గ్యాస్, ముఖ్యంగా అరుదైన భూ ఖనిజాలు వంటి కీలక వస్తువుల సరఫరా ఎప్పుడు ఆగిపోతుందో, వాటి ధరలు ఎప్పుడు పెరుగుతాయో తెలియడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో ఏ దేశం నుంచైనా సరఫరా గొలుసు తెగిపోతే, మన పరిశ్రమలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అంతేకాక, ప్రపంచంలోని అగ్ర దేశాలు తమ దేశీయ పరిశ్రమలను రక్షించుకోవడానికి టారిఫ్లు మరియు దిగుమతి సుంకాలను పెంచుతున్నాయి, దీనివల్ల అంతర్జాతీయ వాణిజ్యం కష్టమై, అరుదైన భూ ఖనిజాల వంటి కీలక పదార్థాల ధరలు పెరిగిపోతున్నాయి. మరో ముఖ్యమైన ప్రమాదం ఏమిటంటే, చైనా వంటి దేశాలు అరుదైన భూ ఖనిజాలను వ్యూహాత్మక ఆయుధంగా వాడుతున్నాయి. ఒకవేళ ఏ దేశంతోనైనా ఉద్రిక్తతలు తలెత్తితే, ఈ ఖనిజాల ఎగుమతిని నిలిపివేసే ప్రమాదం ఉంది. 1991లో మన దేశం బయటి ప్రపంచానికి తలుపులు తెరిచింది. ఇప్పుడు, పైన పేర్కొన్న ఈ కీలక సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, అరుదైన భూ ఖనిజాలు వంటి వ్యూహాత్మక రంగాలలో మళ్లీ 1991 తరహా సంస్కరణలు చాలా అవసరం. అప్పటి సంస్కరణల తరహాలో, అరుదైన భూ ఖనిజాల తవ్వకం, శుద్ధి మరియు పరిశోధనలో ఉన్న ప్రభుత్వ ఏకస్వామ్యాన్ని పూర్తిగా తొలగించి, ప్రైవేట్ కంపెనీలకు సంపూర్ణ స్వేచ్ఛ ఇవాలి. అప్పుడే ఈ రంగంలో పెట్టుబడులు, సాంకేతికత వేగంగా వస్తాయి. అరుదైన భూ ఖనిజాల తవ్వకం (మైనింగ్) మరియు శుద్ధి అనేది చాలా ఖరీదైనది, రిస్కో కూడుకున్నది , ఎక్కువ సమయం తీసుకునే ప్రక్రియ. అందుకే, ప్రైవేట్ కంపెనీలు ధైర్యంగా ఈ రంగంలో పెట్టుబడులు పెట్టాలంటే, ప్రభుత్వం ప్రత్యేకమైన ఆర్థిక ప్రోత్సాహకాలను అందించాలి. ప్రస్తుతం ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలకు ఉన్నట్లుగానే, అరుదైన భూ ఖనిజాల శుద్ధి మరియు వాటి ఆధారిత ఉత్పత్తుల తయారీకి ఒక ప్రత్యేకమైన ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకాన్ని (పి ఎల్ ఐ )తీసుకురావాలి. ఈ పథకం ద్వారా, ఖనిజాలను శుద్ధి చేసి, అయస్కాంతాలు లేదా లోహ మిశ్రమాలు వంటి తుది ఉత్పత్తులను తయారుచేసే కంపెనీలకు, వారి అమ్మకాలపై కొంత శాతం ప్రోత్సాహకాన్ని నగదు రూపంలో అందించాలి. దీనివల్ల స్వదేశంలోనే శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు పెట్టుబడులు పెరుగుతాయి, తయారీ రంగం బలోపేతమవుతుంది. శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేయడానికి భారీ మూలధనం అవసరం కాబట్టి, ప్రభుత్వం ప్రత్యేక మూలధన రాయితీలను ఇవ్వాలి. కర్మాగారాల కోసం భూమి కొనుగోలుపై రాయితీలు మరియు అత్యాధునిక శుద్ధి యంత్రాలు దిగుమతి చేసుకునేందుకు గాను 25% నుంచి 30% వరకు మూలధన సబ్సిడీ ఇవ్వాలి. అంతేకాక, ఈ ప్రాజెక్టుల కోసం తీసుకునే దీర్ఘకాలిక రుణాలపై వడ్డీ రేటును తగ్గించడానికి ప్రత్యేక వడ్డీ రాయితీ పథకాన్ని ప్రవేశపెట్టాలి. పెట్టుబడిదారులకు పన్నుల భారం తగ్గించడానికి, శుద్ధి కర్మాగారాలను స్థాపించిన మొదటి 5 నుంచి 7 సంవత్సరాల వరకు కార్పొరేట్ పన్ను నుంచి పూర్తి మినహాయింపు ఇవ్వాలి, దీనినే పన్నుల సెలవు అని కూడా అంటారు. పనులు వేగంగా జరగడానికి, పర్యావరణ అనుమతులు, మైనింగ్ లైసెన్సు వంటి అన్ని ప్రభుత్వ అనుమతులు త్వరగా మంజూరు అయ్యేలా సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టం'ను ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ కంపెనీలకు మార్కెట్ రిస్కు తగ్గించడానికి, ప్రభుత్వ హామీ కొనుగోలు విధానాన్ని అమలు చేయాలి. భారత ప్రభుత్వానికి చెందిన రక్షణ, అంతరిక్ష పరిశోధన (ఇస్రో), అణు శక్తి వంటి వ్యూహాత్మక సంస్థలు ముందుగానే ప్రైవేట్ కంపెనీలతో దీర్ఘకాలిక ఖనిజాల కొనుగోలు ఒప్పందాలు కుదుర్చుకోవాలి. ఈ ఒప్పందాలు ప్రైవేట్ పెట్టుబడిదారులకు తమ ఉత్పత్తికి మార్కెట్ ఉంటుందనే ఆర్థిక భరోసా ఇస్తాయి. ఈ ప్రత్యేక ఆర్థిక ప్రోత్సాహకాల ద్వారా, అధిక రిస్క్ ఉన్న అరుదైన భూ ఖనిజాల రంగంలో ప్రైవేట్ మరియు విదేశీ పెట్టుబడులు సులభంగా ఆకర్షించబడతాయి, తద్వారా భారతదేశం చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకుని స్వావలంబన సాధించగలుగుతుంది.



## కూలిపోతున్న అమెరికా కీర్తి సౌధం

- తాత్కాలికంగా ఊతమిచ్చిన విధానాలే గుదిబండలుగా మారిన వైనం
- భారీ పన్నుల కోతలు దేశ అప్పులను అమాంతం పెంచాయనటం నిస్సందేహం
- కళ్ల ముందు కనిపిస్తున్న ఆర్థిక సంక్షోభం వైపు పూర్తి స్థాయి పరుగులు
- ట్రంప్ విధిస్తున్న టారిఫ్ లు, ఉద్యోగాల తొలగింపులతో పతనం అంచున ఆర్థిక స్థితి
- నాటి కరోనా కష్టకాలంలో ఆర్థిక సంక్షోభం నెట్టుకొచ్చినా నేడు అందుకు భిన్నం

**తేజస్విని**
**హైదరాబాద్**

డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న కాలంలో అనుసరించిన విధానాలు అమెరికా ఆర్థిక వ్యవస్థకు తాత్కాలికంగా ఊతమిచ్చినప్పటికీ, దీర్ఘకాలికంగా మాత్రం దేశంపై తీవ్రమైన భారం మోపాయి. ముఖ్యంగా ఆయన తీసుకువచ్చిన 'బిగ్ అండ్ బ్యూటిఫుల్ బిల్లులు' మరియు భారీ పన్నుల కోతలు దేశ అప్పులను అమాంతం పెంచేశాయి. కార్పొరేట్ పన్నులను భారీగా తగ్గించడం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం తగ్గిపోయింది, కానీ అదే సమయంలో రక్షణ, సరిహద్దు భద్రత వంటి ప్రజాకర్షక కార్యక్రమాలపై ఖర్చు విపరీతంగా పెరిగింది. ఈ కారణంగా అమెరికా ఆర్థిక వ్యవస్థపై ద్రవ్య లోటు భారం పెరిగి, భవిష్యత్తులో స్థిరత్వం దెబ్బతినేలా ట్రంప్ కారణమయ్యారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ విధానాల వల్ల దేశం 'కుప్పకూలిపోవడం' అనే స్థాయికి రాకపోయినా, అది తీవ్రమైన మాంద్యం అంచున ఉందని, పలు ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రస్తుతంఅమెరికాలోని రాష్ట్రాలు మరియు నగరాలు, టైటానిక్ నౌక కెప్టెన్ల మాదిరిగా, కళ్ల ముందు కనిపిస్తున్న ఆర్థిక సంక్షోభం వైపు పూర్తి వేగంతో దూసుకుపోతున్నాయి. అయినా కూడా, వాటిలో ఏ ఒక్కటి కూడా తమ గమ్యాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా లేవు. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రవేశపెట్టిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్' చట్టం, రాష్ట్రాలు, స్థానిక ప్రభుత్వాలు, విద్యా సంస్థలు మరియు ఇతర సంస్థలకు కేంద్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని భారీగా తగ్గిస్తుందనే విషయం అందరికీ తెలిసి ఉన్నప్పటికీ, ఈ పెను మార్పులకు సిద్ధమవుతున్న వాతావరణం కనిపించడం లేదు. గతంలో వచ్చిన ఆర్థిక సంక్షోభాలైన 2002-03 మాంద్యం, 2007-09 మహా మాంద్యం లేదా 2020 నాటి కరోనా కారణంగా వచ్చిన ఆర్థిక సంక్షోభం వంటివి తాత్కాలికమైనవి, ఆ సమయంలో అదనపు ఖర్చులను తగ్గించడం ద్వారా అధికారులు నెట్టుకు రాగలిగారు. కానీ ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది.

**అమెరికన్సమాఖ్య నిర్మాణంపై తీవ్ర ప్రభావం:** మైనే నుంచి హవాయి వరకు ఉన్న రాష్ట్రాలలోనూ, అలాస్కాలోని నోమ్ నుంచి ఫ్లోరిడాలోని కీ వెస్ట్ వరకు ఉన్న నగరాలలోనూ ఏర్పడబోయే ఈ ఆర్థిక మరియు కార్యాచరణ సంక్షోభం, అమెరికన్ ప్రభుత్వం యొక్క స్వభావంలో వచ్చిన ఆకస్మిక, తీవ్రమైన మరియు శాశ్వత మార్పు వల్ల సంభవించింది. 1960ల నాటి 'గ్రేట్ సొసైటీ' కార్యక్రమాల తర్వాత, లేదా బహుశా 1930ల నాటి 'న్యూ డీల్' తర్వాత ఇంత పెద్ద స్థాయిలో సమాఖ్య (ఫెడరల్) నిర్మాణంలో మార్పు రావడం ఇదే మొదటిసారి. ఈసారి రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న ఆర్థిక మరియు కార్యక్రమాల సవాలు కేవలం అనవసరపు భారాన్ని తగ్గించుకోవడమే కాదుబీ వ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నం అవుతోంది. తమ రోజువారీ జీవితాలపై అత్యంత ప్రభావం చూపే రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలు ఎంత నాటకీయంగా మారబోతున్నాయో చాలా మంది అమెరికన్లు గ్రహించడం లేదు.

**మెడికేడ్కోతలు, ఆదాయ నష్టం:** వన్ బిగ్ అండ్ బ్యూటిఫుల్ చట్టం అమలులోకి వచ్చిన వెంటనే, అక్టోబర్ 1 నుంచే లోతైన కోతలను అమలు చేస్తుంది. అయితే ఇది రాష్ట్రాలు మరియు నగరాలను ముంచెత్తడానికి సిద్ధంగా ఉన్న ఆరు ప్రధాన పాలన మరియు ఆర్థిక మార్పులలో మొదటిది మాత్రమే. ఈ చట్టం మెడికేడ్ కార్యక్రమానికి కేటాయించిన నిధులను దాదాపు ఒక ట్రిలియన్ డాలర్ల మేర తగ్గిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కోతలో దాదాపు సగం అంటే సుమారు %వి%900 బిలియన్ల భారాన్ని తమ సొంత బడ్జెట్ల నుంచి భర్తీ చేసుకోవాల్సి ఉంటుందని కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ అంచనా వేసింది.

ఆదాయం తగ్గుదల: ట్రంప్ యొక్క టారిఫ్లు, ఉద్యోగాల తొలగింపు మరియు కేంద్ర ప్రభుత్వ ఖర్చుల కోతలు ఇప్పటికే ఆర్థిక వ్యవస్థను మందగింపజేస్తున్న సంకేతాలు ఇస్తున్నాయి. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాల రాబడి మరింతగా తగ్గుతుంది.

పన్ను నిర్వచనాల మార్పు: ఈ చట్టం కొంతమంది పన్ను చెల్లింపుదారుల కోసం "ఆదాయం" యొక్క ఫెడరల్ నిర్వచనాన్ని మార్చింది. దీనివల్ల తమ ఆదాయపు పన్ను కోడ్లను కేంద్ర నిర్వచనాలకు అనుసంధానించే చాలా రాష్ట్రాలలో రాబడి ఆటోమాటిక్గా తగ్గిపోతుంది. ఉదాహరణకు, అరిజోనా వంటి ఒక మోస్తరు రాష్ట్రంలో, కేవలం ఈ పన్ను నిర్వచనాల మార్పు వల్ల వచ్చే ఏడాది %వి%381 మిలియన్ల రాబడి నష్టం అంచనా వేశారు.

**ఫెడరల్ సేవలు వెనక్కి: బాధ్యతల సంక్షోభం బీ** ట్రంప్ పరిపాలనలో కేంద్ర ప్రభుత్వం సుదీర్ఘకాల బాధ్యతల నుంచి వెనక్కి తగ్గుతోంది. ఉగ్రవాద బెదిరింపులకు సన్నద్ధమవడం, విపత్తు ప్రతిస్పందనను సమన్వయం చేయడం, పర్యావరణ సమస్యలు, ప్రజారోగ్యం మరియు అంటువ్యాధులు వంటి రాష్ట్ర మరియు నగర సరిహద్దులను దాటిన దేశవ్యాప్త సమస్యలకు బాధ్యత వహించడం మానేస్తోంది.

భారం: కేంద్రం వెనక్కి తగ్గడం వల్ల, రాష్ట్రాలు మరియు నగరాలు ఈ రంగాలలో నిధులను పెంచడమే కాకుండా, సిబ్బందిని నియమించడం, శిక్షణ ఇవ్వడం, కొత్త సౌకర్యాలు ఏర్పాటు చేయడం మరియు నిబంధనలను మార్చడం వంటి బాధ్యతలను స్వీకరించాలి. ఇది గత 50 నుండి 100 సంవత్సరాలుగా వారి ప్రధాన బాధ్యతగా లేని పనులు.

**నిధుల బెదిరింపులు:** ట్రంప్ పరిపాలన తన విధానాలకు అనుగుణంగా నడుచుకోని ఏ రాష్ట్రానికైనా, సంబంధం లేని ఇతర రంగాలలో కూడా నిధులను నిలిపివేస్తామని హెచ్చరించింది. ఉదాహరణకు, కృత్రిమ మేధస్సు విషయంలో తమ సామాజిక విలువలను పాటించని రాష్ట్రాల నిధులను నిలిపివేస్తామని బెదిరించడం వంటివి, కేంద్ర సహాయంపై ఆధారపడే రాష్ట్రాలకు ఒక పెద్ద ప్రమాద ఘంటిక.

ఈ అన్ని అంశాలు దేశవ్యాప్తంగా ప్రభుత్వ బడ్జెట్లను కుప్పకూల్చుతున్నాయి. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఉగ్రవాద బెదిరింపులకు సన్నద్ధమవడం, విపత్తు ప్రతిస్పందనను సమన్వయం చేయడం, పర్యావరణ సమస్యలు, ప్రజారోగ్యం మరియు అంటువ్యాధులు వంటి రాష్ట్ర మరియు నగర సరిహద్దులను దాటిన దేశవ్యాప్త సమస్యలకు బాధ్యత వహించే సుదీర్ఘకాల బాధ్యతల నుంచి వాషింగ్టన్ (కేంద్ర ప్రభుత్వం) తప్పుకుంటోంది. విద్య మరియు శ్రామికశక్తి అభివృద్ధి వంటి ఇతర రంగాలలో కూడా ఇది జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా వెనక్కి తగ్గడం వల్ల, రాష్ట్రాలు, నగరాలు మరియు కౌంటీలు ఈ రంగాలలో నిధులను పెంచడమే కాకుండా, సిబ్బందిని నియమించడం, శిక్షణ ఇవ్వడం, కొత్త సౌకర్యాలు ఏర్పాటు చేయడం మరియు నిబంధనలను మార్చడం వంటి బాధ్యతలను స్వీకరించాలి. ఇవి గత 50 నుండి 100 సంవత్సరాలుగా వారి ప్రధాన బాధ్యతగా లేని పనులు. ఖర్చు సంగతి పక్కన పెడితే, కార్యాచరణ పరంగానే ఇది ఒక భారీ భారం.

కొంతమంది రాష్ట్రాలు కేంద్ర కోతలకు ప్రతిస్పందనగా ప్రత్యేక విపత్తు నిధులు లేదా విద్యా నిల్వలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు ప్రకటించినప్పటికీ, అవి చాలా తక్కువ. చాలా రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలు రాబోయే ఈ భూకంపం లాంటి మార్పును గుర్తించడం లేదు లేదా గుర్తించడానికి ఇష్టపడటం లేదు. ఈ సంక్షోభాన్ని అధిగమించడానికి, ప్రభుత్వాలు ఇప్పుడు తప్పకుండా చేయాల్సినవి చాలా ఉన్నాయి. **అవి:** విపత్తుప్రతిస్పందన లేదా విద్య నిధులు వంటి ప్రాధాన్యతల కోసం నిల్వ నిధులను పెంచడం, గతంలో కేంద్ర సంస్థలు నిర్వహించిన బాధ్యతలను చేపట్టడానికి సిబ్బందిని నియమించడం మరియు శిక్షణ ఇవ్వడం ద్వారా సామర్థ్యాన్ని పెంచుకోవడం. అన్నింటికంటే ముఖ్యంగా, సమగ్ర సామర్థ్య సమీక్షల ఆధారంగా వ్యూహాత్మక వ్యయ నియంత్రణ ద్వారా బడ్జెట్ బేస్లైన్ను తగ్గించు కోవాలి. సజీవంగా ఉండాలంటే, త్వరగా చర్య తీసుకోని వారు కేవలం రెస్క్యూ పడవల కోసం వేచి ఉండేవారుగా మిగిలిపోరు, ప్రమాదంలో చిక్కుకుపోతారు, దీనికి పౌరులు రాబోయే సంవత్సరాలలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

ఈ చట్టంతో పాటు ట్రంప్ చర్యల్లో అతిపెద్ద నష్టం కలిగించిన అంశం చైనాతో వాణిజ్య యుద్ధం. ఆయన 'అమెరికా ఫస్ట్' నినాదంతో చైనా, భారత్ సహా పలు దేశాలపై టారిఫ్లు (దిగుమతి సుంకాలు) పెంచారు. ఈ సుంకాలు అంతిమంగా అమెరికన్ వినియోగదారులు మరియు వ్యాపారాలపైనే భారం మోపాయి. దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరిగింది. దీనివల్ల సాధారణ అమెరికన్ కుటుంబాలు ఏటా సగటున వేల డాలర్లు అదనంగా ఖర్చు చేయాల్సి వచ్చింది. ఒకవైపు అమెరికా అప్పుల భారం పెరుగుతుంటే, మరోవైపు చైనా మాత్రం తమ భారీ తయారీ రంగం మరియు ఎగుమతుల బలం ఆధారంగా జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి) వృద్ధిని స్థిరంగా కొనసాగించింది. ట్రంప్ అనుసరించిన వాణిజ్య యుద్ధం చైనా ఆర్థికాభివృద్ధిని అడ్డుకోలేకపోయింది, పైగా ప్రపంచ వాణిజ్య సంబంధాలలో అనిశ్చితిని సృష్టించింది, ఇది అమెరికా యొక్క ప్రపంచ నాయకత్వ స్థానాన్ని బలహీనపరిచింది. ట్రంప్ 'పన్ను కోతలు, ఉద్యోగాల చట్టం' తీసుకువచ్చినప్పటికీ, ద్రవ్యోల్బణం పెరగడం, వాణిజ్య యుద్ధం కారణంగా ముడి సరుకు ఖర్చులు పెరగడం వంటి కారణాల వల్ల ఉద్యోగ కల్పన ఆశించినంత వేగంగా జరగలేదని విమర్శకులు పేర్కొన్నారు. ట్రంప్ విధానాలు అమెరికన్లను తీవ్ర ఆర్థిక దుస్థితిలోకి నెట్టకపోయినా, వారి ఖర్చులను పెంచి, దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, అస్థిరతకు కారణమయ్యాయన్నది ప్రధాన విమర్శ.

కేంద్ర ప్రభుత్వం (ఫెడరల్) ఈ విధంగా తన బాధ్యతల నుండి వెనక్కి తగ్గి, రాష్ట్రాలకు ఆర్థిక సహాయాన్ని భారీగా తగ్గిస్తూ, పన్ను విధానాలలో మార్పులు కొనసాగిస్తే, అది అమెరికన్ ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన మరియు శాశ్వత పర్యవసానాలకు దారి తీస్తుంది. రాష్ట్రాలు మరియు నగరాలు అప్పటివరకు కేంద్రంపై ఆధారపడిన మెడికేడ్ (ఆరోగ్య సంరక్షణ), విద్య మరియు మౌలిక సదుపాయాల వంటి కీలక రంగాలకు నిధులు సమకూర్చడానికి తంటాలు పడాల్సి వస్తుంది. దీని ఫలితంగా, రాష్ట్రాలు తమ పౌరులపై అదనపు పన్నుల భారం మోపవలసి వస్తుంది, లేదా అత్యవసర సేవలను భారీగా తగ్గించుకోవలసి వస్తుంది. ముఖ్యంగా, విపత్తు ప్రతిస్పందన, ప్రజారోగ్యం మరియు అంటువ్యాధుల నియంత్రణ వంటి దేశవ్యాప్త సమస్యలకు కేంద్రం నుండి సహకారం అందకపోతే, అంటువ్యాధులు వ్యాపించడం, విపత్తుల నుండి కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టడం వంటి సవాళ్లు పెరిగి, సామాజిక మరియు ఆర్థిక అస్థిరత ఏర్పడుతుంది. ఈ అనిశ్చిత వాతావరణం, దేశీయ మరియు విదేశీ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని తగ్గిస్తుంది, ఇది అమెరికా జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి) వృద్ధి రేటును మరింతగా మందగింపజేస్తుంది. పర్యవసానంగా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా యొక్క అగ్ర నాయకత్వ స్థానం బలహీనపడుతుంది.

(మిగతా రేపటి సంచికలో)

## అప్పుడు కేసీఆర్, ఇప్పుడు రేవంత్ రెడ్డి



- చేవెళ్ల బాధితులను పరామర్శించే టైం ఈ నేతలకు లేదా?
- సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కనీసం ఘటన స్థలానికి వెళ్ళని వైనం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రధాన పార్టీల దృష్టి
- పరామర్శకు వెళ్లిన మాజీ మంత్రి సబితా, ఎమ్మెల్యే కాలే యాదయ్య లపై బాధితుల ఆగ్రహం

**విద్య వెంకట్,**
**తెలంగాణ బ్యూరో 9391618181**

తెలంగాణ రాష్ట్రంలో పరిపాలకులకు ప్రతిపక్ష పార్టీ నేతలకు ప్రజల ప్రాణాల కన్న మిన్న ఎన్నికల ప్రచారమే ప్రధానంగా మారింది. తెలంగాణ నుండి బీజాపూర్ హైవే హైదరాబాద్ కు 50 కిలోమీటర్ల దూరంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగి అక్కడికక్కడే 19 మంది దుర్మరణం పాలయ్యారు. ప్రజా స్వామ్య దేశంలో ప్రాణాలు గాల్లో కలుస్తున్నా కనీసం ఖాతరు చేయని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడింది. చేవెళ్ల ప్రాంతంలో తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న కంకర టిప్పర్ అదుపుతప్పిన వేగంతో ఢీకొట్టడంతో అక్కడికక్కడే 19 మంది మృతి చెందారు. ఈ ప్రమాద ఘటనకు సీఎం, మాజీ సీఎం, కేంద్ర మంత్రులు, ప్రధాన రాజకీయ పార్టీల రాష్ట్రస్థాయి నేతలు కనీసం పర్యటించకపోవడం ప్రజాస్వామ్య విలువలకు విలువ లేకుండా పోయిందని చర్చించుకోవడం విశేషం. ఈ బస్సు ప్రమాద ఘటనలో మరో 20 మందికి పైగా గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. హైదరాబాదుకు 50 కిలోమీటర్ల దూరంలోనే జరిగిన ఘటన స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు గంగాపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ లకు పరిపాలన కొనసాగిస్తూ తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. అయితే ప్రమాద ఘటన స్థలానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకున్నప్పటికీ స్థానిక జనం ఇక్కడి ప్రజాప్రతినిధుల మూలానే ఈ రోడ్డును విస్తరించలేదని జనం తిరగబడ్డారు. ఆ విషయం మీడియాలో తెలుసుకున్న సీఎం మాజీ సీఎం కేంద్ర మంత్రులు చేవెళ్ల సంఘటన స్థలానికి చేరుకోవడానికి ఇష్టపడలేదా జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో మాత్రం ఎవరికి వారు ప్రచారాన్ని తీవ్రతరం చేశారు. చేవెళ్ల బస్సు ప్రమాదం బాధితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శిస్తారని మంగళవారం సాయంత్రం వరకు ఎదురు చూశారు. బస్సులో ప్రయాణించిన వారిలో ఎక్కువగా వికారాబాద్ జిల్లా ప్రాంతానికి చెందిన వారే ఉన్నారు. దీంతో ఆయన తప్పకుండా వస్తారని, బాధితులను ఓదార్చుతారని కాంగ్రెస్ నాయకులు కూడా ఊహించారు. సోమవారం నాడు శ్రీశైలం ప్రాజెక్టు వద్ద ఎస్.ఎల్.బీ.సీ టన్నెల్ పనులను పరిశీలించి సమీక్షించారు. మంగళవారం నాడు ఇతర కార్యక్రమాలతో పాటు నగరంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇక భారతీయ జనతా పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు కానీ ఇతర రాష్ట్ర స్థాయి నేతలు ఘటన స్థలానికి వెళ్లకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. భారత రాష్ట్ర సమితికి చెందిన కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లాంటి నాయకులు సైతం చేవెళ్ల ఘటన స్థలానికి వెళ్లకపోవడం దురదృష్టకరమని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులే చర్చించుకోవడం విశేషం. బస్సులో ప్రయాణించిన వారిలో ఎక్కువగా వికారాబాద్ జిల్లా ప్రాంతానికి చెందిన వారే ఉన్నారు. దీంతో ఆయన తప్పకుండా వస్తారని, బాధితులను ఓదార్చుతారని కాంగ్రెస్ నాయకులు కూడా ఊహించారు. సోమవారం నాడు శ్రీశైలం ప్రాజెక్టు వద్ద ఎస్.ఎల్.బీ.సీ టన్నెల్ పనులను పరిశీలించి సమీక్షించారు. మంగళవారం నాడు ఇతర కార్యక్రమాలతో పాటు నగరంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మరొవైపు చేవెళ్ల బస్సు ప్రమాద స్థలి లో బాధిత కుటుంబాలను పరామర్శించేందు కు వెళ్లిన ఎంపీ కొండా విశ్వేశ్వరెడ్డికి నిరసన సెగ తగిలింది. రెండుసార్లు ఎంపీగా ఎన్నుకుంటే.. హైదరాబాద్-బీజాపూర్ హైవేను చేవెళ్ల వద్ద ఎందుకు విస్తరించలేకపోయారని నిలదీశారు. అది బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యమంటూ కొండా విశ్వేశ్వరెడ్డి ఆరోపించారు. దీంతో స్థానికులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యా రు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఎంపీగా ఉన్నారు కదా అని నిలదీశారు. కేసీఆర్ ప్రభు త్వం రెండో టర్మ్లో రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, నిధులు కేటాయిస్తే.. మర్రిచెట్లు కొట్టేయవద్దంటూ ఉద్యమించి, విస్తరణను అడ్డుకున్నది మీరే కదా అని ప్రశ్నించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం ఎందుకు నెడుతున్నారని నిలదీశారు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, విశ్వేశ్వరెడ్డి నీళ్లు నమిలారు. వాస్తవంగా 2022లోనే రోడ్డు విస్తరణకు కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. నిధులు కూడా కేటాయించింది. కానీ కేసీఆర్ ప్రభుత్వ ప్రణాళికలకు వ్య తిరేకంగా నిరసనలు, ఆందోళనలు నిర్వహించారు. ఆనాడు రోడ్డు విస్తరణను అడ్డుకుని, ప్రభుత్వ చర్యలకు అడ్డంపడి, ఇప్పుడు ప్రమాదంపై మొసలి కన్నీరు కార్చడమేంటని విశ్వేశ్వరెడ్డిని నెటిజన్లు నిలదీస్తున్నారు. గతంలో కొండా చేసిన ట్వీట్లను గుర్తుచేస్తూ.. వాటిని పోస్ట్ చేస్తూ నిప్పులు చెరుగుతున్నారు. ఇదిలా ఉండగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం వెళ్లే ఘాట్ రోడ్డు లో ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు లోయలో పడి 65 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన తరువాత అప్పటి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు బాధితులను పరామర్శించలేదని బీజేపీ మొదలు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. సోమవారం నాడు చేవెళ్ల లో జరిగిన బస్సు-టిప్పర్ యాక్సిడెంట్ లో 19 మంది ప్రయాణీకులు ప్రాణాలు విడిచారు. ప్రమాద ఘటన జరిగిన రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించి, బాధితులను పరామర్శిస్తారని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆశించారు. మరునాడు అయినా రేవంత్ రెడ్డి బాధిత కుటుంబాలను ఓదార్చుతారని, రోడ్డు విస్తరణ పనులపై ప్రకటన చేస్తారని ఎదురు చూసి నిరాశపడ్డారు.

జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం ఘాట్ రోడ్డులో 2018 సెప్టెంబర్ 11వ తేదీన ఘోర బస్సు ప్రమాదం జరిగింది. దేవాలయం నుంచి ఘాట్ రోడ్డులో కిందికి వస్తున్న ఆర్టీసీ బస్సు అదుపు తప్పి లోయలో పడింది. బస్సులో 108 మంది ప్రయాణీకులు ఉండగా, 65 మంది చనిపోయారు. దేశ చరిత్రలోనే బస్సు ప్రమాదాలలో ఒకటిగా నిలిచింది. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో 2018 నవంబర్ లో జరిగిన బీజేపీ బహిరంగ సభలో బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా మాట్లాడుతూ, 65 మంది చనిపోతే పరామర్శించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కు సమయం లేదని విమర్శించారు. అక్కడెక్కడో పంజాబ్ లో రైతులు చనిపోతే చెక్కులు ఇస్తున్నారు, కొండగట్టులో భక్తులు చనిపోతే కేసీఆర్ పరామర్శించలేదని అప్పటి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. పేదోళ్ల ఉసురు ఊరికే పోదని ఆయన దుమ్మెత్తిపోశారు. బాధితులను పూర్తి స్థాయిలో ఆదుకుంటే కేసీఆర్ కు పాలాభిషేకం చేస్తానన్నారు. కొండగట్టు బస్సు ప్రమాదం తరువాత అప్పటి మంత్రి టీ.హరీశ్ రావు ఎందుకు నోరు మెదపలేదని మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి ఇటీవలే ప్రశ్నించారు. కేసీఆర్ కూడా ప్రమాదం జరిగిన ఘాట్ రోడ్డు వద్దకు ఎందుకు వెళ్లలేదని ఆయన నిలదీశారు. బస్సు ప్రమాదంలో మరణించిన 65 మంది కుటుంబాల సభ్యులను పరామర్శించేందుకు కేసీఆర్ ఎందుకు వెళ్లలేదని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ కూడా ప్రశ్నించారు. ఇప్పటికైనా బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంతటి విషాద ఘటనపై కేసీఆర్ స్పందించకపోగా ఇతర రాష్ట్రాలలో రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్నారనే విమర్శలను ఎదుర్కొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి చేవెళ్లలో జరిగిన ప్రమాద సంఘటన 50 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఆ సంఘటన ప్రాంతానికి ముందుగా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య చేరుకున్నారు. ఆ తర్వాత మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేరుకొని బాధితులను పరామర్శించే ప్రయత్నం చేశారు. ఆ తదుపరి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సమయంలో అదే ప్రాంతంలో ఉన్న స్థానికులు, ప్రమాదంలో గాయపడిన వారి కుటుంబ సభ్యులు, బంధువులు ఒకసారిగా ఆగ్రహానికి గురై ఈ ముగ్గురిని వి మూలంగానే ఈ రోడ్డు అభివృద్ధి చెందలేదు అని నిలదీశారు. వారి ముందు మీరు ఏం మాట్లాడలేకపోయినా అక్కడి నుండి జారుకునే ప్రయత్నం చేశారు కానీ ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఈ సంఘటన మీడియాలో కూడా రావడంతో ప్రమాద ఘటన స్థలానికి సీఎం, మాజీ సీఎం కేంద్ర మంత్రులు రాష్ట్ర స్థాయి నాయకులు ఎవరు కనీసం వెళ్లలేదు. కానీ జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికల్లో మాత్రం ఒకవైపు సీఎం మరోవైపు కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష ప్రధాన పార్టీ అయిన టిఆర్ఎస్ కు చెందిన మంత్రి కేటీఆర్ పాల్గొని ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకున్నారు. చేవెళ్ల ఘటనపై శాశ్వతంగా సమస్య పరిష్కారం చేస్తామని ఏ ఒక్క పెద్ద నాయకుడు మాట్లాడకపోవడం వారి స్వార్థ రాజకీయాలకు నిదర్శనమని చెప్పవచ్చు.

అయితే దేశ రాజకీయాల్లో అధికారంలోకి ఎలా రావాలని ఉద్దేశంతోనే రాజకీయ పార్టీలు వ్యవహరిస్తుంటాయి. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి ప్రతిపక్షాలతో విమర్శలు ఎదుర్కొని ప్రజల ఆగ్రహానికి గురికావడం సర్వసాధారణం. ఐదేళ్ల వరకు తమ పదివి ఎట్లైనా ఉంటుందని ఉంటుందని అభివృద్ధి కోసం పనిచేసిన రాజకీయ పార్టీలు సైతం ఒక్కసారి అధికారాన్ని కోల్పోతే గత ప్రభుత్వాలు ఇచ్చిన ఫ్రీ పథకాలు అమలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బీజాపూర్ హైవే రోడ్డును విస్తరిస్తే ప్రమాదాలు అరికట్టవచ్చు.

## బస్సుప్రమాదాలకు డ్రైవర్ కారకుడు

### మరి గుళ్ళలో తొక్కిసలాటలో ప్రమాదాలకు కారకుడు దేవుడు కాదా !!

ఈమధ్య గుళ్ళలో తొక్కిసలాటలుజరిగి ఎక్కువమందిచనిపోతున్నారు. ఎవరు బాధ్యత వహించాలి ?రైలుప్రమాదాలకు రైల్వేమంత్రిని భాధ్యుడుగాచేస్తాము. హైదరాబాదులో ఆమధ్య సినిమాహాలులో తొక్కిసలాటలొ మొదటి ముద్దాయి నటుడు అర్జున్ అని అరెస్టు చెసారు. తమిళనాడులో కరూర్ లోజరిగిన తొక్కిసలాటలో దదాపు నలభైమందిచనిపోగా నటుడు విజయ్భాధ్యతవహించాలి అనికేసులుపెట్టారు. మొన్న కాశీబుగ్గలో తొమ్మిదిమంది చనిపోయారు .అంతకుముందు తిరపతిలో ఐదుగురు. కుంభమేళాలో గంగానదిలో ఎన్నోసవాలు కొట్టుకుపోయాయి. పదేళ్లక్రితం కేరళ అయ్యప్పగుడిదగ్గర తొక్కిసలాటలొ 105 మంది చనిపోయారు .ఇంకాచాలా గుల్లలోజరిగినవాటిని చెప్పుకోవచ్చు .ఈవిదంగా ఎదోకగుడిలో ప్రమాదాలుజరుగుతున్నై. కొన్నిప్రదేశాలకు పొతే పుణ్యంవస్తుందని , ఆప్రదేశం ఎంతోమహిమకలదని టీవి లలో యాంకర్లు , పూజారులతో గంటలు గంటలు చెప్పిస్తుంటారు...ఇక్కడ ఈప్రచారకులు బాధ్యతవహించాలి. అంతెందుకు పుష్కరాలలొ మునిగితే పుణ్యం అని సాక్షాత్తు దేశప్రధాని చెప్పాడు . ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ చెప్పారు . నిజమేనని నమ్మిన భక్తులు కోట్లమందివెళ్లారు. వందలలో చనిపోయారు . ఇక్కడ ప్రదాని , ఆదిత్యనాథ్ బాధ్యతవహించాలి. అలాగే శ్రావణశుక్రవారం , కార్తీకసోమవారం , సముద్రస్నానాలు ..ఏమిటీ వెర్రి ! అన్నిరోజులు అన్నిమాసాలు ఒకటికాదా !ప్రత్యేకతలుచెప్పి జనాన్ని మౌఢ్యులుగా చేస్తున్నారు . ఈరకమైన మౌఢ్యాన్ని ప్రచారంచేసే ప్రవచన కారులే ఈభక్తి చావులకు కారణము. కాబట్టి ప్రభుత్వము ఇలాంటివారిమీద చర్యలుతీసుకుంటే ప్రమాదాలు కొంచం తగ్గుతయ్. చార్ధామ్ లాంటివాటిని గురించికూడా పెద్దగా ప్రచారం జరుగుతుంది. వాటినికూడా కంట్రోల్ చెయ్యాలి.

**నార్నెవెంకట సుబ్బయ్య, 92906 17819**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు
క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక
ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని
పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## వమా గ్రూప్ ద్వితీయ త్రైమాసిక ఫలితాలు ప్రకటనం

నువమా సమూహం 30 సెప్టెంబర్ 2025 తేది వరకు రెండవ త్రైమాసికపు ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. సంపూర్ణ గ్రూప్ ఆదాయం 772 కోట్ల రూపాయలకు చేరింది, గత సంవత్సరం ఈ సమయంతో పోలిస్తే నాలుగు శాతం పెరుగుదల గమనించబడింది. ఆదాయాలు 437 కోట్ల రూపాయలకు పెరిగి, మొత్తం నికర లాభం సుమారు 254 కోట్లుగా నిలిచింది.ధన సౌలభ్య నిర్వహణ విభాగాలు సమూహం వృద్ధికి ప్రధానంగా తోడ్పడ్డాయి. కస్టమర్లతో బలమైన సంబంధాలు, నెట్ ఫ్లోలు మరియు మరింత లోతైన సదుపాయాలు లాభపెట్టాయి. ఈ విభాగాల నుండి లాభం 27 శాతం పెరిగింది.నువమా వెల్త్ మేనేజ్‌మెంట్ విభాగం ఆదాయం 241 కోట్లుగా, పబ్లిక్ మార్కెట్ మరియు మేనేజ్డ్ ప్రోడక్ట్స్ నుండి 74 శాతం వృద్ధితో నికర లాభం 84 కోట్లుగా నమోదు చేసింది. హెచ్1 నెట్ ఫ్లోలు 4,680 కోట్లకు చేరాయి.నువమా ప్రైవేట్ విభాగం ఆదాయం 197 కోట్లుగా, 37 శాతం వృద్ధితో నిలిచింది. ఏ.ఆర్.ఆర్. సొమ్ము 50,000 కోట్ల మార్క్ ను దాటింది. నికర లాభం 66 కోట్లకు ఎగిరింది. హెచ్1 నెట్ ఫ్లోలు 5,360 కోట్లుగా ఉన్నాయి.అస్తి నిర్వహణ విభాగం మేనేజ్‌మెంట్ ఫీజు 17 కోట్లుగా, 20 శాతం వృద్ధి గమనించింది. మొత్తం ఆస్తులు 11,878 కోట్లుగా, ఇందులో కమర్షియల్ రియల్ ఎస్టేట్ 127 శాతం పెరిగింది. మ్యూచువల్ ఫండ్ ఏర్పాటు కోసం ఆమోదం పొందింది.అస్తి సేవల మరియు పెట్టుబడి మార్కెట్లు కాస్త మౌలికంగా నిలిచాయి. అస్తి సేవల ఆదాయం 160 కోట్లుగా పెరిగింది, కానీ పెట్టుబడి మార్కెట్ ఆదాయం 28 శాతం తగ్గింది. మొత్తం కస్టమర్ ఆస్తులు 1,06,000 కోట్లుగా ఉన్నాయి. సమూహం వ్యూహాత్మకంగా స్థిరంగా కొనసాగుతోంది. కంపెనీ కస్టమర్లతో సంబంధాలను బలపర్చడానికి ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టింది. వ్యక్తిగత నిధుల నిర్వహణలో కొత్త సేవల ప్రవేశపెట్టడం ద్వారా కస్టమర్ నమ్మకం పెరిగింది. సంపద మరియు ప్రైవేట్ విభాగాలలో కొత్త కస్టమర్లు చేరడం ద్వారా సమూహం స్థిరమైన వృద్ధి సాధించింది.నువమా గ్రూప్ విభిన్న వ్యాపార లైన్ల ద్వారా ఆదాయాన్ని విభజించింది. సంపద నిర్వహణ, అస్తి నిర్వహణ, అస్తి సేవలు, మూలధన మార్కెట్లు ప్రతి విభాగం స్వతంత్రంగా ముద్ర వేసుకుంటూ, సంపూర్ణ గ్రూప్ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసింది.

## వికసిత భారత్ లక్ష్యం - ఫిట్‌నెస్ ప్రధాన శక్తి




హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ ఫిట్‌నెస్ అండ్ వెల్‌నెస్ కాన్‌క్లేవ్%-%2025లో కేంద్ర యువజన, క్రీడా, కార్మికశాఖల మంత్రి డా. మన్‌సుఖ్ మాండవియా మాట్లాడుతూ "ఫిట్‌నెస్‌ను అర్థం చేసుకోకపోతే వికసిత భారత్ సాధ్యం కాదని" అన్నారు. ఫిట్ ఇండియా బ్రాండ్ అంబాసిడర్లు రోహిత్ శెట్టి, హర్భజన్ సింగ్, సైనా నెహ్వాల్‌ను సత్కరించారు. ఉపమంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే, సయ్యామీ ఖేర్, శివోహామ్, వృందా భట్‌లను అవార్డులతో గౌరవించారు. కరణ్ టక్కర్, విశ్వాస్ పాటిల్, కృష్ణప్రకాశ్‌లను ఫిట్ ఇండియా అంబాసిడర్లుగా అభినందించారు. మాండవియా మాట్లాడుతూ ఫిట్‌నెస్ దేశ అభివృద్ధికి కీలకం, 35 ఏళ్లలోపు యువత శక్తిని సక్రమంగా వినియోగిస్తే భారత్ మరింత వేగంగా ఎదుగుతుందని చెప్పారు. క్రీడా సామాగ్రి, పోషకాహార ఉత్పత్తుల తయారీ ద్వారా దేశీయ ఫిట్‌నెస్ పరిశ్రమకు అవకాశాలు విస్తారంగా ఉన్నాయని పేర్కొన్నారు. రక్షా ఖడ్సే "ఫిట్ ఇండియా కోసం ప్రతి ఒక్కరూ కలసి పని చేయాలి" అని అన్నారు. రోహిత్ శెట్టి సోషల్ మీడియా ఆరోగ్య ఇన్‌ఫ్లూయెన్సర్ల పట్ల జాగ్రత్తగా ఉండమని సూచించగా, సైనా నెహ్వాల్ "ఫిట్‌నెస్ అంటే క్రీడా సంస్కృతి" అని చెప్పారు. హర్భజన్ సింగ్ "విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్ దిశలో టీమ్ ఇండియాకు కొత్త దిశ ఇచ్చాడు" అని ప్రశంసించారు. నిపుణులు చిన్న వయసు నుంచే ఫిట్‌నెస్ అలవాటు పెంచాలని, తప్పుడు సప్లిమెంట్లు, జంక్ ఫుడ్, మొబైల్ వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## ఫెడ్‌ఎక్స్ గ్లోబల్ ప్రభావం - ఆవిష్కరణతో ఆర్థిక వృద్ధికి ఊతం




ఫెడ్‌ఎక్స్ కార్పొరేషన్ తన వార్షిక గ్లోబల్ ఎకనామిక్ ఇంపాక్ట్ రిపోర్ట్ విడుదల చేసింది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ప్రపంచవ్యాప్తంగా %వి%126 బిలియన్ ఆర్థిక ప్రభావం సృష్టించిందని నివేదిక వెల్లడించింది. మధ్యప్రాచ్యం, భారత ఉపఖండం, ఆఫ్రికా (మీసా) ప్రాంతాల్లో %వి%1.6 బిలియన్ విలువైన ప్రత్యక్ష, పరోక్ష ప్రభావం చూపింది. భారతదేశం ఫెడ్‌ఎక్స్ నెట్‌వర్క్‌లో వేగంగా ఎదుగుతున్న కేంద్రంగా నిలిచింది. కృత్రిమ మేధ (ఎఐ) ఆధారిత సాధనాల ద్వారా కంపెనీ లాజిస్టిక్స్ రంగాన్ని డిజిటల్ మార్గంలో ముందుకు తీసుకెళ్తోంది. గ్వాంగ్‌జౌ%-%బెంగళూరు ఎయిర్ రూట్ ప్రారంభం ద్వారా దక్షిణ భారత తయారీ పరిశ్రమలకు అంతర్జాతీయ మార్కెట్లకు వేగవంతమైన అనుసంధానం కల్పించబడింది. 2024లో మీసాలో కంపెనీ %వి%704 మిలియన్ విలువైన కొనుగోళ్లు చేసింది, అందులో 82% చిన్న వ్యాపారాల నుంచే. ప్రపంచవ్యాప్తంగా 220 దేశాలు, 5,000 సదుపాయాలతో రోజుకు 17 మిలియన్ పార్సిళ్లను రవాణా చేస్తూ, ఫెడ్‌ఎక్స్ సప్లై చెయిన్, వాణిజ్యం, పర్యావరణ హిత చర్యల్లో ముందంజలో ఉంది. సంస్థ 2040 నాటికి కార్బన్ న్యూట్రల్ ఆపరేషన్లు సాధించాలనే లక్ష్యంతో పునరుత్పాదక శక్తి, విద్యుత్ వాహనాలు, పర్యావరణ అనుకూల ఇంధనాల వినియోగంపై పెట్టుబడులు పెడుతోంది. ఫెడ్‌ఎక్స్ కేర్స్ కార్యక్రమం ద్వారా 2025లో %వి%55.5 మిలియన్ విరాళాలు, 81,000 గంటల సేవా కార్యక్రమాలు నిర్వహించి సామాజిక బాధ్యతను ప్రతిబింబించింది. ఈ నివేదిక ప్రపంచ వాణిజ్యాన్ని, సాంకేతిక ఆవిష్కరణలను, స్థానిక వ్యాపార శక్తివంతతను ప్రతిఫలించే "ఫెడెక్స్ ప్రభావం""ను స్పష్టంగా చూపిస్తుంది.

## డిస్ట్రిక్ట్ బై జొమాటో కోటక్ సొలిటైర్‌తో విలాసవంతమైన వంట అనుభవాలు




డిస్ట్రిక్ట్ బై జొమాటో, కోటక్ మహీంద్రా బ్యాంక్‌తో భాగస్వామ్యంలో భారతదేశంలోని ప్రత్యేక రుచులను విలాసవంతమైన వంట అనుభవాలుగా మార్చే కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం కోటక్ సొలిటైర్ క్రెడిట్ కార్డు వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉంది. మిచెలిన్ స్టార్ చెఫ్‌లతో సన్నిహిత డైనింగ్ సెషన్లు, గ్లోబల్ మిక్సాలజీ ఐకాన్లతో ప్రత్యేక సాయంత్రాలు వంటి అరుదైన వంట అనుభవాలకు ముందస్తు ప్రవేశం లభిస్తుంది. కసౌలీ కొండల్లో చెఫ్ ప్రతీక్ సాధ్, డారెన్ టియో రూపొందించిన "హిమాలయన్ రీ–ఇంటర్‌ప్రిటేషన్ ఆఫ్ మలేషియన్ కుయిజిన్" ఈ ప్రాజెక్ట్‌కు ఆరంభం అయింది. కార్డు హోల్డర్లకు ప్రతి బిల్లుపై నెలకు రెండుసార్లు 20% తగ్గింపు (₹5,000 వరకు), ప్రముఖ రెస్టారెంట్లలో ప్రాధాన్య రిజర్వేషన్ మరియు ₹1కే జొమాటో గోల్డ్ సభ్యత్వం లభిస్తుంది. కోటక్ సొలిటైర్ ఉపాధ్యక్షురాలు జ్యోతి సమాజపతి మాట్లాడుతూ "లగ్జరీ అనేది వ్యక్తిగతమైన అనుభవాల్లో ఉంటుంది" అన్నారు. డిస్ట్రిక్ట్ ప్రతినిధి "భారత ఫైన్ డైనింగ్ సంస్కృతిని పునర్నిర్వచించడం మా లక్ష్యం" అని పేర్కొన్నారు. కోటక్ సొలిటైర్ ఆహ్వానితులకే అందించే ప్రీమియం బ్యాంకింగ్ సేవ, ఇందులో ₹8 కోట్లు వరకు ప్రీ–అప్రూవ్డ్ క్రెడిట్ లైన్‌లు, వెల్త్ మేనేజ్‌మెంట్, విదేశీ మారక సౌకర్యాలు, ప్రీమియం హోటల్ బెనిఫిట్లు, ఎయిర్ మైల్ ఆఫర్లు వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా బ్యాంకింగ్ అనుభవం సాంస్కృతికంగా మరియు సాంకేతికంగా ఉన్నతమైన జీవనశైలితో మిళితమైందని కోటక్ తెలిపింది. ఈ ప్రత్యేక వంట అనుభవాల కోసం డిస్ట్రిక్ట్ యాప్‌లో రిజర్వ్ చేయవచ్చు.

## విశాఖలో ఎన్‌సీఎల్ సిమెంట్ నూతన ప్లాంట్ ప్రారంభం

ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశాఖపట్నం జిల్లా అనకాపల్లి సమీపంలోని తెల్లపాలెంలో ఆధునిక సిమెంట్ గ్రైండింగ్ ప్లాంట్‌ను ప్రారంభించింది. రూ.250 కోట్ల వ్యయంతో 40 ఎకరాల్లో నిర్మితమైన ఈ గ్రీన్‌ఫీల్డ్ యూనిట్ వార్షికంగా 6.6 లక్షల టన్నుల సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది, దీంతో సంస్థ మొత్తం సామర్థ్యం 40 లక్షల టన్నులకు చేరుకుంది. కేంద్ర మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ ఈ యూనిట్‌ను ప్రారంభించారు. పీఎసిసి, పీసీసి, పీపీసి, జిజిబిఎస్, ఓపిసిలాంటి పర్యావరణహిత ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయనున్నారు.

ఈ ప్లాంట్ సుమారు 250 మంది ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలను సృష్టించి, సంవత్సరానికి రూ.50 కోట్లకు పైగా ప్రభుత్వ ఆదాయానికి తోడ్పడనుంది. ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక, తమిళనాడులో "నాగార్జున" బ్రాండ్‌తో బలమైన స్థానం ఉన్న ఎన్‌సీఎల్ ఈ కొత్త యూనిట్ ద్వారా తూర్పు, దక్షిణ మార్కెట్లలో డిమాండ్ తీర్చడానికి మరింత బలపడుతోంది. స్థానికంగా లభించే స్లాగ్, ఫ్లై యాష్, జిప్సమ్ వనరులు, మౌలిక వసతుల సమీపం ఈ ప్రాజెక్టుకు అనుకూలత కల్పించాయి. జర్మనీకి చెందిన లోయ్షే సంస్థ తయారు చేసిన వీఆర్ఎం యంత్రాలను ఉపయోగించి శక్తి సమర్థతతో ఉన్నత నాణ్యత ఉత్పత్తి జరగనుంది. అదనంగా, సౌర విద్యుత్ యూనిట్ ద్వారా విద్యుత్ అవసరాలు తీరనున్నాయి. ఈ ప్రాజెక్ట్ సంస్థ స్థిరమైన అభివృద్ధి, నాణ్యత, వినియోగదారుల విశ్వాసం పట్ల కట్టుబాటును ప్రతిబింబిస్తోంది.ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్ కొత్త ప్లాంట్‌లో అత్యుత్తమ ఉత్పత్తి నాణ్యత మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని నిర్ధారించడానికి అధునాతన శక్తి–సమర్థవంతమైన యంత్రాలను అమర్చింది. ఈ ప్లాంట్‌లో సిమెంట్ తయారీ సాంకేతికతలో ప్రపంచ అగ్రగామి అయిన జర్మనీకి చెందిన లోషే సరఫరా చేసిన వర్టికల్ రోలర్ మిల్లులు ఉన్నాయిప్లాంట్ కార్యకలాపాలకు విద్యుత్తును ప్రస్తుతం అమలులో ఉన్న 5 మెగావాట్ల క్యాప్టివ్ సోలార్ పవర్ ప్లాంట్ సరఫరా చేస్తుంది, ఇది స్థిరమైన తయారీ మరియు కార్బన్ ఉద్గారాలను తగ్గించడం పట్ల ఎన్.సి.ఎల్. యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది.

# దేశీ మార్కెట్ల సంకేతాలతో డీలా

**రూ.2.71 లక్షల కోట్లు తగ్గిన సంపద విలువ-ఎఫ్‌ఐఐ విక్రయాలు.. రూ.1067.01 కోట్లు-డీఐఐ కొనుగోళ్లు.. రూ.1202.90 కోట్లు**



అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాల ప్రభావంతో మన స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్ల (ఎఫ్‌ఐఐ) అమ్మకాలు ప్రభావం చూపాయి. ఐటీ, లోహ, విద్యుత్ రంగాల షేర్ల అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 7 పైసలు పుంజుకుని రూ.88.70 వద్ద ముగిసింది. బ్రెంట్ ముడి చమురు 1.2% నష్టంతో 64.10 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బీఎస్‌ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.2.71 లక్షల కోట్లు తగ్గి రూ.469.80 లక్షల కోట్ల (5.30 లక్షల కోట్ల డాలర్ల)కు పరిమితమైంది.స్వల్ప లాభంతో మొదలై..: బీఎస్‌ఈ సెన్సెక్స్ (క్రితం ముగింపు 83,978.49) స్వల్ప లాభంతో 84,000.64 పాయింట్ల వద్ద ఆరంభమైంది. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుని, చివర వరకు అదే ఒరవడిని కొనసాగించింది. ఒక దశలో 83,412.77 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసినా, చివరకు 519.34 పాయింట్ల నష్టంతో 83,459.15 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 165.70 పాయింట్లు కోల్పోయి 25,597.65 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 25,578.40 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని, 25,787.40 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని నమోదు చేసింది. రాణించిన ట్రెంట్, ఎయిర్‌టెల్: సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో 5 షేర్లు మినహా మిగతావి నష్టాల్లో ముగిశాయి. పవర్‌గ్రిడ్ 3.13%, ఎటర్నల్ 2.79%, టీసీఎస్ 2.53%, టాటా స్టీల్ 1.86%, మారుతీ సుజుకీ 1.76%, భెల్ 1.69%, ఎల్అండ్‌టీ 1.48% చొప్పున తగ్గాయి. జులై- సెప్టెంబరులో ఆకర్షణీయ ఫలితాలు నమోదు చేసిన ట్రెంట్ షేరు 2.28%, భారతీ ఎయిర్‌టెల్ షేరు 1.8% పెరిగాయి. బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా, ఎస్‌బీఐ షేర్లు కూడా లాభపడ్డాయి.

ఏబీ ఫైనాన్స్‌లో 100%, త్రి ఫ్యాక్స్ నోట్టింగ్ హిల్‌లో 50%, జావాఫైల్ హాస్పిటాలిటీలో 49%, లెవో బ్యూటీలో 49%, నిర్వానా గ్రాండ్ గోల్ఫ్ డెవలపర్స్‌లో 49% చొప్పున వాటాలను కొనుగోలు చేసేందుకు ఈజ్‌మైట్రిప్ ఒప్పందాలను కుదుర్చుకుంది.


# వ్యర్థం నుండి విలువ సాంకేతిక సదస్సు

**శుద్ధ ఇంధన దిశగా భారత్ పయనం**




నవంబర్ 4, 2025న న్యూ ఢిల్లీలో జరిగిన దశమ అంతర్జాతీయ వ్యర్థం నుండి విలువ సాంకేతిక సదస్సులో రహదారి రవాణా మరియు రహదారుల మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీ వీడియో సందేశం ద్వారా మాట్లాడుతూ, "భారత భవిష్యత్తు వ్యర్థం మరియు వ్యవసాయ బయోమాస్‌ను శుద్ధ ఇంధనంగా మార్చడంలో ఉంది" అని పేర్కొన్నారు. ఇది కేవలం వ్యర్థ నిర్వహణ కాకుండా పర్యావరణ రక్షణ, ప్రజారోగ్య మెరుగుదల మరియు ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి దోహదం చేసే కార్యక్రమమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జాతీయ వృత్తాకార ఆర్థిక వ్యవస్థ రూపకల్పన యొక్క మూడవ సంచిక (ఎన్‌సిఇఎఫ్%-%3) ఆవిష్కరించబడింది, ఇది ఇరవై ప్రాధాన్య పదార్థాలపై దృష్టి సారించి, స్థిరమైన వనరుల వినియోగం మరియు వృత్తాకారతకు కొలిచదగిన ఫలితాలను సాధించేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ప్రారంభ సమావేశంలో గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన సలహాదారు శ్రీ వి. కె. చౌరాసియా పరిశ్రమ, ఆవిష్కర్తలు, ప్రభుత్వం కలిసి పనిచేయడం ద్వారానే సుస్థిర వ్యర్థ నిర్వహణ సాధ్యమని తెలిపారు. స్వాగత ప్రసంగంలో సీఐఐ జాతీయ కమిటీ అధ్యక్షుడు మరియు రీ సస్టైనబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మసూద్ మల్లిక్ పారదర్శక వృత్తాకార కొలమానాలు, గ్రీన్ ఉద్యోగాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ సందర్భంలో సీఐఐ 4ఆర్ అవార్డ్స్ 2025లో 50 సంస్థలు "తగ్గించు, మళ్లీ వాడు, పునర్వినియోగం, మరమ్మతు" (4ఆర్) ప్రాతిపదికన అత్యుత్తమ నాయకత్వాన్ని ప్రదర్శించినందుకు సత్కరించబడ్డాయి. యంగ్ 4ఆర్ అవార్డ్స్ ప్రారంభించబడగా, ఇది 35 ఏళ్ల లోపు యువతలో సుస్థిరత, వ్యర్థ నిర్వహణపై అవగాహన పెంపునకు దోహదం చేయనుంది. దాదాపు 10 సంస్థలు తమ వేస్ట్ టు వర్త్ సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శించగా, 300 మందికి పైగా ప్రభుత్వ, పరిశ్రమ, అంతర్జాతీయ నిపుణులు, విద్యావేత్తలు పాల్గొని వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, మేధో సంపత్తి భాగస్వామ్యాలు మరియు స్థిర వృద్ధి అవకాశాలపై చర్చించారు.

# మారుతి సుజుకి మూడు కోట్ల రికార్డు





మారుతి సుజుకి ఇండియా లో 42 సంవత్సరాల్లో మూడు కోట్ల వాహనాల విక్రయాలను చేరుకుని ఒక విశిష్ట మైలురాయిని సాధించింది. ఇది దేశంలో ఏ ప్రయాణీకుల వాహనం తయారీదారు చేరని గొప్ప రికార్డు. 19 విభిన్న మోడల్స్, వివిధ పవర్‌ట్రెయిన్ మరియు ట్రాన్స్మిషన్ ఆప్షన్లలో అందుబాటులో ఉన్నాయి. కంపెనీ నిరంతర నాయకత్వం మరియు వినియోగదారుల విశ్వాసం ద్వారా ఈ విజయాన్ని సాధించింది.

మారుతి 800తో ప్రారంభమైన ఈ ప్రయాణం, ఆ తర్వాత ఆల్టో, వాగన్ ఆర్, స్విఫ్ట్ వంటి మోడల్స్ ద్వారా కొనసాగింది. మొత్తం 3 కోట్లలో ఆల్టో 47 లక్షల కంటే ఎక్కువ, వాగన్ ఆర్ 34 లక్షల, స్విఫ్ట్ 32 లక్షల కంటే ఎక్కువ అమ్మకాలను సాధించింది. బ్రెజ్జా, ఫ్రాంక్స్ కూడా టాప్ 10 లో చోటు చేసుకున్నాయి.మారుతి సుజుకి వినియోగదారుల కోసం 170కంటే ఎక్కువ వెరియంట్లతో 19 మోడల్స్ అందిస్తుంది. దేశంలో కారు వినియోగం ఇంకా తక్కువగా ఉండటంతో, కంపెనీ ఇంకా ఎక్కువ ప్రజలకు 'మోబిలిటీ సంతోషం' అందించడానికి ప్రయత్నిస్తుంది. ఆర్థిక, పర్యావరణ పరిరక్షణలో కూడా కంపెనీ కీలక పాత్ర పోషిస్తోంది.మారుతి సుజుకి తన విజయం ప్రధానంగా వినియోగదారుల నమ్మకంపై ఆధారపడి ఉంది. ప్రతి మోడల్ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడింది. మార్కెట్ లోకి కొత్త మోడల్స్ ప్రవేశపెడుతూ, ఆలోచనాత్మక సాంకేతికతను వినియోగించి, వినియోగదారులకు విశ్వసనీయ, ఆర్థికంగా లాభదాయకమైన వాహనాలను అందిస్తోంది.

సంస్థ కొత్త ఇంధన వాహనాలు మరియు సుస్థిర మోడల్స్ పై దృష్టి పెట్టింది. ఇంధన ఆదా, తక్కువ కాలుష్యం, మరియు పర్యావరణ పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా తీసుకుని, కంపెనీ భవిష్యత్తులో "గ్రీన్ మోబిలిటీ" దిశగా ముందుకు సాగుతోంది. ఇది వినియోగదారులకు మాత్రమే కాక, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది.మారుతి సుజుకి భవిష్యత్తులో మరింత విస్తరణను లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త టెక్నాలజీలు, కారు కనెక్టివిటీ, ఆటోమేషన్ వంటివి వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరుస్తాయి. దేశంలోని వాహన ప్రాబల్యాన్ని పెంచి, ప్రతి ప్రాంతంలో మోబిలిటీ సంతోషాన్ని అందించడం కంపెనీ ముఖ్య లక్ష్యం.

# అర్జున్ చక్రవర్తి కబడ్డీ కథ లయన్స్‌గేట్ ప్లే





అర్జున్ చక్రవర్తి: జోర్నీ ఆఫ్ అన్‌సంగ్ ఛాంపియన్ అనే తెలుగు బయోపిక్స్ క్రీడా చిత్రం, లయన్స్‌గేట్ ప్లే లో నవంబర్ 7 నుండి స్ట్రీమ్ అవుతుంది. 1980ల ఆంధ్రప్రదేశ్‌లో కబడ్డీ ఆటకు ఉన్న ప్రత్యేక స్థానాన్ని చూపిస్తూ, అనాథ బాలుడు అర్జున్ తన కష్టాల ద్వారా విజయం సాధించే ప్రయాణాన్ని చిత్రీకరిస్తుంది. దర్శకుడు విక్రాంత్ రుద్ర దృశ్యదర్శకత్వంలో, విజయ రామ రాజు ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా, వ్యక్తిగత త్యాగం, సమాజం నిర్లక్ష్యం మరియు క్రీడాకారుల బహుమతి లేని ప్రపంచంలో నిజమైన ధైర్యాన్ని ప్రతిబింబిస్తుంది.

చిత్రం అర్జున్ అనాథగా హైదరాబాదులో పుట్టి, మాజీ కబడ్డీ ఆటగాడు రంగయ్య చేత పెరుగుతూ, భారత్ తరపున ఆడాలని కలలు కనడం, ప్రేమ మరియు నష్టాలతో కూడిన ప్రయాణాన్ని చూపిస్తుంది. ప్రతి మ్యాచ్, ప్రతి పతనం, ప్రతి విజయానికి వెనుక ఉన్న భావోద్వేగాలను ప్రేక్షకులు అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమా క్రీడాకారుల జీవితాలను, వారి త్యాగాలను, మరియు అసలైన విజయం కోసం ఇచ్చే ధైర్యాన్ని పటిష్టంగా ప్రతిబింబిస్తుంది.

అర్జున్ చక్రవర్తి చిత్రం కబడ్డీ క్రీడను మాత్రమే కాక, ప్రతి అనధికార గుర్తింపు పొందని క్రీడాకారుడి జీవితం, కష్టాలు, మరియు ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. అర్జున్ వ్యక్తిగత ఒంటరితనం, ప్రేమ, మరియు కలల కోసం ఇచ్చిన పోరాటం ద్వారా ప్రేక్షకులపై శక్తివంతమైన భావోద్వేగ ప్రభావాన్ని చూపిస్తుంది. క్రీడలోని విజయం, విఫలం, మరియు దీర్ఘకాలిక త్యాగయివి అందరికి స్ఫూర్తి ఇస్తాయి.

సినిమా లయన్స్‌గేట్ ప్లే ప్రత్యేక కంటెంట్ గా అందించబడటం, భారతీయ క్రీడా చరిత్రను మరింత సమగ్రంగా చూపుతుంది. ప్రీమియమ్ కంటెంట్, వినూత్న కథా ప్రవాహం, ప్రేక్షకులను ఆకర్షించే అనుభవం లయన్స్‌గేట్ ప్లే ద్వారా అందించడం, క్రీడాకారుల కష్టాలను, ధైర్యాన్ని, మరియు అసలు విజయం కోసం తీసుకునే ప్రయాణాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా ప్రదర్శిస్తుంది.

# రెనైసాన్స్ డే ఆఫ్ డిస్కవరీ 2025 ఉత్సవం





రెనైసాన్స్ హోటల్స్ ఆసియా పసిఫిక్ (చైనాను తప్పించి) ప్రాంతాలలో 14 నుండి 16 నవంబర్ వరకు "లేయర్స్ ఆఫ్ డిస్కవరీ" థీమ్ తో సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రతి హోటల్ ప్రాంతీయ కళ, వంట, సంప్రదాయం మరియు కల్చర్ ద్వారా స్థానికతను ప్రేక్షకులకు చూపిస్తుంది. డే టైం డిస్కవరీలు మరియు ఈవెనింగ్ కలెక్టివ్స్ ద్వారా హోటల్ స్థానిక కళాకారులు, వంటక శిల్పులు మరియు సంగీత కళాకారుల ద్వారా ప్రాంతీయ అనుభవాలను సృజనాత్మకంగా అనుభవిస్తారు. ప్రతి క్షణం కొత్త అన్వేషణ, సాంస్కృతిక అవగాహన మరియు స్థానిక జీవితం తో కలిసేలా రూపొందించబడింది.

భారతదేశంలో, లక్నో, అహ్మదాబాద్, బెంగళూరు హోటల్స్ ప్రత్యేక సాంస్కృతిక అనుభవాలను అందిస్తాయి. లక్నోలో "లేయర్స్ ఆఫ్ లక్నో" ద్వారా నగర వంటక సంపద, కళ మరియు శిల్ప కళాకారుల కథలు ప్రదర్శించబడతాయి. అహ్మదాబాద్‌లో "లేయర్స్ ఆఫ్ అహ్మదాబాద్" ద్వారా శిల్పం, సంగీతం, ఆహారం మరియు స్థానిక సంప్రదాయాలను చూపించే మల్టీసెన్సరీ ఉత్సవం ఉంటుంది. బెంగళూరులో "బెంగళూరు కాన్వాస్" ద్వారా గంధం, సంగీతం మరియు వంటకాలతో నగర స్ఫూర్తిని అనుభవించవచ్చు. ఈ ఉత్సవం ద్వారా ప్రతి క్షణం కొత్త అన్వేషణను, స్థానిక జీవితానికి లోతైన అనుసంధానాన్ని అందిస్తుంది.

ఈ ఉత్సవం పునరుజ్జీవనం హోటల్స్ ప్రత్యేక "నావిగేటర్స్" సేవ ద్వారా మరింత ప్రత్యేకంగా మారుతుంది. నావిగేటర్లు స్థానిక కథలను, సంప్రదాయ కళలను, వంటకాలను, మరియు కళాకారుల జ్ఞానాన్ని చూపిస్తూ, ప్రతి అతిథికి స్థానికతను లోతుగా అనుభవించడానికి మార్గదర్శకులు అవుతారు. డే టైం కార్యక్రమాల్లో అతిథులు చాక్రశిల్పం, వంటక శిక్షణ, మరియు స్థానిక కళలను ప్రత్యక్షంగా అన్వేషించవచ్చు.

ఈవెనింగ్ కలెక్టివ్స్ లో హోటల్స్ జాగ్రత్తగా సజీవ వేదికలుగా మారి, సంగీతం, నృత్యం మరియు స్థానిక విందుల ద్వారా అతిథులను కలుపుతాయి. ప్రత్యేక పంచ్ బౌల్ రివాజ్, పాప్–అప్ మార్కెట్లు, లైవ్ ప్రదర్శనలు వంటి కార్యక్రమాలు ప్రతి క్షణాన్ని స్ఫూర్తిదాయకంగా, వినూత్నంగా అనుభూతి పరుస్తాయి. ఇది అతిథులను స్థానిక జీవితం, ఆహారం, మరియు సాంస్కృతిక ధార్మికతకు లోతుగా అనుసంధానిస్తుంది.ప్రతి పునరుజ్జీవనం హోటల్ ఈ ఉత్సవం ద్వారా ప్రత్యేకతను, స్థానికతను, మరియు సృజనాత్మకతను ప్రతిబింబిస్తుంది. అతిథులు నగరాల కళ, వంట, సంప్రదాయం మరియు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రత్యక్షంగా అన్వేషిస్తూ, కొత్త అనుభవాలను పొందవచ్చు. ఆవిష్కరణ పునరుజ్జీవన దినోత్సవం ప్రతి క్షణాన్ని ఒక కొత్త కథగా, ఒక కొత్త అన్వేషణగా మలచి, అతిథులకు మరచిపోలేని సాంస్కృతిక ప్రయాణాన్ని అందిస్తుంది. 2025 రినైసాన్స్ డే ఆఫ్ డిస్కవరీ కోసం రినైసాన్స్ బెంగళూరు రేస్ కోర్స్ హోటల్ "ది బెంగళూరు కాన్వాస్"ను ఆవిష్కరించనుంది, ఇది సువాసన, సంగీతం మరియు వంటకాల ద్వారా నగరం యొక్క ఉత్సాహభరితమైన స్ఫూర్తిని జరుపుకుంటుంది.

## ఎస్‌బీఐ లైఫ్ ఐడియేషన్‌ఎక్స్ 2.0 జాతీయ విజేతల ఘనత



ముంబైలోని ఎస్.పి.జైన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ సంస్థకు చెందిన విద్యార్థులు ప్రీతిష్ వాధ్వా, స్తుతి రాజేష్ షా, ఈశాన్ శర్మ ఎస్‌బీఐ లైఫ్ ఐడియేషన్‌ఎక్స్ 2.0 జాతీయ పోటీలో విజేతలుగా నిలిచారు. దేశవ్యాప్తంగా 100 ప్రముఖ బిజినెస్ పాఠశాలల నుండి 31,000 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ ఆవిష్కరణాత్మక వేదిక జీవ భీమ రంగానికి కొత్త పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యంగా నిర్వహించబడింది. భారత ఒలింపిక్ స్వర్ణపతక విజేత అభినవ్ బింద్రా ముఖ్య అతిథిగా హాజరై, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం వంటి విలువలను ప్రేరణాత్మకంగా పంచుకున్నారు. ఐఐఎం షిల్లాంగ్ బృందం ప్రథమ రన్నరప్‌గా, మికా అహ్మదాబాద్ మరియు ఐఐఎం లక్నో బృందాలు సంయుక్త ద్వితీయ రన్నరప్‌లుగా నిలిచాయి. ఎస్‌బీఐ లైఫ్ ప్రతినిధి రవీంద్ర శర్మ మాట్లాడుతూ, ఈ వేదిక యువత ఆవిష్కరణల ద్వారా "ఇన్సూరెన్స్ ఫర్ ఆల్ 2047" దిశగా దేశాన్ని నడిపించే దిశగా కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం యువత సృజనాత్మకత, సాంకేతికత, మరియు సామాజిక బాధ్యతలను ఏకం చేస్తూ జీవ భీమ రంగ భవిష్యత్తుకు నూతన దారులు చూపించింది.

## జిహెచ్వి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఆర్థిక వృద్ధి నూతన శిఖరాలు

ముంబై కేంద్రంగా ఉన్న జిహెచ్వి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సెప్టెంబర్ 30, 2025తో ముగిసిన త్రైమాసికంలో విశేష ఆర్థిక పురోగతిని నమోదు చేసింది. కంపెనీ కార్యకలాపాల నుండి ఆదాయం 128% పెరిగి ₹18,376.60 లక్షలకు చేరుకుంది, అలాగే ఆపరేటింగ్ లాభం 151% పెరిగి ₹1,584.73 లక్షలుగా నమోదైంది. పన్ను తర్వాత లాభం (పిఎటి) 138% వృద్ధితో ₹1,122.20 లక్షలకు చేరుకోవడం కంపెనీ లాభదాయకతను ప్రతిబింబించింది. బ్యాలెన్స్ షీట్‌లో మొత్తం ఆస్తులు ₹51,232.44 లక్షలుగా నమోదయ్యాయి. ఈ కాలంలో కంపెనీ బోనస్ షేర్ల జారీ, షేరు ఉపవిభాగం మరియు ప్రాధాన్యత కేటాయింపులతో పాటు యుఎఇలోని రాస్ అల్ ఖైమాలో పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ హన్స్ మాట్లాడుతూ సకాలంలో ప్రాజెక్ట్ అమలు మరియు స ధ్వని ఆర్థిక నిర్వహణ వలన ఈ బలమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. జిహెచ్వి ఇన్‌ఫ్రా ఆర్డర్ బుక్ ₹3,400 కోట్ల నుండి ₹8,500 కోట్లకు పెరగడం సంస్థకు ఉన్న స్థిరమైన వృద్ధి దిశను చూపుతోంది.

## ఫ్లూరీస్ వారసత్వానికి నూతన శైలి సృష్టించిన శ్రిష్టి గుప్తా రాయ్




1927లో స్థాపించబడిన ప్రసిద్ధ టీ రూమ్ మరియు పేస్ట్రీ హౌస్ ఫ్లూరీస్ తన 98 ఏళ్ల వారసత్వాన్ని ఆధునిక శైలితో కలిపి కొత్త అధ్యాయాన్ని ఆరంభించింది. అపీజే సురేంద్ర పార్క్ హోటల్స్ లిమిటెడ్ భాగమైన ఈ సంస్థ, చిత్రకారిణి మరియు డిజైనర్ శ్రిష్టి గుప్తా రాయ్‌తో కలసి నూతనత, వ్యక్తిత్వం, సృజనాత్మకతను ప్రతిబింబించే ప్రత్యేక కలెక్షన్‌ను ఆవిష్కరించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన కుకీలు, డిజైనర్ కేకులు, అలాగే టోట్ బ్యాగులు, టీ షర్టులు, క్యాప్స్, ఫ్లాస్కులు, పోస్టుకార్డులు వంటి లైఫ్‌స్టైల్ వస్తువులు విడుదలయ్యాయి. పాతకాలపు టెక్నాలజీ అంశాలు, ఆధునిక యువత సంస్కృతి కలగలిపిన ఈ డిజైన్‌లు ఫ్లూరీస్ వారసత్వాన్ని కొత్త కోణంలో చూపుతున్నాయి. అదనంగా ఫోటో బూత్, వీల్ ఆఫ్ ఫార్చ్యూన్, టేబుల్ మ్యాట్స్ వంటి వినోదాత్మక అంశాలు కస్టమర్లకు కొత్త అనుభూతి కలిగిస్తున్నాయి. ఆపరేషన్స్ హెడ్ రాజేష్ సింగ్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం ఫ్లూరీస్ చరిత్రలో యవ్వనోత్సాహం మరియు సృజనాత్మకతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శ్రిష్టి గుప్తా రాయ్ ఈ ప్రాజెక్ట్‌ను తన గరిష్ఠ శైలిలో రూపొందించి, ధైర్యంగా, ప్రకాశవంతంగా, ఆధునికంగా ఫ్లూరీస్ పింక్‌కు భిన్నంగా ప్రదర్శించింది. ఈ ఆవిష్కరణతో ఫ్లూరీస్ తన ప్రేమించే ప్రజలంతే ఉత్సాహభరితమైన సృజనాత్మక ప్రపంచంలోకి అడుగుపెట్టింది.

## నోటి ఆరోగ్యం - క్రీడా విజయానికి దారితీసే గుప్త రహస్యం



ఇటీవలి బ్రేక్ ఫాస్ట్ విత్ ఛాంపియన్స్ కార్యక్రమంలో రాహుల్ ద్రవిడ్ క్రీడల్లో గెలుపు కేవలం శారీరక శ్రమతో కాకుండా, నిత్య జీవనశైలిలో భాగమైన మంచి నోటి ఆరోగ్యంతోనూ ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. చిన్న విషయాలను పట్టించుకోవడం, ముఖ్యంగా నోటి పరిశుభ్రతను కాపాడుకోవడం ద్వారా అథ్లెట్లు తమ పనితీరులో తేడా తీసుకురాగలరని ఆయన చెప్పారు. ప్రపంచ క్రీడా రంగంలోనూ నోటి సంరక్షణకు ప్రాధాన్యం పెరుగుతోందని, ఎఫ్‌సీ బార్సిలోనా వంటి జట్లు కూడా తమ ఆటగాళ్లకు ఈ తనిఖీలను తప్పనిసరి చేశాయని ఆయన ఉదహరించారు. ఆరోగ్యకరమైన నోటి సంరక్షణ కేవలం పరిశుభ్రతకే కాకుండా, శరీర పనితీరును మెరుగుపరచే మౌలిక అంశమని ద్రవిడ్ హైలైట్ చేశారు. క్రీడా ప్రావీణ్యం సాధించాలంటే ప్రతి చిన్న అలవాటు, ఆహారం నుంచి నోటి ఆరోగ్యంపర్యంతం సమగ్ర శ్రద్ధ అవసరమని ఆయన సందేశం స్పష్టంగా తెలిపింది.

## భారతీయ పరిశ్రమలలో శుభ్రమైన పెట్టుబడులు పెరుగుతున్న అవకాశాలు




ఇండస్ట్రియల్ ట్రాన్సిషన్ ఆక్సిలరేటర్ ఇటీవల భారతీయ పరిశ్రమల శుభ్రమైన అభివృద్ధి అవకాశాలను ప్రోత్సహించడానికి 'ఇండియా ప్రాజెక్ట్ సపోర్ట్ ప్రోగ్రామ్' ను ప్రారంభించింది. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్‌తో సహకరించి రూపొందించిన ఇండియా ఇన్‌సైట్స్ బ్రీఫింగ్ ప్రకారం, దేశంలో 65 శుభ్రమైన పరిశ్రమల ప్రాజెక్టుల ద్వారా %వి%150 బిలియన్ పెట్టుబడులు మరియు 2 లక్షల పైగా ఉద్యోగాలు సృష్టించవచ్చని అంచనా. రసాయనాలు, ఇనుము, సిమెంట్, అల్యూమినియం, విమాననిర్మాణం మరియు షిప్పింగ్ రంగాలలో ఈ ప్రాజెక్టులు నిశ్చితమైన నాణ్యమైన వృద్ధిని సాధించడానికి కేంద్రీకృతమవుతాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర మరియు తమిళనాడు రాష్ట్రాలు శుభ్రమైన పరిశ్రమల హబ్‌లుగా మారాయి. అయితే, పెట్టుబడి నిర్ధారణకు ఇంకా కొన్ని ప్రాజెక్టులు మాత్రమే చేరారు, ఎందుకంటే ఉన్నత పెట్టుబడి ఖర్చులు, మార్కెట్ అస్పష్టతలు, నియంత్రణా అంతరాయం మరియు మౌలిక సౌకర్యాల లోపం కీలక అడ్డంకులుగా ఉన్నాయి. ఐటిఎ ప్రోగ్రామ్ ఈ సమస్యలను అధిగమించేందుకు పాలసీ, డిమాండ్, ఫైనాన్స్ సమన్వయం చేయడం, హైడ్రోజన్, కార్బన్ మరియు పోర్ట్ ఇంటిగ్రేషన్ కోసం భాగస్వామ్య మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం, ప్రాజెక్ట్ పెట్టుబడి–సిద్ధతను వేగవంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయత్నం భారత పరిశ్రమల శుభ్రమైన ప్రగతిని వేగవంతం చేస్తూ, గ్లోబల్ డీకార్బనైజేషన్ కృషిలో దేశాన్ని కీలక ఆటగాడిగా నిలుపుతుంది.


## సింటెక్స్ 50వ వార్షికోత్సవంలో నీటి సురక్షకు గినెస్ రికార్డ్




సింటెక్స్ తన 50వ వార్షికోత్సవాన్ని సందడి చేస్తూ భారతదేశంలో బాధ్యతాయుతమైన నీటి వినియోగాన్ని ప్రోత్సహించడానికి గినెస్ వరల్డ్ రికార్డ్ సాధించింది. 24 గంటల్లో 31,000 మందికి పైగా వ్యక్తులను డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా నీటిని సురక్షితంగా నిల్వ చేసుకోవాలని ప్రతిజ్ఞ చేయించడంలో ఇది సాధించబడింది. ఈ చర్య, భారతదేశంలో ముఖ్య సమస్యలలో ఒకటైన నీటి ద్వారా వ్యాప్తిచే వ్యాధుల నివారణకు ప్రజలలో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఉంచింది. డైరెక్టర్ యశోవర్ధన్ అగర్వాల్ ప్రకారం, నీటిని హైజినిక్‌గా నిల్వ చేయడం మరియు నిల్వ యూనిట్లను తరచుగా శుభ్రం చేయడం ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని రక్షించడం సాధ్యమని చెప్పారు. భారతదేశంలో పిల్లల్లో డయారియా కారణంగా మరణాల శాతం సుమారు 13% ఉండటాన్ని తీసుకుని, ఈ కార్యక్రమం ప్రైవేట్ సెక్టార్, సాంకేతికత, ప్రజా భాగస్వామ్యం కలిసి సమాజంలో నిజమైన మార్పును తీసుకొస్తుందని హైలైట్ చేసింది. సెంటెక్స్ 50 ఏళ్లుగా నాణ్యత, విశ్వసనీయత, ఇన్నోవేషన్‌లో ప్రసిద్ధి చెందుతూ, తేలికపాటి, ఫుడ్–గ్రేడ్ ప్లాస్టిక్ ద్వారా హైజినిక్ నీటిని అందిస్తూ కుటుంబాలను టాక్సిన్‌ల నుండి రక్షిస్తోంది.



"మీరు తీసుకోని షాట్లలో 100% మిస్ అవుతారు." - వేన్ గ్రెట్జ్కీ



"జీవితం మిమ్మల్ని మీరు కనుగొనడం గురించి కాదు. ఇది మిమ్మల్ని మీరు సృష్టించుకోవడం గురించి."
జార్జ్ బెర్నార్డ్ షా



"పెద్ద కలలు కనండి మరియు విఫలమయ్యే ధైర్యం చేయండి."
నార్మన్ వాఘన్

# భారత్‌కు రష్యా బంపర్ ఆఫర్

● శత్రు దేశాల గుండెల్లో పరుగెడుతున్న రైళ్లు..! ●'కెహెచ్ -69 స్టెల్త్ ఎయిర్-లాంచ్డ్ క్రూయిజ్" క్షిపణి టెక్నాలజీకి భారత్‌కు బదిలీ

● సుఖోయ్-30ఎంకెఎల్ ఫైటర్ జెట్లలో ఉపయోగించేందుకు రష్యా అనుమతి



న్యూఢిల్లీః రక్షణ రంగంలో భారతదేశానికి చిరకాలంగా సహకరిస్తూ వస్తున్న రష్యా.. తాజాగా మరో ఆఫర్ ఇచ్చింది. సుఖోయ్-30 ఎంకెఐ ఫైటర్ జెట్లలో ఉపయోగించేందుకు రష్యా తన "కె హెచ్ -69 స్టెల్త్ ఎయిర్-లాంచ్డ్ క్రూయిజ్" క్షిపణి టెక్నాలజీకి భారత్కు బదిలీ చేసేందుకు ప్రతిపాదించింది. తద్వారా ఈ క్షిపణులను భారతదేశం స్వయంగా తయారుచేసుకుని, తమ యుద్ధ విమానాల్లో ఉపయోగించుకోవచ్చు. తద్వారా భారత వైమానిక దళ సామర్థ్యం మరింత పెరుగుతుంది. సరికొత్త ఊపునిచ్చింది. ఈ స్టెల్త్ క్షిపణి రేంజ్ 400 కిలోమీటర్ల పరిధి కలిగి ఉంటుంది. ఇది తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ శత్రువుల వైమానిక రక్షణ వ్యవస్థలను తప్పించుకోగలదు. అంటే శత్రుదేశాల రాడార్ల కళ్లు గప్పి లక్ష్యాలను ధ్వంసం చేస్తుంది. %ఖష్ర%-69 సుమారు 710 కేజీల బరువు ఉంటుంది. ఇందులో 310 కేజీల అధిక-పేలుడు వార్హెడ్ ఉంటుంది. ఈ క్షిపణిని టాక్టికల్ మిస్సైల్స్ కార్పొరేషన్ అభివృద్ధి చేసింది. ఉక్రెయిన్తో రష్యా చేస్తున్న యుద్ధంలో కూడా ఈ క్షిపణిని ప్రయోగించింది. దీనికి మరికొన్ని ప్రత్యేకతలున్నాయి. డిజైన్ పరంగా చూస్తే ఇది పరిశీలించడానికి ఆస్కారం తక్కువగా ఉండే డిజైన్ కలిగి ఉంటుంది. అలాగే ఇందులో గైడెడ్ వ్యవస్థ, ఇనర్షియల్ నావిగేషన్, ఉపగ్రహం (గ్లోనాస్/%ఊూ%)తో పాటు ఎలక్ట్రో-ఆప్టికల్/ఇన్ఫ్రారెడ్ సీకర్ ఉన్నాయి. ఇవన్నీ అత్యంత ఖచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించడానికి వీలు కల్పిస్తాయి. ప్రస్తుతం భారత వైమానిక దళంలోని సుఖోయ్-30 ఎంకెటి యుద్ధ విమానాల్లో బ్రహ్మోస్-ఎ సూపర్ సోనిక్ క్షిపణులను అమర్చి ప్రయోగిస్తున్నారు. దీని రేంజ్ 290 %-% 450 కి.మీ పరిధిని కలిగి ఉంటుంది. అయితే బ్రహ్మోస్ బరువు దాదాపు 2,500 కిలోలు. అంటే ఇది ఒకేసారి ఒకటి లేదా రెండు క్షిపణులను మాత్రమే మోసుకెళ్లడానికి వీలు కల్పిస్తుంది. రష్యా అందించే కె హెచ్ -69 మిస్సైల్ బ్రహ్మోస్తో పోల్చితే తేలికైనది. సుఖోయ్ ఫైటర్ జెట్లు ఒకేసారి నాలుగు క్షిపణులను మోసుకెళ్లడానికి వీలుంటుంది. తద్వారా ఇండియన్ ఎయిర్ ఫోర్స్కు యుద్ధ రంగంలో మరింత మెరుగైన అవకాశాలను కల్పిస్తుంది.

**భారత్లోనే తయారీ :** ఈ క్షిపణులను తయారు చేసే టెక్నాలజీని బదిలీ చేయడం ద్వారా వాటిని మన దేశంలోనే తయారు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. అయితే ముందుగా భారత్ కనీసం 200-300 కెహెచ్ -69 మిస్సైళ్లకు ఆర్డర్ పెట్టాల్సి ఉంటుంది. అప్పుడు వాటిలో కొన్నింటిని రష్యా నుంచి నేరుగా భారత్కు ఎగుమతి చేసి, మిగతావాటిని భారత్లోనే తయారు చేయడానికి వీలుగా టెక్నాలజీ, బ్లూప్రింట్ అందజేస్తుంది. భారత్లో వీటిని హిందుస్తాన్ ఎయిరోనాటిక్స్ లిమిటెడ్ , భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి సంస్థలను రష్యా తమ భాగస్వాములుగా ఎంచుకునే అవకాశం ఉంది. అవసరాలు.. అడ్డంకులు.. అవకాశాలు : భారత వైమానికదళం అవసరాలను గమనిస్తే 42 స్క్వాడ్రన్లు అవసరం ఉండగా.. ప్రస్తుతం 29 స్క్వాడ్రన్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. భారతదేశానికి చిరకాల శత్రు దేశం పాకిస్తాన్తో పాటు చైనా నుంచి ముప్పు పెరుగుతున్న సమయంలో రష్యా ఇస్తున్న ఆఫర్ వైమానిక దళ సామర్థ్యాన్ని పెంచడానికి దోహదం చేస్తుంది. అయితే



సిఏఏటిఎస్ఏ ఆంక్షలు, పశ్చిమ దేశాలతో భారతదేశానికి పెరుగుతున్న రక్షణ సహకారం ఈ ఒప్పందాన్ని క్లిష్టతరం చేసే అవకాశం ఉంది. వీటన్నిటినీ పరిగణలోకి తీసుకుని 2026 ప్రారంభంలో భారత ప్రభుత్వం దీనిపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే రష్యా ఆఫర్ భారతదేశానికి ఒక ప్రధాన వ్యూహాత్మక అవకాశంగా పరిగణించవచ్చు. ఇది మేక్ ఇన్ ఇండియా సంకల్పానికి సైతం ఊతమిస్తోంది. భారత వైమానిక దళంలో ఉన్న సుఖోయ్ ఫైటర్ జెట్ల సామర్థ్యాన్ని సైతం పెంచుతుంది. అలాగే లాంగ్ రేంజ్ స్టెల్త్ ఎటాక్ సామర్థ్యాన్ని సైతం గణనీయంగా మెరుగుపరుస్తుంది.

# భారత్‌కు సాయం చేస్తాం

● చైనా కీలక ప్రకటన

● దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం తగ్గించేలా సాయం

● ఎక్స్‌లో పోస్టు చేసిన భారత్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి




దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం నెలకొన్న సంగతి తెలిసిందే. గత కొన్నిరోజులుగా అక్కడ గాలి నాణ్యత పూర్తిగా తగ్గిపోయింది. గాలి నాణ్యత సూచి 400 దాటిందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు గణాంకాలు తెలిపాయి. ఈ క్రమంలోనే చైనా.. భారత్కు సాయం చేసేందుకు ముందుకొచ్చింది. భారత్లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి యాజింక్ ఎక్స్లో దీనికి సంబంధించి పోస్టు చేశారు.

" చైనా కూడా గతంలో తీవ్రమైన పొగమంచుతో ఇబ్బందులు ఎదుర్కొంది. ప్రస్తుతం ఇలాంటి సమస్యను ఎదుర్కొంటున్న వాళ్లతో మా ప్రయాణాన్ని పంచుకునేందుకు మేము రెడీగా ఉన్నాం. గాలి కాలుష్యం పరిస్థితి నుంచి భారత్ త్వరలోనే బయటపడుతుందని నమ్ముతున్నామని" పేర్కొన్నారు. ఇదిలాఉండగా చైనాలో కూడా గతంలో పలు నగరాల్లో తీవ్రంగా వాయు కాలుష్యం నెలకొంది. దీంతో చైనా.. గాలి నాణ్యత ప్రమాణాలను పాటించింది. రూల్స్ ఉల్లంఘిస్తే కఠినంగా చర్యలు తీసుకుంది. దీంతో ప్రస్తుతం అక్కడ స్వచ్ఛమైన గాలి వీస్తోంది. భారత్ కూడా వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఇలాంటి చర్యలే తీసుకుంటే పరిస్థితులు మారుతాయని నిపుణులు చెబుతున్నారు. విద్యుదుత్పాదన, రవాణా రంగాలే కర్బన ఉద్గారాలకు, కాలుష్యానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. అందుకే చైనా ఎలక్ట్రిక్ వెహికిల్స్, పవన, సోలార్ ఎనర్జీపై భారీగా పెట్టుబడులు పెట్టింది. అంతేకాదు వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న సమయంలో కాలుష్యానికి కారణమయ్యే ఫ్యాక్టరీలను కూడా తాత్కాలికంగా మూసివేసింది. కొన్నింటిని పట్టణాలు, నగరాల నుంచి దూరంగా తరలించి ఏర్పాటు చేసింది. దీనివల్ల అక్కడి పట్టణ, నగర ప్రాంతాల్లో గాలి నాణ్యత చాలావరకు మెరుగుపడింది. చైనా లాగే భారత్ కూడా అన్ని ప్రమాణాలు పాటిస్తే వాయు కాలుష్యాన్ని నియంత్రించవచ్చని నిపుణులు ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నారు.

# హరియాణాలో 25 లక్షల ఓట్లు చోరీ

● లేదంటే మేమే గెలిచే వాళ్లం ● ఓట్ చోరీపై రాహుల్ గాంధీ మీడియా సమావేశం

● హైడ్రోజన్ బాంబు అంటు చెబుతున్న హెచ్ ఫైల్‌ను బయటపెట్టిన రాహుల్

పట్నా : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఓట్ల చోరీ జరగకుంటే, 2024 హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ గెలిచి ఉండేదని ఆయన వ్యాఖ్యానించారు. ఆ ఎన్నికల్లో నకిలీ, డూప్లికేట్, బల్క్ ఓటింగ్ జరగబట్టే బీజేపీ గెలిచిందని ఆరోపించారు. గతంలో ఓట్ల చోరీకి సంబంధించి హైడ్రోజన్ బాంబు లాంటి సమాచారం తమ వద్ద ఉందని రాహుల్ చెప్పారు. అయితే ఇప్పుడు హైడ్రోజన్ బాంబు లాంటి సమాచారంతో కూడిన డాక్యుమెంట్లను 'హెచ్' ఫైల్స్గా రాహుల్ అభివర్ణించారు. బీజేపీ ఓట్ల చోరీకి ఎన్నికల సంఘం సహకరిస్తోంది అనేందుకు 'హెచ్' ఫైల్స్ రుజువులుగా నిలుస్తాయని, అవి తమ చేతిలో ఉన్నాయన్నారు. 100 శాతం రుజువులతో తాను మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. బుధవారం దిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**"సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు బీజేపీతో చేతులు కలిపారు"**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)తో పాటు ఇద్దరు కేంద్ర ఎన్నికల కమిషనర్లు బీజేపీతో చేతులు కలిపి హరియాణాలో గెలిపించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ ఎన్నికల అధికారులు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పొత్తు పెట్టుకున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ను ఓడించేందుకు 'ఆపరేషన్ సర్కార్ చోరీ'ని నిర్వహించారని ఆయన మండిపడ్డారు. ఈ అంశాన్ని సీరియస్గా తీసుకోవాలని దేశంలోని జెన్-జీ యువతకు పిలుపునిచ్చారు. ఓట్లచోరీ ద్వారా జెన్-జీ నుంచి భవిష్యత్తును లాక్కుంటున్నారని ధ్వజమెత్తారు. ఇళ్లు లేని వాళ్లకు ఇంటి నంబరుగా జీరోను కేటాయిస్తామని దేశ ప్రజలకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అబద్ధాలు చెబుతున్నారని, ఆ ఇళ్ల పేరుతో ఏం జరుగుతోందో ఇప్పుడు అందరికీ తెలిసిపోయిందని రాహుల్ పేర్కొన్నారు. డూప్లికేట్ ఓట్లను ఎందుకు తొలగించడం లేదని ఈసీని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ వాటిని తొలగిస్తే ఎన్నికల్లో సరైన ఫలితం వస్తుందన్నారు.

**హరియాణాలో 25 లక్షల మంది ఫేక్ ఓటర్లే :** "2024 అసెంబ్లీ ఎన్నికల సమయానికి హరియాణాలో మొత్తం 2 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 25 లక్షల మంది ఫేక్ ఓటర్లే. ఒక బ్రెజీలియన్ మోడల్ ఫొటోతో ఓట్లను రిజిస్టర్ చేయించి, చాలా ఎన్నికల బూత్లలో ఓట్లు వేయించారు. ఈ లెక్కన ప్రతీ 8 మంది హరియాణా ఓటర్లలో ఒకరు నకిలీ ఓటర్లే. అంటే దాదాపు 12.5 శాతం మంది నకిలీ ఓటర్లు రాష్ట్రంలో ఉన్నారు. పోస్టల్ ఓట్లు, బూత్ ఓట్ల లెక్కల్లోనూ పెద్ద తేడాలు కనిపిస్తున్నాయి. దీనిపై మా పార్టీ దగ్గర స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. యావత్ హరియాణా రాష్ట్రంలో ఓట్ల చోరీ జరిగింది. అందుకే దానికి సంబంధించిన ఆధారాలకు హెచ్-ఫైల్స్ అనే పేరు పెట్టాం. ఒకే ఒక్క ఫొటోపై 223 ఓట్లను జారీ చేశారు. బ్రెజీలియన్ మోడల్ ఫొటోతో ఓ మహిళ 10 వేర్వేరు పోలింగ్ బూత్లలో 22 సార్లు ఓట్లు వేసింది. ఇంతకీ ఆమె ఎవరు ? ఆమె ఓట్లు వేసిన అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ 22వేల ఓట్ల తేడాతో ఓడిపోయింది. ఇలాంటి 25 లక్షల ఓట్లు హరియాణాలో ఉన్నాయి" అని రాహుల్ గాంధీ వివరించారు.

**జాతీయ స్థాయిలోనూ ఇలాగే జరిగి ఉండొచ్చు :** "హరియాణాలోని ఏదో ఒక్క అసెంబ్లీ నియోజకవర్గానికి ఈ ఓట్ల చోరీ ఉదంతం పరిమితం కాలేదని మాకు అనుమానం కలుగుతోంది. ఈ వ్యవహారం రాష్ట్రాల స్థాయిలో, జాతీయ స్థాయిలోనూ జరిగి ఉండొచ్చు. ఏదో అనుమానాస్పదంగా జరుగుతోందని హరియాణాలోని మా అభ్యర్థుల నుంచి 2024 అసెంబ్లీ ఎన్నికల టైంలో సమాచారం వచ్చింది. వాళ్లందరి అంచనాలు, అనుమానాలు నిజమని చివరకు తేలింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ మేం ఇలాంటి చేదు అనుభవాన్నే ఎదుర్కొన్నాం. అందుకే హరియాణాలో ఓట్లచోరీపై మేం పూర్తి ఫోకస్ పెట్టి యావత్ సమాచారాన్ని సేకరించాం. ఓట్లచోరీ వల్లే గెలవాల్సిన హరియాణాను మేం కోల్పోయాం" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**తే చిట్టా చూసి నమ్మలేకపోయా, షాక్కు గురయ్యా :** "అన్ని ఎగ్జిట్ పోల్స్ హరియాణాలో కాంగ్రెసే గెలుస్తుందని చెప్పాయి. కానీ ఆశ్చర్యకరంగా హరియాణా ఎన్నికల చరిత్రలో తొలిసారిగా వాస్తవ ఓట్ల సంఖ్యలో, పోస్టల్ ఓట్ల సంఖ్యలో తేడా వచ్చింది. మునుపెన్నడూ అలా జరగలేదు. అందుకే మేం ఓట్లచోరీ అంశంపై ఫోకస్ పెంచాం. దీనితో ముడిపడిన సమాచారాన్ని సేకరించి చూసి, నేను వెంటనే నమ్మలేకపోయాను. షాక్లో ఉండిపోయాను. మరిన్ని సార్లు ఆ సమాచారాన్ని క్రాస్ చెక్ చేయించాకే హెచ్-ఫైల్స్కు నిర్ధారణకు వచ్చాను. హరియాణాలో జరిగిన ఓట్లచోరీ గురించి నేను 100 శాతం ఆధారాలతో మాట్లాడుతున్నాను. దేశంలోని ప్రజాస్వామిక ప్రక్రియ ఏమైందో ఈసీ చెప్పాలి. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ను ఓడించేందుకే ఇదంతా చేశారు. 2024 హరియాణా అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్కు రెండు రోజుల ముందు




సీఎం నయాబ్ సైనీ చిరునవ్వులు చిందిస్తూ, ఈ ఎన్నికల్లో గెలవడానికి తమకొక 'వ్యవస్థ' ఉందని చెప్పారు. ఆ వ్యాఖ్యను అందరూ గుర్తు చేసుకోవాలి" అని రాహుల్ గాంధీ తెలిపారు.

**వెంటనే స్పందించిన ఈసీ :** ఈ సంచలన ఆరోపణలతో రాహుల్ గాంధీ మీడియా సమావేశం కొనసాగుతుండగానే ఎన్నికల సంఘం(ఈసీ) అధికార వర్గాలు స్పందించాయి. హరియాణాలో ఓటర్ల జాబితాలపై ఒక్క అప్పీల్ కూడా దాఖలు కాలేదని వారు స్పష్టం చేశారు. ఎన్నికల టైంలో పోలింగ్ బూత్లలో కాంగ్రెస్ ఏజెంట్లు ఏం చేస్తున్నారని ఈసీ అధికారులు ప్రశ్నించారు. ఎవరైనా వ్యక్తి ఇప్పటికే వేరొక చోట ఓట్లు వేసి ఉంటే అభ్యంతరం తెలపాల్సిన బాధ్యత కాంగ్రెస్ ఏజెంట్లపై ఉంటుందన్నారు. ఎవరైనా ఓటరు సమాచారంపై సందేహాలున్నా కాంగ్రెస్ ఏజెంట్లు అడగొచ్చని సూచించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని రాహుల్ గాంధీని ఈసీ కోరింది. దేశ పౌరసత్వాన్ని తనిఖీ చేస్తూనే డూప్లికేట్ ఓటర్లు, చనిపోయిన ఓటర్లు, వలస వెళ్లిపోయిన ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితాల నుంచి తొలగించడంలో తప్పేం ఉందని ఎన్నికల సంఘం ప్రశ్నించింది. ఈ ప్రక్రియను కూడా రాహుల్ గాంధీ వ్యతిరేకిస్తున్నారా అని నిలదీసింది.

# జమ్మూకశ్మీర్‌లో ఆపరేషన్ ఛత్రు

● ఉగ్రవాదులను చుట్టుముట్టిన భద్రతా దళాలు

● ఇరువర్గాల నడుమ మధ్య భారీగా ఎదురుకాల్పులు




జమ్ము: జమ్మూకశ్మీర్లో భద్రతా బలగాలు బుధవారం ఆపరేషన్ ఛత్రు ను చేపట్టాయి. కిష్తివాడ్ జిల్లాలో ముగ్గురు ఉగ్రవాదులు దాక్కున్నట్లు సమాచారం అందుకున్న భద్రతా బలగాలు ఉగ్రవాదులను చుట్టుముట్టాయి. దీంతో సైనికులకు, ఉగ్రవాదులకు మధ్య భారీగా ఎదురుకాల్పులు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. కిష్తివాడ్లోని ఛత్రు ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులు కొన్ని నెలలుగా నక్కి ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే సమాచారం అందుకున్న వెంటనే భారత సైన్యంలోని వైట్ నైట్ కార్ప్స్, కశ్మీర్ పోలీసుల సంయుక్త బృందాలు తెల్లవారుజామున సెర్చ్ ఆపరేషన్ను ప్రారంభించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఉగ్రవాదులను గుర్తించిన భద్రతా దళాలు వారిని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ


● అమెరికన్ల జేబులకు చిల్లు, భారీగా పెరిగిన ఇంటి ఖర్చులు

● వినియోగదారులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని తాజా సర్వేలో వెల్లడి



వాషింగ్టన్ : అమెరికాకు ఆదాయాన్ని తెచ్చేందుకు ట్రంప్ విధించిన టారిఫ్లు ఇప్పుడు ఆ దేశ ప్రజలకు శాపంగా మారాయి. టారిఫ్ల దెబ్బకు తమ జేబులకు చిల్లులు పడి, జీవన వ్యయం పెరిగిందని ఆ దేశ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సుంకాల ప్రభావం తమ కుటుంబ బడ్జెట్పై తీవ్రంగా పడిందని ఎక్కువ మంది అమెరికన్లు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ విధించిన టారిఫ్ల ప్రభావం అమెరికన్ల జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపించిందన్న అంశాలపై ఏబీసీ న్యూస్, వాషింగ్టన్ పోస్ట్, ఇప్సోస్ సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ట్రంప్ టారిఫ్ వల్ల అమెరికన్ల ఇంటి ఖర్చులు భారీగా పెరిగినట్లు ఈ సర్వే నివేదించింది. అమెరికాలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడంలో ఈ టారిఫ్లు విఫలమైనట్లు ప్రజలు అభిప్రాయపడుతున్నట్లు సర్వే పేర్కొంది. ట్రంప్ సర్కారు భారత్తో సహా పలు దేశాలపై అధిక టారిఫ్లను విధించింది. ఈ సుంకాల విధానం ధరల పెరుగుదలకు దారితీసి, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిందని 65 శాతం మంది అమెరికన్లు అభిప్రాయపడ్డారు. ఈ సర్వేలో రాజకీయ పార్టీలు కూడా పాల్గొన్నాయి. ఈ అధిక టారిఫ్ల ప్రభావం అమెరికా అంతటా కనిపిస్తోందని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు చెప్పడం గమనార్హం. డెమొక్రాట్లలో 89% మంది, స్వతంత్రుల్లో 73% శాతం మంది, రిపబ్లికన్లు 52% మంది సుంకాల వల్ల ప్రజలపై ఆర్థిక భారం పడిందని అభిప్రాయపడ్డారు. ఆశ్చర్యకరంగా ప్రజల కిరాణా బిల్లులు పెరిగాయని చెప్పిన పార్టీలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు చెందిన రిపబ్లికన్లు కూడా ఉండటం గమనార్హం. సర్వేలో వెల్లడైన కీలక అంశాలు సగటున పది మందిలో ఏడుగురు (సుమారు 70 శాతం) అమెరికన్లు గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం కిరాణా సామాగ్రిపై ఎక్కువ ఖర్చు చేస్తున్నామని చెప్పారు. సుమారు 60 శాతం మంది విద్యుత్, గ్యాస్ వంటి యుటిలిటీ బిల్లులు పెరిగాయని తెలిపారు. దాదాపు 40 శాతం మంది ఆరోగ్యం, ఇంటి అద్దె, ఇంధనం వంటి ఖర్చులు కూడా పెరిగాయని వెల్లడించారు. పురుషులతో పోలిస్తే మహిళలు చాలా విభాగాల్లో ఎక్కువ ఖర్చు భారాన్ని ఎదుర్కొంటున్నట్లు సర్వే నివేదిక చెబుతోంది. భారత్ నుంచి భారీగా తగ్గిన ఎగుమతులు అమెరికా తన అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అయిన భారత్పై 50 శాతం వరకు టారిఫ్లు విధించిన విషయం తెలిసిందే. అమెరికాలో ప్రజల ఇంటి ఖర్చుల పెరగడానికి భారత్పై విధించిన అధిక సుంకాలు కూడా ప్రధానం కారణంగా కనిపిస్తున్నాయి. అధిక సుంకాల వల్ల భారత్ నుంచి అమెరికాకు ఎగుమతులు మే 2025 నుంచి సెప్టెంబర్ 2025 మధ్యకాలంలో 37.5 శాతం పడిపోయాయినట్లు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) పేర్కొంది. ఎగుమతులు తగ్గడం వల్లే అమెరికాలో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అల్యూమినియం 37 శాతం, రాగి 25 శాతం, ఆటో విడిభాగాలు 12 శాతం, ఇనుము-ఉక్కు 8 శాతం .

# క్యూఎస్ ఆసియా ర్యాంకింగ్స్‌లో భారతీయ సంస్థలు



● సంఖ్య పెరగటంపై హర్షం వ్యక్తం చేసిన ప్రధాని!

● టాప్ 100లో నిలిచిన ఢిల్లీ, బెంగళూరు

లండన్ కేంద్రంగా పనిచేసే క్యూఎస్ సంస్థ తాజాగా విడుదల చేసిన ఆసియా-2026 విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్లో భారత్ మరోసారి ప్రతిష్టాత్మక స్థానం దక్కించుకుంది. దేశంలోని ఐదు ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ () ఢిల్లీ, మద్రాస్, బాంబే, కాన్పూర్, ఖరగ్పూర్ తో పాటు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ , బెంగళూరు ఢిల్లీ విశ్వవిద్యాలయాలు టాప్-100లో చోటు దక్కించుకున్నాయి. ఈ ఏడాది మొత్తం భారతదేశానికి చెందిన 7 విద్యాసంస్థలు టాప్-100లో, 20 సంస్థలు టాప్-200లో, అలాగే 66 సంస్థలు టాప్-500లో నిలిచాయి. హాంకాంగ్ విశ్వవిద్యాలయం ఆసియా ర్యాంకింగ్స్లో తొలి స్థానంలో నిలిచింది. భారతీయ సంస్థల్లో ఐఐటీ ఢిల్లీ 59వ స్థానంతో దేశంలో అత్యుత్తమ ర్యాంకును సాధించింది. ఇది 5 ఏళ్లగా వరుసగా ఈ స్థానంలోనే కొనసాగుతూ ఉంది. క్యూఎస్ నివేదిక ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే 36 భారతీయ సంస్థలు తమ ర్యాంకులను మెరుగుపర్చుకోగా, 16 యథాతథంగా ఉన్నాయి. అదే సమయంలో, మొత్తం 41 భారతీయ విశ్వవిద్యాలయాలు టాప్ 80వ శాతంలో చోటు దక్కించుకున్నాయి. ముఖ్యంగా 'స్టాఫ్ విత్ పీహెచ్డీ' విభాగంలో భారత్ ఆసియా వ్యాప్తంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందని క్యూఎస్ తెలిపింది. క్యూఎస్ ఆసియా ర్యాంకింగ్స్లో భారతీయ విశ్వవిద్యాలయాల సంఖ్య పెరగటంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. యువతకు నాణ్యమైన విద్యను అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఎక్స్లో పోస్టు చేశారు. ముఖ్యంగా పరిశోధన, ఆవిష్కరణలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని రాసుకొచ్చారు.

**అప్పుడు వరల్డ్ ర్యాంకింగ్స్లో కూడా!**

ఐఐటీ ఢిల్లీ గత రెండేళ్లు వరుసగా 197, 150వ స్థానంలో నిలిచింది. ఈసారి ర్యాంకింగ్స్లో 70స్థానాలు మెరుగుపరుచుకుని 123వ స్థానంలో ఉంది. ఉద్యోగ కల్పనలో (50వ స్థానం), సైటేషన్స్ (86వ ప్లేస్), సస్టైనబిలిటీ (172వ స్థానం), అకడమిక్ రెప్యుటేషన్ (142వ ప్లేస్)లో ఉంది. దీంతో ర్యాంకింగ్స్లో మెరుగుపడింది. అమెరికాకు చెందిన జార్జియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కలిసి ఐఐటీ ఢిల్లీ 123వ ర్యాంక్ను సంయుక్తంగా పంచుకుంది.

**తగ్గిన ఐఐటీ బాంబే ర్యాంకు :** క్యూఎస్ ర్యాంకింగ్స్ - 2025లో 118వ ర్యాంక్తో రాణించిన ఐఐటీ బాంబే ఈసారి కాస్త వెనుకపడింది. 129వ స్థానానికి పడిపోయింది. అయినప్పటికీ అది ప్రపంచంలో టాప్-130లో కొనసాగుతోంది. ఉద్యోగాల కల్పనలో 39వ స్థానంలో ఉంది. అమెరికాకు చెందిన 192, యూకేకి చెందిన 90, చైనాలోని 72సంస్థలు, భారత్ కు చెందిన 54ఉన్నత విద్యాసంస్థలు క్యూఎస్ ర్యాంకింగ్స్లో చోటు సంపాదించుకున్నాయి. క్యూఎస్ ర్యాంకింగ్స్లో భారత యూనివర్సిటీలు నాలుగో స్థానంలో నిలిచాయి. ర్యాంకింగ్స్ చోటు దక్కించుకున్న 8 కొత్త యూనివర్సిటీలు దేశంలోని 11 ప్రభుత్వ, ఆరు ప్రైవేట్ యూనివర్సిటీలు ఈ ఏడాది తమ స్థానాలను మెరుగుపరుచుకున్నాయి. ఐఐటీ మద్రాస్ 47 స్థానాలు మెరుగుపరుచుకుని మొదటిసారిగా టాప్ 200లోకి ప్రవేశించింది. ప్రస్తుతం 180వ స్థానంలో నిలిచింది. షూలిని యూనివర్సిటీ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ (503వ స్థానం), చండీగఢ్ యూనివర్సిటీ (575వ స్థానం), బిర్లా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ 668వ స్థానంలో ఉంది. ఈసారి క్యూఎస్ ర్యాంకింగ్స్ జాబితాలో ఎనిమిది భారతీయ విద్యాసంస్థలు కొత్తగా ప్రవేశించాయి.

# ఫిలిప్పీన్స్‌లో కల్మెగి తుఫాను బీభత్సం

● ఇళ్ల పైకి చేరి రక్షించాలంటూ వేడుకుంటున్న జనం

● 85 మంది మృతి



ఫిలిప్పీన్స్: ఫిలిప్పీన్స్లో కల్మెగి తుఫాను బీభత్సం సృష్టించింది. సెబు, ఈస్టర్న్ సమర్, సదరన్ లేయ్టే, బోహూల్, సగే, గుయిమరస్, పలవాన్ ప్రాంతాలపై ఈ తుఫాను తీవ్ర ప్రభావం చూపింది. సుమారు 40 మందికి పైగా చనిపోయినట్లు అధికారులు తెలిపారు. సెబు ప్రావిన్స్లో ప్రభావం అధికంగా ఉందన్నారు. భారీ వరదల కారణంగా జనం ఇళ్లపైకి చేరి.. రక్షించాలంటూ అధికారులను వేడుకుంటున్నారు. వరదల కారణంగా రోడ్లపైకి చెత్తాచెదారం భారీగా చేరడంతో ముందుకు కదలడానికి వీల్లేని పరిస్థితులున్నాయని అధికారులు అంటున్నారు. వరద ఉధృతి తగ్గేదాకా రెస్క్యూ ఆపరేషన్లు అసాధ్యమంటున్నారు. వరద నీళ్లలో కార్లు, కంటైనర్లు తేలియాడుతున్నాయి. భారీ ఈదురు గాలులతో వందలాదిగా ఇళ్లపై కప్పులు లేచిపోయాయని స్థానికులు తెలిపారు. మరోవైపు.. సహాయక చర్యల కోసం వెళ్లిన ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది చనిపోయినట్లు తెలిపారు. 186 డొమెస్టిక్ విమాన సర్వీసులను రద్దు చేసిన అధికారులు.

కల్మెగి నేపథ్యంలో ప్రభుత్వం ముందు జాగ్రత్తగా సుమారు 4 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. సముద్రంలో అలలు భారీగా ఎగిసిపడుతుండడంతో.. బోట్లు, ఫెర్రీలను నిలిపివేసింది. దీంతో.. ఐల్యాండ్స్ మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో 3 వేల 500 మంది ప్రయాణికులు పోర్టుల్లో ఎక్కడివారు అక్కడే నిలిచిపోయారు. దాదాపు 186 డొమెస్టిక్ రద్దు చేశారు.

# దేశ అధ్యక్షురాలికి లైంగిక వేధింపులు

మెక్సికోలో నడి రోడ్డుపై అమానుష సంఘటన



మెక్సికోలో అమానుష సంఘటన చోటుచేసుకుంది. ఆ దేశ అధ్యక్షురాలికే నడిరోడ్డుపై లైంగిక వేధింపులు ఎదురయ్యాయి. ఇంతకీ అసలేం జరిగిందో తెలియాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. ఇక వివరాల్లోకి వెళ్తే.. మెక్సిసో అధ్యక్షురాలు క్లాడియా షీన్బామ్ మంగళవారం ఓ బహిరంగ కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడ ప్రజలతో మాట్లాడుతోంది. ఈ క్రమంలోనే వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి ఆమెపై చేయి వేస్తూ ముద్దు పెట్టుకోబోయాడు. అలాగే ఆమె ఛాతీ భాగాన్ని ముట్టుకోబోయాడు. దీంతో వెంటనే అధ్యక్షురాలి భద్రతా సిబ్బంది అతడిని పక్కకు నెట్టి అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు దీనిపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# భారత సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగొద్దు'


రాహుల్ గాంధీకి రాజ్‌నాథ్‌సింగ్ కౌంటర్




న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ విరుచుకుపడ్డారు. భారత సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగొద్దని విమర్శించారు. సైనికులకు ఒకే మతం ఉందని, అదే సైన్య ధర్మమని అన్నారు. దేశం సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా, సైనికులు ధైర్యం, శౌర్యం ప్రదర్శించి భారత్ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని తెలిపారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భారత సైన్యం అగ్రవర్ణాల గుప్పిట్లో ఉందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు రాజ్ నాథ్ కౌంటర్ ఇచ్చారు."దేశంలో రిజర్వేషన్ ఉండాలి. బీజేపీ కూడా రిజర్వేషన్లకు మద్దతు ఇస్తుంది. పేదలకు రిజర్వేషన్లు ఇచ్చాం. కానీ మన సైనిక సైనికులకు ఒకే మతం ఉంది. ఆ మతం సైన్య ధర్మం. ఇది తప్ప వేరే మతం లేదు. మన సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగకండి. కుల, మత రాజకీయాలు దేశానికి చాలా హాని కలిగించాయి. సమాజంలోని అన్ని వర్గాలను అండగా ఉండాలనేది మా ఆలోచన. కులం, తెగ లేదా మతం ఆధారంగా వివక్ష చూపడం మాకు ఇష్టం లేదు.



గడియారాన్ని చూడకండి
అది చేసేది చేయండి.
ముందుకు సాగండి."
- సామ్ లెవెన్సన్



"వెయ్యి మైళ్ల ప్రయాణం ఒకే
అడుగుతో
ప్రారంభమవుతుంది."
- లావో ట్జు



"మన వెనుక ఉన్నది మరియు
మన ముందు ఉన్నది మనలో
ఉన్నదానితో పోలిస్తే చాలా చిన్న
విషయాలు."
- రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

# మంగళగిరిలో గోల్డ్ హబ్


● స్వర్ణకారుల జీవితాల్లో కొత్త వెలుగులు ● స్వర్ణాభరణాల తయారీ కేంద్రంగా మంగళగిరి ● మంత్రి నారా లోకేశ్ చొరవతో కార్మికులనూ భాగస్వామ్యులను చేసే లక్ష్యం ● లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ ఫౌండేషన్‌గా ఏర్పాటు



మంగళగిరి : మంగళగిరి అంటే గుర్తొచ్చేది చేనేత రంగం. ఐతే ఇక్కడ చేనేత వస్త్రాలతో పాటు బంగారు ఆభరణాల తయారీ సైతం ఊపందుకుంటోంది ఇప్పుడు. స్వర్ణకారులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా గోల్ట్ క్లస్టర్ ప్రారంభించడానికి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. అందులో భాగంగానే తాత్కాలికంగా రూ.10 కోట్ల వ్యయంతో ఓ భవనంలో గోల్డ్ క్లస్టర్ ఏర్పాటు చేసింది.అక్కడ అధునాతన యంత్రాల వినియోగంపై స్వర్ణకారులకు శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టారు. శాశ్వతంగా గోల్డ్ క్లస్టర్ ఏర్పాటు కోసం భూ సమీకరణ చేయాలని నిర్ణయించారు. దీని కోసం అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళగిరి స్వర్ణాభరణాల తయారీ కేంద్రంగా మార్చేందుకు తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై ఇదీసంగతి ప్రత్యేక కథనం.అత్యాధునిక యంత్రాలతో డిజైన్లు: గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం. ఏపీలో ఎంతో వేగంగా రూపు మారుతున్న ప్రాంతం ఇది. ఇక్కడ చేనేత కార్మికుల తర్వాత స్వర్ణకారులు ఎక్కువ సంఖ్యలో కనిపిస్తారు. దాదాపు 15,000 వేల మంది కార్మికులు బంగారు ఆభరణాల తయారీ, ఇతరత్రా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఐతే, కార్పోరేట్ సంస్థలు స్వర్ణాభరణాల విక్రయాల రంగంలోకి అడుగు పెట్టడం, అత్యాధునిక యంత్రాలతో ఆధునిక డిజైన్లతో నగలను మార్కెట్లోకి తేవడం ప్రారంభించాయి.మంత్రి లోకేశ్ చొరవతో: దీంతో చిన్నతరహా స్వర్ణకారులు ఆ పోటీని తట్టుకోలేకపోతున్నారు. అలాంటి వారికి నైపుణ్య శిక్షణ ఇచ్చి కొత్త యంత్రాలపై ఆభరణాలు తయారు చేసేలా తర్ఫీదు ఇస్తే ఈ రంగంలో నిలదొక్కుకోగలుగుతారు. అందులో భాగంగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి లోకేశ్ చొరవ తీసుకుని గోల్డ్ క్లస్టర్ ఏర్పాటు కోసం చొరవ చూపారు. కార్మికులనూ ఇందులో భాగస్వామ్యులను చేసే లక్ష్యంతో లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు.విడతల వారీగా శిక్షణ: కూటమి ప్రభుత్వం మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుకు ఇటీవల ఆమోదం తెలిపింది. రూ.10 కోట్ల రూపాయలతో ప్రారంభించే ఈ క్లస్టర్కి కేంద్రం 80%, రాష్ట్రం 15%, మిగిలిన 5% లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ ఫౌండేషన్ తరఫున మంత్రి లోకేశ్ ఖర్చు చేస్తున్నారు. ఇందుకోసం బంగారు ఆభరణాలు తయారు చేసే ఆధునిక యంత్రాలు కొనుగోలు చేశారు. వీటి వినియోగంపై స్వర్ణకారులకు విడతల వారీగా ట్రైనింగ్ ఇవ్వనున్నారు.ఒక్కో బ్యాచ్లో 100 మంది స్వర్ణకారులకు ఆభరణాల తయారీపై నిపుణులతో తర్ఫీదు ఇస్తారు. గోల్డ్ క్లస్టర్ ఏర్పాటు ద్వారా స్వర్ణకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుంది. ఉత్పత్తి ఖర్చులు తగ్గడంతోపాటు ఆభరణాల్లో నాణ్యత పెరుగుతుంది. నూతన డిజైన్లతో జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లోని పోటీని తట్టుకుంటారు. దాంతోపాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుతో తమ జీవితాలలో నిజంగానే కాంతులు వస్తాయని స్వర్ణకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.సంతోషం వ్యక్తం చేస్తున్న స్థానికులు: గౌతమబుద్ధ రోడ్డులో ఏర్పాటు చేసిన గోల్డ్ క్లస్టర్లో ఆభరణాల తయారీ కోసం దాదాపు 120 రకాల యంత్రాలు తీసుకొచ్చారు. గాజులు, ఉంగరాలు, గొలుసులు, గోల్డ్ బాల్స్ ఇలా 8 రకాలపై శిక్షణ ఇస్తారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు సొంతంగా దుకాణం నిర్వహించుకోవడం లేదా ఇతర జ్యువెల్లరీ షాపుల్లో ఉపాధి పొందవచ్చు. తద్వారా నెలకు సుమారు 30,000 వేల వరకూ సంపాదించే అవకాశం ఉంది. సాధారణంగా ఈ తరహా క్లస్టర్లు ప్రారంభించాలంటే కనీసం మూడేళ్లు పడుతుంది. కానీ, మంత్రి నారా లోకేశ్ చొరవతో కేవలం 15 నెలల్లోనే అన్ని అనుమతులు వచ్చి ప్రారంభానికి సిద్ధమవుతోంది. తక్కువ వ్యవధిలోనే గోల్డ్ క్లస్టర్ కార్యరూపం దాల్చటంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.కేంద్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటమూ గోల్డ్ క్లస్టర్ల ఏర్పాటుకు కలిసొచ్చే అంశం. అనుమతులు రావటంతో పాటు నిధుల కేటాయింపు ప్రక్రియ వేగంగా జరిగింది. త్వరలోనే మంగళగిరి మండలం ఆత్మకూరు వద్ద ప్రభుత్వం గోల్డ్ హబ్ ప్రారంభించనుంది. దీని కోసం భూ సమీకరణ ప్రక్రియ మొదలు పెట్టారు. ఈలోగా మంగళగిరి నియోజకవర్గంలోని స్వర్ణకారులకు ఆభరణాలకు సంబంధించిన ఆకృతులపై శిక్షణ పూర్తి చేయనున్నారు.ఇక్కడ ట్రైనింగ్ తీసుకున్న వారికి గోల్డ్ హబ్లో దుకాణాలు కేటాయిస్తారు. ఇందులో స్వర్ణకారులు తయారు చేసే ఆభరణాలకు బ్రాండింగ్, మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా సర్కారు చొరవ చూపనుంది. చేనేత కార్మికుల కోసం టాటా సంస్థతో మార్కెటింగ్ సౌకర్యం కల్పించారు. అలాగే, మంగళగిరి స్వర్ణకారులు తయారు చేసే ఆభరణాలకు కూడా ఇదే విధానం అమలు చేయాలని భావిస్తున్నారు. ఇది స్థానిక స్వర్ణకారుల జీవితాల్లో మార్పులు తెస్తుందని మంగళగిరి వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గోల్డ్ హబ్గా ఏర్పాటు: మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో భూములు సేకరించి గోల్డ్ హబ్ ఏర్పాటు చేయనున్నారు. గోల్డ్ హబ్ కోసం రాజధాని అమరావతి తరహాలో భూసమీకరణ ద్వారా 78 ఎకరాల భూములు తీసుకోవాలని గవర్నమెంట్ నిర్ణయించింది. ఈ ప్రక్రియను పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ చేపట్టనుంది. మంగళగిరి గోల్డ్ క్లస్టర్ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ 2025 పేరిట మార్గదర్శకాలు రూపొందించారు. భూసమీకరణ విధానంలో పేర్కొన్న మేరకు యజమానులకు తిరిగి ప్లాట్లు కేటాయిస్తారు. ఈ హబ్లో జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్కు, బంగారు, వజ్రాభరణాల తయారీ, మార్కెటింగ్, స్వర్ణకారులకు నైపుణ్య శిక్షణ కేంద్రం ఉండనున్నాయి. వినియోగదారుల్ని ఆకట్టుకునే ఆకృతులతో వివిధ ఆభరణాల తయారీకి గోల్డ్ హబ్ కేంద్రంగా మారనుంది. ఇక్కడి మార్కెట్ విస్తృతం కావడంతో స్వర్ణకారులకు ఉపాధితోపాటు మెరుగైన ఆదాయం లభించే అవకాశం ఉంది."ఇక్కడ ఇందులో ముందుగా మూడు దశలు ఉంటాయి. రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీలో దీన్ని ఆమోదించిన తర్వాత కేంద్రప్రభుత్వానికి పంపించాం. అందులో ఎంఎస్ఎంఈ కార్పొరేషన్కు సంబంధించి ప్రాజెక్టు అప్రూవల్ కమిటీ వారు కూడా పరిశీలించిన అనంతరం ఇది ఆమోదం పొందింది. దీనికోసం భూ సమీకరణ ప్రక్రియ మొదలు పెట్టారు. ఈలోగా మంగళగిరి నియోజకవర్గంలోని స్వర్ణకారులకు ఆభరణాలకు సంబంధించిన ఆకృతులపై శిక్షణ పూర్తి చేయనున్నాం" అనిల్ చక్రవర్తి, ఆడిటర్, మంగళగిరి ఉపాధి అవకాశాలు మెండు: మంగళగిరిలో స్వర్ణాభరణాల మార్కెట్ విస్తరించే కొద్దీ ప్రత్యక్షంగా, పరోక్షంగా పలువురికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఇంటిగ్రేటెడ్ రిటైల్ జోన్ తరహాలో అభివృద్ధి చేయటం ద్వారా స్వర్ణకారులతో పాటు స్థానికులకూ లబ్ధి చేకూరుతుంది. ఫలితంగా అభివృద్ధి ఫలాలు అందరికీ దక్కుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.అయితే మంత్రి లోకేశ్ మంగళగిరిలో జరిగే అభివృద్ధి పనులపై సమీక్షించే సమయంలో గోల్డ్ హబ్ అంశం ప్రత్యేకంగా ప్రస్తావించి పురోగతి తెలుసుకుంటున్నారు. ఫలితంగా చేనేతలకు సంబంధించిన నిర్ణయాలు నేతన్నలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అదే తరహాలో మంగళగిరిలో గోల్డ్ హబ్ ఏర్పాటు స్వర్ణకారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపనుంది.

## రాష్ట్ర భవిష్యత్తుకు తలమానికంగా భాగస్వామ్య సదస్సు

● ఏయూలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన ఇన్ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి
● 9.8 లక్షల కోట్ల పెట్టుబడులు రాకతో పాటు, 2.7 లక్షల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడి




సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : ఈ నెల 14, 15వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా జరగనున్న ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు రాష్ట్ర భవిష్యత్తుకు తలమానికం కానుందని, ఈ మహా కార్యాన్ని దిగ్విజయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవిరళ కృషి చేస్తోందని జిల్లా ఇన్ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి, ఇతర కేబినెట్ మంత్రులు పలు దేశాల్లో పర్యటించి పారిశ్రామిక వేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించారని గుర్తు చేశారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో మీడియాతో పలు అంశాలపై మాట్లాడారు. ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సును దిగ్విజయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. సుమారు 40 పైచిలుకు దేశాల నుంచి వందల సంఖ్యలో అతిథులు, వివిధ కంపెనీల ప్రతినిధులు విచ్చేస్తున్నారని తెలిపారు. సదస్సు నిర్వహించటం ద్వారా రాష్ట్రానికి రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి స్వామి పేర్కొన్నారు. తద్వారా 7.5 లక్షల మంది యువతకు ఉద్యోగావకాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా ఇప్పటికే 10 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రక్రియలను పూర్తి చేశామని చెప్పారు. దేశ, విదేశాల నుంచి వచ్చే పారిశ్రామిక వేత్తలు, రాజకీయ, అధికార ప్రముఖుల సమక్షంలో 410 ఒప్పందాలు



జరుగుతాయని, 2.7 లక్షల కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టులు శంకుస్థాపనలు కూడా జరుగుతాయని మంత్రి వివరించారు. విశాఖపట్టణాన్ని పూర్తిస్థాయి ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి ఉద్ఘాటించారు. ఏయూలో జరుగుతున్న ఏర్పాట్లు, వేదికలు, ఇతర అంశాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంత్రికి, ఇతర ప్రజా ప్రతినిధులకు మ్యాప్ సహాయంతో వివరించారు. పర్యటనలో మంత్రితో పాటు ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జిల్లా కలెక్టర్, సీఐఐ ప్రతినిధి మౌళి, ఇతర అధికారులు ఉన్నారు.

## అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు

● అవసరమైన చోట ప్రైవేట్ భూముల సేకరణ
● ప్రైవేటు భాగస్వామ్యంతో 53 పార్కులు
● మౌలిక వసతుల కల్పనకు హడ్కో రుణం



అమరావతి: రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో దశల వారీగా ఎంఎస్ఎంఈ పార్కులు/ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో 56 పార్కులను అభివృద్ధి చేస్తోంది. మిగిలిన వాటి అభివృద్ధికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి ఏపీఐఐసీకి అప్పగించాలని ప్రభుత్వం ఆదేశించింది. అవసరమైన చోట ప్రైవేటు భూములనూ సేకరించాలని కలెక్టర్లను కోరింది.మొత్తం 175 పార్కుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో 122, ప్రైవేటు భాగస్వామ్యంతో 53 పార్కులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పనకు అవసరం అయిన నిధులను రుణంగా తీసుకునేందుకు ఏపీఐఐసీకి ప్రభుత్వం అనుమతించింది.మూడు నియోజక వర్గాల్లో: మొదటి దశలో 56 పార్కులను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. ఇందులో 11 పార్కులను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. 39 పార్కులకు ఆయన శంకుస్థాపన చేశారు. మూడు నియోజకవర్గాల్లో ఇప్పటికే ఎంఎస్ఎంఈలకు ప్రత్యేక పార్కులు ఉన్నాయి. మూడు చోట్ల మౌలిక సదుపాయాలను కల్పించింది. మిగిలిన పార్కుల అభివృద్ధికి అవసరమైన భూములను సేకరించడంతో పాటు ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసే పార్కులకు ప్రోత్సాహకాలు అందిస్తుంది.రెండు దశల్లో 119 పార్కులు: మిగిలిన 119 పార్కులను రెండు దశల్లో అభివృద్ధి చేస్తారు. వీటిలో 102 పార్కులకు అవసరమైన భూములకు సంబంధించి వివిధ జిల్లాల కలెక్టర్ల నుంచి ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి అందాయి. 66 చోట్ల మాత్రమే భూములు ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు అనువైనవిగా ఉన్నట్లు పరిశ్రమల శాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ పార్కులకు సంబంధించి పూర్తిగా ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్న, 25 పార్కులను రెండో దశలో పూర్తి చేస్తారు.సాధ్యమైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేసి, మూడో దశలో పార్కులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.ప్రైవేటు పార్కుల విధానం కింద మూడు పార్కులను అభివృద్ధి చేసేందుకు అధికారులు అనుమతించారు. మిగతా 14 పార్కుల కోసం భూములను గుర్తించాల్సి ఉంది.మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత ఏపీఐఐసీకి: పార్కుల ఏర్పాటుకు అవసరమైన భూములు సేకరించడంతో పాటు వాటిలో మౌలిక సదుపాయాలను బాధ్యతను ఏపీఐఐసీకి అందిస్తోంది. ఎంఎస్ఎంఈ, పారిశ్రామిక పార్కుల్లో మౌలిక సదుపాయాల కల్పన, భూసేకరణ కోసం హడ్కో నుంచి రూ.5 వేల కోట్ల రుణం తీసుకునేందుకు ఏపీఐఐసీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రుణాన్ని అందించేందుకు హడ్కో కూడా అంగీకరించింది.

**ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు**

స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించింది. వీటికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించింది. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈ మధ్య కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు పారిశ్రామిక పార్కులను సీఎం చంద్రబాబు వర్చువల్గా నెల్లూరులో ప్రారంభించిన విషయం తెలిసిందే.

## వైసీపీలో ముసలం ఖాయం?

● తేల్చుకోవాల్సింది ఎమ్మెల్యేలు ● శీతాకాల సమావేశాలకు వస్తారా? లేదా? వారిష్టం ● ఈసారి అసెంబ్లీకి రాకుండే వేటు పడే అవకాశం ● స్పీకర్ అయ్యన్నపాత్రుడు క్లారిటీ..



అమరావతి: ఏపీలో శీతాకాలం అసెంబ్లీ సమావేశాలు దగ్గర పడుతున్నాయా? ఈసారి వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వస్తారా? లేకుంటే వేటు ఎదుర్కొంటారా? స్పీకర్ అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలతో ఆ ఎమ్మెల్యేల్లో కలవరం మొదలైందా? స్పీకర్ వ్యాఖ్యలు వెనుక అసలు ఉద్దేశం ఏంటి? ఈసారి అసెంబ్లీకి రాకుండే వేటు ఖాయమా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.

**వైసీపీ ఎమ్మెల్యేలపై వేటు ఖాయమా?**

వైసీపీలోని 10 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు రాని వైసీపీ ఎమ్మెల్యేలపై చర్యలకు సిద్దమవుతున్నారు స్పీకర్. రాజ్యాంగబద్ధంగా తీసుకునే చర్యలపై పరిశీలన చేస్తున్నామన్నారు. మాజీ సీఎం జగన్ తప్ప, ఆ పార్టీకి చెందిన మిగతా 10 మంది ఎమ్మెల్యేలు ఏడాదిన్నరగా జీతాలు తీసుకొంటున్నారని వ్యాఖ్యానించారు.ఒక ఉద్యోగి ఆఫీసుకు రాకుంటే సస్పెండ్ చేస్తున్నామని, మరి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుంటే తొలగించవద్దా? అంటూ ప్రశ్నించారు. ఈ లెక్కన వచ్చే సమావేశంలో వైసీపీ ఎమ్మెల్యేలపై స్పీకర్ ఏదో ఒక నిర్ణయం తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అసెంబ్లీకి వెళ్లి లైవ్లో కనిపించాలని వైసీపీ ఎమ్మెల్యేలు తహతహలాడుతున్నారు.

**స్పీకర్ అయ్యన్న వ్యాఖ్యల వెనుక**

అలాగని పార్టీ అధినేత నిర్ణయాన్ని ధిక్కరించలేదు. ఈ నేపథ్యంలో జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? అసెంబ్లీకి వెళ్లమని పార్టీ ఎమ్మెల్యేలకు చెబుతారా? వద్దంటారా? ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లాలని భావిస్తున్నట్లు వైసీపీ నుంచి చిన్నపాటి ఫీలర్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారి పరిస్థితి ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్నచందంగా మారింది.స్పీకర్ వ్యాఖ్యల వ్యవహారం వైసీపీలో ముసలం మొదలవ్వడం ఖాయమని అనేవాళ్లు లేకపోలేదు. గెలిచిన ఎమ్మెల్యేలు కనీసం నియోజకవర్గం సమస్యలను చెప్పుకోవడానికి లేకుండా పోయిందని లోలోపల మదన పడుతున్నారు. ఈ లెక్కన స్పీకర్ వ్యాఖ్యలు ఆ పార్టీ నేతల్లో కలకలం రేపుతున్నాయి. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల నాటికి వైసీపీ అధినేత ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. ఎమ్మెల్యేల మాట ఏమోగానీ, అంతిమంగా నిర్ణయం తీసుకోవాల్సింది జగన్ మాత్రమే.

## ఉద్యోగాలు, పరిశోధనలకు విజ్ఞాన్ పెద్దపీట

● విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ నాగభూషణ్ వెల్లడి ● విజ్ఞాన్స్ వీశాట్ నోటిఫికేషన్ విడుదల
● ప్రతిభావంతులకు స్కాలర్‌షిప్‌లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : యువతకు అత్యున్నత ఉద్యోగాలు కల్పించడం, వారిని గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయడం, పరిశోధనలకు పెద్దపీట వేయడంలాంటి సమున్నత లక్ష్యాలతో తాము ముందుకెళుతున్నామని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. విజ్ఞాన్ యూనివర్సిటీ 2026-27 సంవత్సరానికి సంబంధించి బీటెక్, బీఫార్మసీ, బీబీఏ, బీసీఏ, బీఎస్సీ, బీఏ ఎల్ఎల్బీ (హానర్స్), బీబీఏ ఎల్ఎల్బీ (హానర్స్), బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్, ఫార్మ్-డీ అడ్మిషన్ల వీశాట్ - 2026-27 నోటిఫికేషన్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తాము దేశవ్యాప్తంగా చేపట్టనున్న వీశాట్ ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా స్కాలర్‌షిప్‌లు పొందే అవకాశం కలదన్నారు.

**మార్చి 1 నుంచి నుంచి ఏప్రిల్ 15 వరకు ప్రవేశ పరీక్ష**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ వీశాట్ దరఖాస్తులు గుంటూరు, విజయవాడ, హైదరాబాదు, విశాఖపట్టణం, ఏలూరు, రాజమండ్రిలలోని అన్ని విజ్ఞాన్ సంస్థలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని చెప్పారు. విద్యార్థులు యూనివర్సిటీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. వీటిని పూర్తిగా ప్రతిభ ఆధారంగా భర్తీ చేస్తామని తెలిపారు. వీశాట్ పరీక్ష రాసిన వారికి బీటెక్ సీట్ల కేటాయింపులో తొలి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ దిరిశాల విజయరాము మాట్లాడుతూ తమ యూనివర్సిటీ బీటెక్ కోర్సుతోపాటుగా ఆసక్తి ఉన్న విద్యార్థులకు సమాంతరంగా సివిల్స్ కోచింగ్ కూడా ఇస్తోందని తెలిపారు. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన కోచింగ్‌ను కూడా తమ యూనివర్సిటీ ఇస్తున్నదని చెప్పారు.

**రూ.48 కోట్లకు పైగా విలువైన ఫీజు రాయితీ**

ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడంలో తమ యూనివర్సిటీ ఎప్పుడూ ముందుంటుందని డైరెక్టర్ అడ్మిషన్స్ ఏ. గౌరిశంకర్ రావు తెలిపారు. గతేడాది ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం అన్ని కోర్సుల్లో రూ.48 కోట్లకు పైగా స్కాలర్‌షిప్స్ ఇచ్చామన్నారు. వీటితోపాటు సామాజిక బాధ్యతగా భావించి తమ యూనివర్సిటీలో అడ్మిషన్లు పొందే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికీ గత ఏడాది నుంచి 25 శాతం నుంచి 100 శాతం వరకు ఫీజు రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు.

## లడ్డూ ప్రసాదంలో నాణ్యత పెంచాం


**తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు**



హైదరాబాద్: తిరుమల దేవదేవుడి పవిత్రతను పెంచాలనేది బోర్డు నిర్ణయమని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. ఛైర్మన్గా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా హైదరాబాద్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తాం.."గతంతో పోలిస్తే తిరుమల అన్నప్రసాదాల్లో మార్పులు వచ్చాయి. భక్తులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన పదార్థాలతో రుచికరమైన భోజనం అందిస్తున్నాం. తిరుమలలో రోజూ 1.5లక్షల నుంచి 2లక్షల మంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. లడ్డూ ప్రసాదంలో కూడా చాలా మార్పులు వచ్చాయి. ప్రసాదాలు పది రోజులైనా నిల్వ ఉంటున్నాయని భక్తులు చెబుతున్నారు. తిరుపతి స్థానికులకు నెలకోసారి తొలి మంగళవారం 3వేల మందికి దర్శనం కల్పిస్తున్నాం. తిరుమలలోని కాటేజ్లకు గతంలో సొంత పేర్లు పెట్టుకున్నారు. వాటిని తొలగించి దేవుడి పేర్లు పెట్టాలని నిర్ణయించాం. మొదటి బోర్డు మీటింగ్లోనే అన్యమతస్థులను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నాం.. కొందరిని తొలగించాం. ఏఐ సాంకేతికత సాయంతో 2గంటల్లోనే భక్తులకు దర్శనం ఏర్పాటు చేయాలని అనుకున్నాం.. కానీ, ఒక వర్గం ఏఐపై వ్యతిరేకత వ్యక్తం చేసింది. నూతన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆధ్వర్యంలో మళ్లీ ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తున్నాం. . కొండని ఆనుకొనివున్న స్థలంలో ముంతాజ్ హోటల్కి గత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వాటన్నింటినీ క్రమబద్ధీకరిస్తున్నాం. బ్రేక్ దర్శనాలు మొన్నటి వరకు 10.30కి ఉండేవి.. ఇప్పుడు వాటిని తిరిగి తెల్లవారుజాముకి మార్చాం.కరీంనగర్, దుబ్బాకలో శ్రీవారి ఆలయాల నిర్మాణం. తిరుపతి ఎయిర్పోర్టుకు శ్రీవెంకటేశ్వర ఎయిర్ పోర్ట్ అని నామకరణం చేయాలని కోరుతున్నాం. తిరుపతి ఎయిర్ పోర్ట్ అంటే వెంకటేశ్వర స్వామి ఆలయం గుర్తు వచ్చేలా తీర్చిదిద్దుతాం. తిరుమలపై అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. రూ.30 కోట్లతో కరీంనగర్లో, రూ.4.5 కోట్లతో దుబ్బాకలో శ్రీవారి ఆలయాలు నిర్మించనున్నాం" అని బీఆర్ నాయుడు తెలిపారు.

## నారా భువనేశ్వరికి పురస్కారాలు..

**తెలుగు ప్రజలందరికీ గర్వకారణం : నందమూరి బాలకృష్ణ**



అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి లండన్లో రెండు అంతర్జాతీయ పురస్కారాలను అందుకోవడంపై ఆమె సోదరుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. భువనేశ్వరికి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు."లండన్లోని మే ఫెయిర్ హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో రెండు విశిష్ట పురస్కారాలను నారా భువనేశ్వరి అందుకోవడం మా కుటుంబానికి, తెలుగు ప్రజలందరికీ గర్వకారణం. సమాజసేవలో చూపిన దృఢమైన నిబద్ధత, నైతిక విలువలతో కూడిన నాయకత్వానికి గుర్తింపుగా ఆమెకు 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్-2025', హెరిటేజ్ ఫుడ్స్కు గోల్డెన్ పీకాక్ అవార్డులు లభించాయి. భువనేశ్వరి దూరదృష్టి, కృషి, నిజాయతీ, ప్రజల పట్ల ఉన్న సేవాభావానికి అంతర్జాతీయ స్థాయిలో లభించిన గొప్ప గౌరవం ఈ పురస్కారాలు. ఆమె విలువలు, సేవా స్ఫూర్తి మనందరికీ ఆదర్శం" అని బాలకృష్ణ పేర్కొన్నారు.

## పరకామణి చోరీ ఆస్తుల వివరాలు తెలిస్తే ఇవ్వండి

**సీఐడీ డీజీ రవిశంకర్**

● ఆస్తుల వివరాలు తెలిస్తే 94407 00921కి తెలపాలని వెల్లడి ● మీ వ్యక్తిగత వివరాలని గోప్యంగా ఉంచుతామని స్పష్టం
● డిసెంబర్ 2 లోగా హైకోర్టుకు నివేదిక ఇస్తామని వెల్లడి




తిరుమల : తిరుమల పరకామణి చోరీ కేసుపై డిసెంబర్ 2లోగా హైకోర్టుకు నివేదిస్తామని సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు. ఎవరికైనా పరకామణి ఆస్తుల వివరాలు తెలిస్తే ఇవ్వాలని ఫోన్ నంబర్, ఈమెయిల్ను ఇచ్చారు. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. పరకామణి చోరీ కేసు దర్యాప్తునకు టీటీడీ అన్ని విధాలా సహకరిస్తోందని వెల్లడించారు.కేసుకు సంబంధించి దర్యాప్తు చేసే అధికారం సీఐడీ అధికారలకు మాత్రమే ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సమాచారాన్ని తెలిపేందుకు పరకామణి ఆస్తుల వివరాలు తెలపాల్సిన నంబర్ 94407 00921 కు ఫోన్ చేయాలని రవిశంకర్ సూచించారు. అంతేకాకుండా దీనికితోడు మెయిల్ ఐడీకి కూడా పంపించవచ్చని వివరించారు.ముగిసిన పరిశీలన: తిరుమల పరకామణి చోరీ కేసులో సీఐడీ అధికారులు పరిశీలన ముగిసింది. హైకోర్టు ఆదేశాలతో పరకామణి చోరీ కేసు దస్త్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐడీ డీజీ తెలిపారు. తిరుమల వన్టౌన్ పీఎస్, లోక్ అదాలత్లో కేసు వివరాలు సేకరించామని అన్నారు. కేసుకు సంబంధించి రికార్డులు సీజ్ చేసినట్లు చెప్పారు.

సీజ్ చేసిన దస్త్రాలను హైకోర్టులో అప్పగిస్తామని వివరించారు.గత 2023 సంవత్సరం మార్చిలో తిరుమల శ్రీవారి ఆలయ పరకామణిలో చోరీ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 920 డాలర్లను దొంగిలిస్తూ టీటీడీ ఉద్యోగి రవికుమార్ పట్టుబడ్డారు. ఆ తర్వాత కేసు విచారణలో టీటీడీ పూర్తిస్థాయి విచారణ నిర్వహించలేదంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. అనంతరం లోక్అదాలత్లో రాజీ కుదుర్చుకుని అప్పటి పాలకవర్గం కేసు మూసివేసిందని పలు ఆరోపణలు ఎదురయ్యాయి.

లోక్అదాలత్లో రాజీ తర్వాత రూ.14 కోట్ల విలువైన ఆస్తులను టీటీడీకి రవికుమార్ విరాళంగా ఇచ్చారు. ఈ వరస పరిణామాల నెలకొన్న నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలతో పరకామణి కేసు విచారణను సీఐడీ విచారణను పూర్తి చేసింది.కేసు నేపథ్యం: పరకామణిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి సీవీ రవికుమార్ పెద్ద ఎత్తున డాలర్లు, బంగారం అపహరించారని ఆరోపించారు.

దీనిపై 2023 ఏప్రిల్ 29న తిరుమల పోలీసులకు ఫిర్యాదు చేసిన ఏవీఎస్వో సతీశ్కుమార్ ఆ తర్వాత అనూహ్యంగా నిందితుడు రవికుమార్తో స్వచ్ఛందంగా లోక్ అదాలత్ (తిరుపతి మొదటి తరగతి రెండో అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్) వద్ద రాజీ చేసుకున్నారని వివరించారు.అదే విధంగా గత నెల 27వ తేదీన ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ జడ్జి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఈ వ్యవహారంపై లోతైన దర్యాప్తు చేయాలని సీఐడీని ఆదేశించారు. చోరీకి పాల్పడిన రవికుమార్, ఆయన కుటుంబసభ్యులు కూడబెట్టిన స్థిర, చరాస్తులతోపాటు బ్యాంక్ ఖాతాలపై ఏసీబీ విచారణకు ఆదేశించారు.

# ట్రంప్‌కు న్యూయార్క్ షాక్



**నగర మేయర్‌గా భారతీయ మూలాలున్న నేత**
**ట్రంప్‌ను ఓడించే మార్గాన్ని ప్రజలు చూపించారు**
**ట్రంప్‌పై కీలక కామెంట్స్ చేసిన మేయర్ జొహ్రాన్ మమ్‌దాని**

**అమెరికాలోని న్యూయార్క్ నగర మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్‌దానీ గెలిచి చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎత్తులను చిత్తు చేస్తూ 33 ఏళ్ల జొహ్రాన్ మేయర్ గా విజయం సాధించారు. దీంతో అమెరికాలోని న్యూయార్క్ రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయం ఆవిష్కృతమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు షాకిస్తూ డెమోక్రటిక్ పార్టీకి చెందిన భారత్-ఉగాండ మూలాలన్న జొహ్రాన్ మమ్దాని న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో విజయం సాధించారు. దీంతో న్యూయార్క్ సిటీ మేయర్‌గా ఎన్నికైన తొలి దక్షిణాసియా మూలాల నాయకుడిగా మాత్రమే కాకుండా, . ఈ పదవి దక్కించుకున్న తొలి భారత-అమెరికన్ ముస్లిం ఈయనే. భారతీయ మూలాలున్న మమ్‌దానీ మరెవరో కాదు.. బాలీవుడ్ ప్రముఖ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడే. మరిన్ని విశేషాలలోకి వెళితే....**

న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ విజయం సాధించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్కు షాకిస్తూ జొహ్రాన్ మమ్దాని విజయం సాధించారు. మమ్దాని తల్లి ప్రముఖ భారతీయ దర్శకురాలు మీరా నాయర్. అతని తండ్రి మహ్మద్ మమ్దాని ఉగాండ పౌరుడు. కొలంబియా విశ్వవిద్యాలయంలో మహ్మద్ ప్రొఫెసర్గా పనిచేశారు. మమ్దాని ఉగాండలోని కాంపాలాలో జన్మించారు. అతని 7 ఏళ్ల వయసులో కుటుంబంతో కలిసి న్యూయార్కు వలస వచ్చారు. 2018లో అతనికి అమెరికా పౌరసత్వం లభించింది. బ్రాంక్స్ హై స్కూల్ ఆఫ్ సైన్స్లో చదివి, తరువాత బౌడోయిన్ కళాశాల నుంచి ఆఫ్రికానా స్టడీస్లో డిగ్రీ పూర్తి చేశారు.


**హౌసింగ్ కౌన్సిలర్గా మమ్దాని ప్రస్థానం :** మమ్దాని సామాజిక సేవ ద్వారా స్థానికులకు దగ్గరయ్యారు. ఆర్థికంగా వెనుకబడిన గృహ యజమానులకు సహాయం చేసే హౌసింగ్ కౌన్సిలర్గా ఆయన తన సేవలను అందించారు. 2020లో రాజకీయల్లోకి వచ్చిన ఆయన న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆస్టోరియా వంటి ప్రాంతాలను ప్రాతినిధ్యం వహించారు. అసెంబ్లీలోనే తొలి దక్షిణాసియా మూలాల వ్యక్తిగా నిలిచారు

**మూడు ఖండాలతో బంధం..:** జొహ్రాన్ మమ్‌దానీ 1991 అక్టోబరులో ఉగాండాలోని కంపాలాలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులిద్దరూ భారత మూలాలున్న వ్యక్తులే కావడం విశేషం. తల్లి మీరా నాయర్ పంజాబీ హిందూ మహిళ. భారత దిగ్గజ దర్శకుల్లో ఆమె ఒకరు. 'సలామ్ బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి ప్రముఖ చిత్రాలతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. తండ్రి మహ్మద్ మమ్‌దానీ గుజరాతీ ముస్లిం. బాంబేలో జన్మించిన మహ్మద్ మమ్‌దానీ ఆ తర్వాత ఉగాండాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఈయన విద్యావేత్త. జొహ్రాన్ మమ్‌దానీకి ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌కు మారింది. ఆ తర్వాత రెండేళ్లకే న్యూయార్క్‌కు మకాం మార్చి అక్కడే స్థిరపడింది. సైన్స్, ఆఫ్రికన్ స్టడీస్‌లో జొహ్రాన్ మమ్‌దానీ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు.

**అమ్మ కథలే ప్రేరణగా.. రాజకీయాల్లోకి :** జొహ్రాన్ మమ్‌దానీ రాజకీయ విజయాల వెనుక తల్లి దం డ్రుల పాత్రే ఎక్కువ. ముఖ్యంగా తల్లి మీరా నాయర్ జీవితం నుంచే ఆయన ఎన్నో పాఠాలు నేర్చుకున్నారు.నాలుగు దశాబ్దాల తన సుదీర్ఘ కెరీర్‌లోఆమె ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. సంప్రదాయ వాద, మూస సిద్ధాంతాలను సవాల్ చేస్తూ ముందుకుసాగారు. తన జీవిత అనుభవాలను ఒక్కగానొక్క కొడుకు జొహ్రాన్‌కు పాఠాలుగా చెప్పారు. 'మన కథలను తర్వాతి తరానికి మనం చెప్పకపోతే ఇంకెవరు చెబుతారు' అనేది ఆమె సిద్ధాంతం. ఆమె చెప్పిన కథలే జొహ్రాన్ రాజకీయ ప్రయాణానికి మూలస్తంభాలుగా నిలిచాయి. అణచివేతకు గళమెత్తాల్సిందే అనే నినాదంతో జొహ్రాన్ రాజకీయాల్లోకి వచ్చారు. 2020లో తొలిసారి న్యూయార్క్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు న్యూయార్క్ నగర మేయర్‌గా విజయం సాధించి మరో చరిత్ర సృష్టించారు.

**ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగినా తప్పని ఓటమి :** మమ్దానిని ఓడించేందుకు అధికార రిపబ్లికన్ పార్టీ తరఫున ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగారు. మేయర్ సీటు కోసం స్వయంగా అధ్యక్షుడు రంగంలోకి దిగడంతో ఈ ఎన్నికపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అంతేకాదు, ఈ ఎన్నికకు అంతర్జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత ఏర్పడింది.

## ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తా



సిటీలో ఉచిత బస్సు సౌకర్యం, పిల్లలకు సార్వత్రిక వైద్య వసతులు, ఇళ్ల అద్దెల నియంత్రణ వంటి వాటిపై ఇచ్చిన హామీలను నిలుపుకుంటానని జొహ్రాన్ స్పష్టం చేశారు. చీకటి నుంచి వెలుతురు దిశగా న్యూయార్కు నడుపుతానన్నారు. తనకు ఓట్లు వేయని వాళ్ల కోసం కూడా పనిచేస్తానన్నారు. ఈసందర్భంగా తన తల్లిదండ్రులకు జొహ్రాన్ థ్యాంక్స్ చెప్పుకున్నారు. వాళ్లకు బిడ్డగా జన్మించినందుకు గర్వంగా ఉందన్నారు. తానొక ముస్లిం అని తెలిపారు. ముస్లింగా పుట్టినందుకు క్షమాపణ చెప్పడానికి తాను అస్సలు ఒప్పుకోనన్నారు.కాగా, ఉగాండాకు చెందిన స్కాలర్ మహమూద్ మమ్దాని, భారత సినీ నిర్మాత మీరా నాయర్ల కుమారుడే ఈ జొహ్రాన్ మమ్దాని. అమెరికా వాణిజ్య రాజధానిగా పేరొందిన న్యూయార్క్ సిటీ మేయర్ పీఠాన్ని ఓ భారత సంతతి ముస్లిం నేత దక్కించుకోవడం ఇదే తొలిసారి. ఇప్పటివరకు ఈ పదవిని పొందిన అతి పిన్న వయస్కుడిగానూ జొహ్రాన్ రికార్డును సొంతం చేసుకున్నారు.

ఎన్నికలకు కొన్ని గంటల ముందు కూడా మమ్దాని ఓడించేందుకు నగర ఓటర్లను ట్రంప్ ఓ రకంగా హెచ్చరించే విధంగా ట్వీట్ చేశారు. కమ్యూనిస్టు భావజాలం ఉన్న మమ్దానిని గెలిపిస్తే, నగరానికి కనీస అవసరాలకు సరిపోయేంత నిధులు మాత్రమే ఇస్తానంటూ ఆయన ట్వీట్ చేశారు. ట్రంప్ మాటలను లెక్క చేయని ఓటర్లు మమ్దానిని గెలిపించారు. తద్వారా మమ్దాని న్యూయార్క్ రాజకీయ యవనికపై కొత్త చరిత్రను లిఖించారు.జొహ్రాన్ మమ్దాని మొదటి నుంచి ప్రచారంలో ముందున్నారు. తన దూకుడుతో రిపబ్లికన్ అభ్యర్థి కర్టిస్ స్లివా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ న్యూయార్క్ గవర్నర్ ఆండ్రూ కుఓమోలను ఓడించారు. దీనికి ముందు డెమోక్రటిక్ ప్రాథమిక ఎన్నికల్లోనే కుఓమోనుమమ్దాని ఓడించారు. తన ఎన్నికల ప్రచారంలో పలు హామీలతో మమ్దాని ఆకట్టుకున్నారు. ముఖ్యంగా పనిచేసే వర్గాలకు జీవన వ్యయాన్ని తగ్గించడం నా తమ మొదటి బాధ్యత అని ప్రకటించారు. పెరుగుతున్న ఇళ్ల అద్దెలు, ఆహార ధరలు, ఉద్యోగ అస్థిరతలతో బాధపడుతున్న మధ్యతరగతి,కార్మిక వర్గానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు నిధులు ఎలా సమకూర్చుతారని ప్రశ్నించినప్పుడు మమ్దాని ఇలా సమాధానం చెప్పారు. 'ప్రతి వనరును వినియోగించి, న్యూయార్క్ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం నా ప్రాధాన్యత. ప్రభుత్వ ఖర్చు ఎక్కడ పెరగాలి, ఎక్కడ తగ్గాలి అనే స్పష్టమైన ఆర్థిక ప్రణాళిక తమ వద్ద ఉంది' అని పేర్కొన్నారు.



**డొనాల్డ్ ట్రంపప్ పై కీలక కామెంట్స్ :** తన విజయాన్ని ఉద్దేశించిన ఆయన 30 నిమిషాల పాటు ప్రసంగించారు. అమెరికాను మోసం చేస్తున్న ట్రంప్ను ఓడించే మార్గాన్ని న్యూయార్క్ సిటీ చూపించిందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకోవాలని ట్రంప్కు హితవు పలికారు. అందరినీ కలుపుకొని ట్రంప్ ముందుకు సాగితేనే అమెరికా వికాసం సాధ్యమవుతుందన్నారు. ట్రంప్ లాంటి బిలియనీర్లు పన్నులను ఎగవేస్తున్నారంటే, పన్ను మినహాయింపులను దుర్వినియోగం చేస్తున్నారంటే అందుకు కారణం అవినీతే అని జొహ్రాన్ ఆరోపించారు. అవినీతిని అంతం చేస్తానని ఈసందర్భంగా ఆయన శపథం చేశారు. తాను చెబుతున్న ఈ నాలుగు విషయాలను గుర్తుంచుకోవాలని ట్రంప్కు సూచించారు. తనకు ఈ విజయాన్ని అందించిన న్యూయార్క్ సిటీ నవతరానికి జొహ్రాన్ థ్యాంక్స్ చెప్పారు. నగరంలోని అన్ని వర్గాల ప్రజల సహకారం లభించినందు వల్లే రాజకీయ వారసత్వ పరంపరను వేళ్లతో సహా పెకిలించగలిగానని పేర్కొన్నారు. జొహ్రాన్ మమ్దాని వ్యాఖ్యలపై తన సొంత సోషల్ మీడియా కంపెనీ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ స్పందించారు. "అయితే అది మొదలైందన్న మాట" అని పేర్కొంటూ అమెరికా ప్రెసిడెంట్ ఒక పోస్ట్ పెట్టారు.

**ట్యాక్సీ డ్రైవర్తో కలిసి నిరాహార దీక్ష చేశా :** తాను సాధించిన ఈ విజయం న్యూయార్క్లోని ట్యాక్సీ డ్రైవర్లు, వంట మనుషులకూ చెందుతుందని జొహ్రాన్ తెలిపారు. రిచర్డ్ అనే ట్యాక్సీ డ్రైవర్తో కలిసి తాను 15 రోజుల పాటు సిటీ హాల్‌వద్ద నిరాహార దీక్షచేశానని ఆయన గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు అదే సిటీ హాల్లో నిలబడి తానుమాట్లాడుతున్నాననిఆయన చెప్పారు. ఎన్నికల ప్రచారం క్రమంలో తాను కిరాణా దుకాణాల నిర్వాహకుల నుంచి నర్సుల దాకా అన్ని రకాల పనులు చేసుకునే వారిని కలిశా 'ఈ నగరం మీదే, ఈ ప్రజాస్వామ్యం కూడా మీదే' అని జొహ్రాన్ పేర్కొన్నారు.





**ప్రధాన ప్రత్యర్థిని కలిసిన జొహ్రాన్:** న్యూయార్క్ సిటీ మేయర్గా ఎన్నికైన వెంటనే జొహ్రాన్ తన ప్రధాన ప్రత్యర్థి ఆండ్రూ క్యుయోమోను కలిసి అభినందించారు. వ్యక్తిగత జీవితంలో ఆండ్రూకు అంతా మంచే జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఆండ్రూ పేరును ఈ రాత్రి తర్వాత ఇక ఉచ్ఛరించనని, ఆయనపై విమర్శలు చేయనన్నారు.తాను సంకుచిత రాజకీయాలను చేయదల్చుకోలేదని జొహ్రాన్ స్పష్టం చేశారు. కొత్త రాజకీయాలు, కొత్త మార్పు, జీవన సౌలభ్యం కలిగిన న్యూయార్క్ సిటీని కోరుకునే వాళ్లంతా తనకు ఓట్లు వేశారని తెలిపారు. వచ్చే సంవత్సరం జనవరి 1న న్యూయార్క్ మేయర్గా ప్రమాణ స్వీకారం చేస్తానని వెల్లడించారు.
జొహ్రాన్.. తాను ఎన్నికయితే అద్దెలను తగ్గిస్తానని, పిల్లల సంరక్షణను, మెట్రో బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని సౌకర్యం కల్పిస్తానని, నగరంలో ప్రభుత్వమే నిర్వహించే కూరగాయల దుకాణాలని ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేశాడు. దాంతో పాటూ న్యూయార్క్ లోకి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అడుగుపెడితే అరెస్ట్ చేయిస్తానని సంచలన వాగ్దానం చేశారు. ఇజ్రాయెల్ వెలుపల అత్యధికంగా యూదులు నివసించేది న్యూయార్క్ లోనే.పాలస్తీనాకు బహిరంగంగా మద్దతు ఇవ్వడమే కాక.. ఇజ్రాయెల్‌పై తన కోపాన్ని కూడా ప్రదర్శించారు. ఇలా ఓ వైపు సామాన్యుల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ, అంతర్జాతీయ నీతి వైపు గొంతెత్తి మాట్లాడడం వల్లనే ఇతను ప్రస్తుతం అక్కడ మేయర్ ఎన్నికల్లో ఫేవరెట్ కంటెస్టెంట్ గా అయ్యారు. ముఖ్యంగా అక్కడి యువ తరానికి బాగా నచ్చారు. అతను ముస్లిం అనీ, జీహాదీ అని, అతను గెలిస్తే యూదులకు భద్రత వుండదనీ ప్రత్యర్థులు ఎంతలా ప్రచారం చేసినా.. మత, జాతి తారతమ్యాలు లేకుండా యువత అతనికి మద్దతుగా పోటెత్తింది. అతనికి మద్దతుగా వేలమంది వాలంటీర్లు న్యూయార్క్ వీధుల్లో ప్రచారం చేశారు.జోహ్రాన్ మామ్దానీ డెమొక్రాటిక్ పార్టీ తరఫునే అభ్యర్థి అయినా ఆ పార్టీ నుంచే అతనికి మద్దతు లేదు. ట్రంప్ దుందుడుకు, అప్రజాస్వామిక విధానాలను ఎదిరించడంలో అలసత్వం చూపిస్తున్నారని కోపంతో వున్నారు. వారు ట్రంపును నేరుగా ఢీకొనే నాయకుడిగా జొహ్రాన్ మమ్దానీని చూస్తున్నారు. న్యూ యార్క్ అమెరికాలో ఒక నగరమే కావచ్చు.. కానీ దాని బడ్జెట్ చాలా చిన్న దేశాల బడ్జెట్ కంటే ఎక్కువ. దీని కారణంగా ఒక్కడి మేయర్ గా జోహ్రాన్ ఎన్నిక.. తర్వాత అతని పాలసీల విజయం అమెరికా భవిష్యత్తుకు బాట కావచ్చు. ఈ చిరు ఆశతో అమెరికా ఎంతో ఆశగా ఈ ఎన్నిక వైపు చూస్తోంది.

**జొహ్రాన్‌తల్లి సూపర్ డూపర్ డైరెక్టర్..:** జొహ్రాన్ తల్లి మీరా నాయర్ భారత్‌లో సూపర్ డూపర్ డైరెక్టర్. 1988లో 'సలామ్ బాంబే' సినిమాతో దర్శకత్వంలో అడుగుపెట్టారు. మురికివాడల్లో చిన్నారులు, బాల కార్మికుల జీవితాలకు అద్దం పట్టిన ఆ సినిమా అంతర్జాతీయంగా గుర్తింపు సాధించింది. ఆస్కార్ అకాడమీ అవార్డులు, బాఫ్టా, గోల్డెన్ గ్లోబ్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు నామినేట్ అయ్యింది. 'మిస్సిస్సిపీ మసాలా', 'ది నేమ్‌సేక్', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి చిత్రాలు కూడా ఆమెకు మంచి పేరు తెచ్చాయి.

**బి.వి.రమణ**
**94407 40015**

## నెహ్రూ ప్రసంగం ప్రస్తావన



ఈ మహా నగరంలో ఎప్పటికీ వలసదారులకు అవకాశాలు ఉండి తీరుతాయని జొహ్రాన్ తేల్చి చెప్పారు. న్యూయార్క్ సిటీని నిర్మించింది, బంగారు బాట పట్టించింది వలసదారులే అని ఆయన చెప్పారు. వలసదారులైనా, స్థానికులైనా అందరికీ తాను ప్రేమను పంచుతానన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి సమయంలో (1947 ఆగస్టు 14న) తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఇచ్చిన 'ట్రిస్ట్ విత్ డెస్టినీ' ప్రసంగంలోని పలు వాక్యాలను జొహ్రాన్ చదివి వినిపించారు. "మనం పాత నుంచి కొత్తలోకి అడుగుపెడుతున్నాం. ఒక యుగం ముగిసిపోయి, సుదీర్ఘకాలం పాటు అణచివేతకు గురైన దేశపు అంతరాత్మ సరైన ఉచ్ఛారణను పొందుతోంది. ఇది చరిత్రలో అరుదుగా వచ్చే ఘట్టం" అని ఆయన పేర్కొన్నారు.

# ప్రపంచంలో ఒకే ఒక్కడు




- విరాట్ 37వ బర్త్‌డే స్పెషల్
- విరాట్ క్రియేట్ చేసిన 7రికార్డులు

భారత క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ బుధవారం (నవంబర్ 05) 37వ పుట్టినరోజు జరుపుకుంటున్నాడు. కోహ్లీ నవంబర్ 5, 1988న ఢిల్లీలో జన్మించాడు. అతడి తండ్రి చిన్నతనంలోనే అతడికి బ్యాట్ ఇచ్చి ప్రోత్సహించాడు. అతను అండర్-19 ప్రపంచ కప్లో ఆడి భారతదేశాన్ని విజయపథంలో నడిపించి, టీమ్ఇండియాలోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు. అప్పటి నుంచి, విరాట్ ఎప్పుడూ వెనకడుగు వేయలేదు. పుట్టినరోజు సందర్భంగా విరాట్ కెరీర్లో **పలు రికార్డులపై ఓ లుక్కేద్దాం!**

పాకిస్థాన్పై వీరోచిత ఇన్నింగ్స్ భారత్- పాకిస్థాన్ మధ్య 20 ప్రపంచ కప్ 2022 మ్యాచ్ అక్టోబర్ 23, 2022న మెల్బోర్న్లో జరిగింది. ఈ మ్యాచ్లో, మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 159 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో టీమ్ఇండియా 31 పరుగులకే నాలుగు కీలకమైన వికెట్లు కోల్పోయింది. ఆ మ్యాచ్లో కోహ్లీ ఇన్నింగ్స్ ఆడాడు. 82 పరుగులు చేసి, భారత జట్టును గెలిపించాడు. తన కెరీర్లో అత్యుత్యమ ఇన్నింగ్స్లో ఇది ఒకటి.

ఏకైక క్రికెటర్ : విరాట్ సుదీర్ఘ కెరీర్లో ప్రపంచంలోనే ఏ క్రికెటర్ సాధించని ఓ అద్భుతమైన ఘనత సాధించాడు. ఐసీసీ ఆల్టైమ్ ర్యాంకింగ్స్లో మూడు ఫార్మాట్లలోనూ 900o రేటింగ్స్ అందుకున్న ఏకైక క్రికెటర్గా వరల్డ్ రికార్డు సాధించాడు. మరే ఇతర ప్లేయర్ కూడా మూడు ఫార్మాట్లలో ఈ ఘతన అందుకోలేదు. విరాట్ టెస్టుల్లో 937, వన్డేలో 909, టీ20ల్లో 909 రేటింగ్స్ సాధించాడు.

**అద్భుతమైన కెరీర్ :** విరాట్ కోహ్లీ కెరీర్లో అరుదైన రికార్డులు ఎన్నో సాధించాడు. 2008లో ఇంటర్నేషనల్ క్రికెట్లో అడుగుపెట్టిన అతడు టీమ్ఇండియా తరపున 123 టెస్టులు, 305 వన్డేలు 125 టీ20లు ఆడాడు. ఇందులో టెస్ట్ క్రికెట్లో 30 సెంచరీలతో సహా 9,230 పరుగులు చేశాడు. వన్డేల్లో 14,255 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్లో అత్యధిక సెంచరీలు బాదిన రికార్డు విరాట్ పేరిటే ఉంది. 51 సెంచరీ నమోదు చేశాడు. 20ల్లో 4,188 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ కూడా పూర్తి చేశాడు. ఓవరాల్గా 82 సెంచరీలు బాదాడు.తన 37వ పుట్టినరోజు సందర్భంగా విరాట్ కోహ్లీ 37 కీలక రికార్డులు టెస్టుల్లో అత్యధిక డబుల్ సెంచరీలు: 7 డబుల్ సెంచరీలు టెస్ట్ కెప్టెన్గా అత్యధిక డబుల్ సెంచరీలు: 7 డబుల్ సెంచరీలు భారతదేశం అత్యంత విజయవంతమైన టెస్ట్ కెప్టెన్: 68 మ్యాచ్లో 40 విజయాలుస్వదేశంలో టెస్టులో అత్యధిక విజయ శాతం: 77.41టెస్టుల్లో పరుగులు: 9230 పరుగులు, 123 మ్యాచ్లో సగటు 46.85 అంతర్జాతీయ క్రికెట్లో మూడవ అత్యధిక పరుగులు: 553 మ్యాచ్లో 27,673 పరుగులు ఓ దశాబ్ద కాలంలో అత్యధిక అంతర్జాతీయ పరుగులు: 2010-2019 వరకు 20,000o పరుగులు వన్డే ఛేజింగ్లో అత్యధిక సెంచరీలు: 28 సెంచరీలు వన్డే ఛేజింగ్లో సగటు : 65.5,వన్డేల్లో వేగంగా 14,000 పరుగులుఐసిసి వన్డే ప్రపంచ కప్లో అత్యధిక పరుగులు (సింగిల్ ఎడిషన్): 2023లో 765 పరుగులు 20 అంతర్జాతీయ మ్యాచ్లలో 4000 పరుగులు అందుకున్న తొలి ఆటగాడు లలో భారతదేశం తరపున అత్యధిక పరుగులు: 13,543 పరుగులుప్రపంచ కప్లలో అత్యధిక పరుగులు: 1,292 పరుగులు, లలో అత్యధిక 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు (7 సార్లు),అన్ని ఫార్మాట్లలో నంబర్ 1 ర్యాంకింగ్: ఏకైక భారతీయుడు,కెప్టెన్గా అండర్-19 ప్రపంచ కప్ విజయం: 2008, టోర్నమెంట్ విజయాలు: 5,ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తరపున అత్యధిక పరుగులు: 747 పరుగులు

వేగవంతమైన సెంచరీ (ఇండియన్): ఆస్ట్రేలియాపై 100, 52 బంతులు, క్రికెట్లో అత్యధిక సెంచరీలు: 51,అంతర్జాతీయ క్రికెట్లో రెండో అత్యధిక సెంచరీలు: మొత్తం 82 సెంచరీలు, లో అత్యధిక పరుగులు: 8661 పరుగులు,లో అత్యధిక 50o పరుగులు: 71,ఐపీఎల్లో అత్యధిక ఫోర్లు: 771,ఐపీఎల్ ఐపీఎల్లో ఆర్సీబీ తరపున అత్యధిక సిక్సర్లు: 296,ఐపీఎల్ సీజన్లో అత్యధిక పరుగులు: 973,వరుసగా మూడు ఐపీఎల్ సీజన్లలో 600o పరుగులు చేసిన మూడో ఆటగాడు: 2023, 2024, 2025,ఐపీఎల్ సీజన్లో గెలిచిన మ్యాచ్లలో అత్యధికంగా 50o పరుగులు: 8 సార్లు,ఐపీఎల్లో ఒకే జట్టు తరపున అత్యధిక మ్యాచ్లు: 267 మ్యాచ్లు (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు)

ఐపీఎల్లో ఒకే జట్టు తరపున అన్ని సీజన్లలో ఆడాడు: ఆర్సీబీ తరపున 18 సీజన్లు,అన్ని ఫార్మాట్లలో క్రికెట్లో 26,000o పరుగులు,అంతర్జాతీయ క్రికెట్లో 300o క్యాచ్లు మూడుసార్లు ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు (2017, 2018, 2023),2010 నుంచి 2020 వరకు ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది డికేడ్ అవార్డు అంతర్జాతీయ క్రికెట్లో 69 మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు అంతర్జాతీయ క్రికెట్ (21) టెస్ట్20 అంతర్జాతీయ క్రికెట్కు విరాట్ గుడ్ బై 2024 20 ప్రపంచ కప్ విజయం తర్వాత విరాట్ కోహ్లీ 20 అంతర్జాతీయ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. మే నెలలో టెస్ట్ క్రికెట్కు కూడా రిటైర్మెంట్ అనౌన్స్ చేశాడు. ఇప్పుడు అతను భారతదేశం తరపున ప్రత్యేకంగా ఫార్మాట్లో ఆడుతున్నాడు. ఇటీవల అతను ఆస్ట్రేలియాలో, ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్ల సిరీస్లో ఆడాడు. నవంబర్లో ఉంది.

# మోడీని కలిసిన మహిళా క్రికెట్ జట్టు



న్యూఢిల్లీ: చరిత్రలో తొలిసారిగా ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్పు గెలిచి దేశానికి గర్వకారణంగా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బుధవారం సాయంత్రం 6 గంటలకు కలవనున్నారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన 'నారీ శక్తి'ని ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించిన సంగతి తెలిసిందే.

ఢిల్లీలో ఘన సన్మానం :ముంబైలోని డీ వై పాటిల్ స్టేడియంలో దక్షిణాఫ్రికాపై అద్భుత విజయం సాధించి, కప్పు కైవసం చేసుకున్న అనంతరం, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు నేడు ఢిల్లీకి చేరుకుంది ఈమేరకు ప్రపంచకప్ విజేతలను ప్రధానమంత్రి కార్యాలయం అధికారికంగా ఆహ్వానించింది. ప్రధాని మోదీ స్వయంగా క్రీడాకారిణులతో ముచ్చటించి, వారిని ఘనంగా సత్కరించనున్నారు. భారత జట్టు విజయం సాధించిన క్రమంలో ప్రధాని మోదీ ట్వీట్ చేస్తూ, "ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచకప్ 2025 ఫైనల్లో భారత జట్టు అద్భుతమైన విజయం సాధించింది. టోర్నమెంట్ అంతటా క్రీడాకారిణులు చూపించిన నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, అసాధారణమైన సమన్వయం దేశానికి గర్వకారణం" అని కొనియాడారు.

యువతకు స్ఫూర్తి : ప్రధానమంత్రి మోదీ ఈ విజయం కేవలం క్రీడా మైదానానికే పరిమితం కాదని, ఇది యావత్ దేశంలోని లక్షలాది మంది యువతకు, ముఖ్యంగా బాలికలకు గొప్ప స్ఫూర్తినిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఇది కేవలం ఒక కప్ గెలవడం మాత్రమే కాదు. ఇది భారతదేశంలోని నారీశక్తి పెరిగిన ఆత్మవిశ్వాసానికి, బలానికి ప్రతీక. మన గ్రామాలు, చిన్న పట్టణాల నుంచి వచ్చిన ఈ కూతుళ్లు క్రీడలను స్వీకరించడానికి భవిష్యత్తు ఛాంపియన్లను ప్రేరేపిస్తారు అంటూ నరేంద్ర మోదీ తెలిపారు.చాలా మంది క్రీడాకారిణులు చిన్న ప్రాంతాలు, సాధారణ కుటుంబాల నేపథ్యం నుంచి వచ్చినవారే అని ప్రధాని గుర్తు చేస్తూ, వారి తల్లిదండ్రులను కూడా ఆయన ప్రశంసించిన సంగతి తెలిసిందే.

చారిత్రక ఘట్టం : మహిళల క్రికెట్లో భారత్కు ఇదే తొలి ఐసీసీ టైటిల్ కావడంతో, ఈ విజయాన్ని దేశం మొత్తం ఉద్విగ్నంగా, చారిత్రక ఘట్టంగా భావించింది. గతంలో పురుషుల జట్టు 1983లో ప్రపంచకప్ గెలవడం దేశ క్రికెట్కు ఒక టర్నింగ్ పాయింట్గా నిలిచిన విధంగానే, ఈ విజయం కూడా భారత మహిళల క్రికెట్కు ఒక 'గోల్డెన్ చాప్టర్'అవుతుందని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఈ క్రమంలో భారత జట్టు అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా, బీసీసీఐ క్రీడాకారిణులు, సహాయక సిబ్బందికి రూ. 51 కోట్ల భారీ నగదు బహుమతిని ప్రకటించింది.

# అర్జున్ శుభారంభం



టైటిల్ ఫేవరెట్స్లో ఒకరైన భారత నంబర్వన్, ప్రపంచ ఆరో ర్యాంకర్ ఇరిగేశి అర్జున్ ప్రపంచకప్ చెస్ టోర్నీలో శుభారంభం చేశాడు. తొలి రౌండ్లో 'బై' పొంది నేరుగా రెండో రౌండ్ ఆడుతున్న తెలంగాణ గ్రాండ్మాస్టర్ అర్జున్ తొలి గేమ్లో గెలుపొందాడు. బల్గేరియా గ్రాండ్మాస్టర్ పెట్రోవ్ మార్టిన్తో మంగళవారం జరిగిన తొలి గేమ్లో నల్లపావులతో ఆడుతూ అర్జున్ 37 ఎత్తుల్లో విజయం సాధించాడు. పెట్రోవ్తో నేడు జరిగే రెండో గేమ్ను అర్జున్ 'డ్రా' చేసుకుంటే మూడో రౌండ్కు అర్హత సాధిస్తాడు. భారత ఇతర గ్రాండ్మాస్టర్లు దొమ్మరాజు గుకేశ్, ప్రజ్ఞానంద, పెంటేల హరికృష్ణ, దీప్తాయన్ ఘోష్, విదిత్ సంతోష్ గుజరాతి, కార్తీక్ వెంకటరామన్, అరవింద్ చిదంబరం, నిహాల్ సరీన్, ఇనియన్, కార్తికేయన్ మురళీ, ఎస్ఎల్ నారాయణన్, ప్రాణేశ్, రౌనక్ సాధ్వాని తమ ప్రత్యర్థులతో జరిగిన రెండో రౌండ్లోని తొలి గేమ్ను 'డ్రా' చేసుకున్నారు. భారత్కే చెందిన మరో గ్రాండ్మాస్టర్ ప్రణవ్ తన ప్రత్యర్థి టారీ ఆర్యన్ (నార్వే)పై 41 ఎత్తుల్లో గెలుపొందగా... సూర్యశేఖర గంగూలీ (భారత్) 37 ఎత్తుల్లో మాక్సిమి లాగ్రెవ్ (ఫ్రాన్స్) చేతిలో, అరోణ్యక్ ఘోష్ (భారత్) 30 ఎత్తుల్లో లెవోన్ అరోనియన్ (అమెరికా) చేతిలో ఓడిపోయారు. గుకేశ్-నొగెర్బెక్ కాజీబెక్ (కజకిస్తాన్) గేమ్ 84 ఎత్తుల్లో... ప్రజ్ఞానంద-తెమూర్ కుయ్బోకరోవ్ (ఆస్ట్రేలియా) గేమ్ 60 ఎత్తుల్లో... దీప్తాయన్ ఘోష్-నెపోమ్నిషి (రష్యా) గేమ్ 30 ఎత్తుల్లో... విదిత్-ఓరో ఫాస్టినో (అర్జెంటీనా) గేమ్ 28 ఎత్తుల్లో... కార్తీక్ వెంకటరామన్-అరవింద్ గేమ్ 55 ఎత్తుల్లో... నిహాల్ సరీన్-స్టామాటిస్ (గ్రీస్) గేమ్ 90 ఎత్తుల్లో... పెంటేల హరికృష్ణ-అర్సెని నెస్తోరోవ్ (రష్యా) గేమ్ 30 ఎత్తుల్లో... ఇనియన్-నుగుయెన్ థాయ్ డాయ్ వాన్ (చెక్ రిపబ్లిక్) గేమ్ 45 ఎత్తుల్లో... కార్తికేయన్ మురళీ-ఇదానీ (ఇరాన్) గేమ్ 76 ఎత్తుల్లో... నారాయణన్-విటియుగోవ్ (ఇంగ్లండ్) గేమ్ 57 ఎత్తుల్లో... ప్రాణేశ్-దిమిత్రిజ్ కొలార్స్ (జర్మనీ) గేమ్ 34 ఎత్తుల్లో... రౌనక్-రాబర్ట్ హొవాన్నిసియన్ (అర్మేనియా) గేమ్ 67 ఎత్తుల్లో 'డ్రా'గా ముగిశాయి.

# స్లమ్ నుంచి స్వర్ణం:సన్నీ ఫుల్మాలి విజయం



పూణేలోని లోహెగావ్కు చెందిన 17 ఏళ్ల రెజ్లర్ సన్నీ సుభాష్ ఫుల్మాలి, దృఢ సంకల్పం మరియు కృషి ఎలా విజయానికి దారితీస్తాయో చెప్పడానికి ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచాడు. ఒక గుడిసెలో నివసిస్తున్నప్పటికీ మరియు పరిమిత ఆర్థిక వనరులు కలిగిన కుటుంబం నుండి వచ్చినప్పటికీ - అతని తండ్రి ఎద్దుతో జీవిస్తున్నాడు మరియు అతని తల్లి సూదులు మరియు దారం అమ్ముతుంది. ఇటీవల బహ్రెయిన్లో జరిగిన ఆసియా యూత్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్లో ఫుల్మాలి 60 కిలోల బరువు విభాగంలో బంగారు పతకాన్ని గెలుచుకుంది.బీడ్కు చెందిన ఈ కుటుంబం పదిహేను సంవత్సరాల క్రితం పూణేకు వెళ్లి నగర శివార్లలో ఉన్న లోహెగావ్లోని బహిరంగ ప్రదేశంలో తాత్కాలిక ఇంటిని నిర్మించింది. ఇటీవల ముగిసిన ఛాంపియన్షిప్లో అతని అద్భుతమైన విజయాన్ని విస్తృతంగా ప్రశంసిస్తున్నారు మరియు హైలైట్ చేస్తున్నారు.అతని భార్య మరియు ముగ్గురు పిల్లలతో కూడిన అతని కుటుంబం ఆ గుడిసెలో నివసించింది మరియు సుభాష్ ఒక ఎద్దుతో ఇంటింటికీ వెళ్లడం ప్రారంభించాడు. సుభాష్ కుస్తీ అంటే చాలా ఇష్టం, అతని తండ్రి కూడా ఒక రెజ్లర్ కావడంతో, సుభాష్ చాలా చోట్ల కుస్తీ పట్టేవాడు. అయితే, ఎవరో దయతో వారికి నివసించడానికి ఒక గుడిసె ఇచ్చినప్పుడు, వారి ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉండటంతో, సుభాష్ తన ముగ్గురు కుమారులకు అదే శిథిలావస్థలో కుస్తీ నేర్పించడం ప్రారంభించాడు.మూడవ కొడుకు సన్నీ చిన్నప్పటి నుండే తన ఇద్దరు సోదరులతో కలిసి కుస్తీ పట్టడం ప్రారంభించాడు. సన్నీ కుస్తీలో ప్రతిభను గుర్తించిన లోహెగావ్లోని రైబా తాలిమ్కు చెందిన కుస్తీ క్రీడాకారులు సోమనాథ్ మోజ్ మరియు సదా రాఖ్పసారే అతనికి శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. సన్నీ కుస్తీకి ఆకర్షితుడై, సందీప్ భోండ్వే అతన్ని దత్తత తీసుకుని శిక్షణ ఇచ్చాడు, మరియు అతను ఇటీవల జరిగిన ఆసియా యూత్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్లో బంగారు పతకం గెలుచుకున్నాడు.సుభాష్ ఫుల్మాలి భారత్తో మాట్లాడుతూ, "మేము బీడ్ జిల్లాలోని అష్టి నుండి వచ్చాము మరియు పదిహేను సంవత్సరాల క్రితం లోహెగావ్లో నివసించడానికి వచ్చాము. నా తండ్రి మరియు తాత రెజ్లర్లు, మరియు మేమందరం కుస్తీ పట్ల చాలా మక్కువ కలిగి ఉన్నాము. నేను మా గుడిసె పక్కన ఉన్న బహిరంగ ప్రదేశంలో ఒక కుస్తీ అరేనాను సృష్టించాను మరియు పిల్లలకు కుస్తీ నేర్పించడం ప్రారంభించాను."""నా చిన్న కొడుకు సన్నీని ఇక్కడి రైబా తాలిమ్కి పంపడం మొదలుపెట్టాను. అక్కడి రెజ్లర్లు సన్నీ రెజ్లింగ్ బాగుందని, అతన్ని రెజ్లర్ సందీప్ అప్పా భోండ్వే శిక్షణా కేంద్రానికి పంపమని చెప్పారు. కాబట్టి నేను అతన్ని అక్కడికి తీసుకెళ్లి ఒక సంవత్సరం పాటు అతని ఖర్చులన్నీ భరించాను. నేను పగటిపూట ఎంత డబ్బు సంపాదించినా, దాన్ని దాచుకున్నాను, నా కొడుకు రెజ్లింగ్ శిక్షణకు ఖర్చు చేయడానికి మేము తక్కువ తిన్నాము" అని అతను గుర్తు చేసుకున్నాడు."ఒక సంవత్సరం తర్వాత, రెజ్లర్ సందీప్ అప్పా అతని రెజ్లింగ్ నైపుణ్యాలను ఇష్టపడ్డాడు మరియు అతని ఖర్చులన్నింటినీ భరించాడు. మా జీవనోపాధి ఎద్దులతో పనిచేయడంపై ఆధారపడి ఉంది మరియు ఇటీవల సన్నీ మ్యాచ్లు ఆడినప్పటికీ, మేము ఒక్కటి కూడా చూడలేకపోయాము. అతని రెజ్లింగ్ కోచ్లు వచ్చి అతను ఆసియా క్రీడలలో బంగారు పతకం గెలుచుకున్నాడని మాకు చెప్పారు. అతను మేము అతని కోసం కన్న కలను నెరవేర్చాడు మరియు ఇప్పుడు అతను ఒలింపిక్స్లో పోటీ పడటం చూడాలనుకుంటున్నాము. అదే మా ఏకైక కల" అని సుభాష్ అన్నారు.సన్నీ తల్లి ఇలా అన్నారు, "మాకు సొంత ఇల్లు లేదుబీ మేము లోహెగావ్లోని ఈ గుడిసెలో భూమి యజమాని అనుమతితో నివసిస్తున్నాము. సన్నీ తండ్రికి రెజ్లింగ్ అంటే చాలా మక్కువ ఉంది మరియు అతని కొడుకులకు ఇక్కడే నేర్పించాడు. సన్నీ ఏ విజయం సాధించాడంటే అది అతని కోచ్ సందీప్ అప్పా భోండ్వే వల్లే, అతను అతన్ని దత్తత తీసుకుని ఇంత దూరం తీసుకువచ్చాడు. మా ఆర్థిక పరిస్థితి చాలా కష్టంబీ మేము సూదులు మరియు దారాలు అమ్మడం ద్వారా జీవనం సాగించాలి."""మా కుటుంబ ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉంది. నేను, నా అన్నయ్యలు అక్కడే కుస్తీ నేర్చుకున్నాం. కోచ్ సందీప్ భోండ్వే నన్ను దత్తత తీసుకుని తన శిక్షణ కేంద్రంలో ఉంచుకున్నాడు, అక్కడే ఆయన నాకు కుస్తీ నేర్పించడం మొదలుపెట్టారు. నేను కూడా నా చదువును కొనసాగిస్తున్నాను మరియు ప్రస్తుతం 10వ తరగతిలో ఉన్నాను.""""జాతీయ స్థాయిలో పోటీ పడిన తర్వాత, నేను ఆసియా యూత్ గేమ్స్కు ఎంపికయ్యాను, ఇటీవల బహ్రెయిన్లో జరిగిన ఆసియా గేమ్స్లో, ఇరాక్, ఇరాన్, జపాన్ మరియు కొరియా వంటి దేశాల ఆటగాళ్లతో కుస్తీ పడ్డాను. నా చివరి మ్యాచ్ ఇరానియన్ రెజ్లర్తో జరిగింది, నేను గెలిచి బంగారు పతకాన్ని సాధించాను. బంగారు పతకం గెలిచిన తర్వాత నేను చేసిన మొదటి కాల్ నా కోచ్ సందీప్కి. నేను మొదట భోండ్వేకు ఫోన్ చేసి, ఆపై నా తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమాచారం అందించాను, వారు ఫోన్లో ఏడవడం ప్రారంభించారు. ఇప్పుడు ఒలింపిక్స్లో పాల్గొనడమే నా కల" అని ఆయన అన్నారు.

# భారత్ స్క్వాడ్: ఛెత్రి లేడు



బంగ్లాదేశ్తో జరిగే అసంబద్ధమైన ఆసియా కప్ క్వాలిఫయర్స్ మ్యాచ్కు భారత ఫుట్బాల్ జట్టు ప్రధాన కోచ్ ఖలీద్ జమీల్ బుధవారం 23 మంది ప్రాబబుల్స్ను ప్రకటించారు మరియు టాలిస్మాన్ స్ట్రైకర్ సునీల్ ఛెత్రి పేరు జాబితాలో లేదు. ఈ మ్యాచ్ నవంబర్ 18న ఢాకాలో జరగాల్సి ఉంది. గత నెలలో మార్గోవాలో సింగపూర్తో జరిగిన మ్యాచ్లో (1-2) ఓడిపోయిన తర్వాత 2027లో సౌదీ అరేబియాలో జరగనున్న ప్రధాన టోర్నమెంట్లో బెర్త్ కోసం భారత్ ఇప్పటికే పోటీలో లేదు. గురువారం బెంగళూరులో ప్రారంభమయ్యే జాతీయ శిబిరానికి తరువాత మరిన్ని మంది ఆటగాళ్లను చేర్చే అవకాశం ఉందని తెలిసింది.

## నిర్మాతగా నాకు ఎంతో సంతృప్తిని కలిగించిన "ది గర్ల్ ఫ్రెండ్" - అల్లు అరవింద్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహి స్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ నెల 7న హిందీతో పాటు తెలుగులో.. ఈ నెల 14న, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ - నిర్మాతగా ఎన్నో సినిమాలు చేశాను, చేస్తున్నాను. సినిమాల ద్వారా కోట్ల రూపాయలు సంపాదించాను. అందులో దాపరికం లేదు. అయితే "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ద్వారా నేను సంపాదించాలనుకున్నది డబ్బు కాదు. సంతృప్తి. ఈ సినిమా నిర్మించాననే విషయం ఎంతో సంతృప్తినిస్తోంది. మనకు తెలిసిన కొన్ని చెప్పలేని నిజాలను సినిమా మాధ్యమం ద్వారా చెప్పాలి అనే ఫీల్ ఈ కథ విన్నప్పుడు కలిగింది. రాహుల్ లాంటి సున్నిత మనస్కుడు, కమిటెడ్ పర్సన్ మాత్రమే ఇలాంటి సినిమాను రూపొందించగలరు. ఆయన కథ చెబుతున్నప్పుడు ఎంత ఉద్వేగంతో చెప్పారో, సినిమాను కూడా అంతే బాగా తెరకెక్కించారు. ఎన్ని పాటలున్నాయి, ఎన్ని జోక్స్ ఉన్నాయి, ఎంత ఎంటర్ టైన్ మెంట్ ఉంది అని చూసే సినిమా కాదిది. అలా చూస్తే ఈ సినిమా చేయలేం. మన అక్క, చెల్లి, పిన్ని వాళ్ల మనసుల్లో ఏముంటుంది, ఎలాంటి కోర్కెలు ఉంటాయి అనుకుని మూవీ చూడాలి. ది గర్ల్ ఫ్రెండ్ కాకుండా మరో టైటిల్ ఈ సినిమాకు చెప్పమంటే నీ జీవితమంతా నేనే అని చెప్పాలి. అమ్మాయి అబ్బాయి తమ జీవిత భాగస్వామి గురించి ఇలాగే అనుకుంటూ అతి సున్నితంగా సాగే ఈ సినిమా చివరకు అతి ఘాటుగా ముగుస్తుంది. ఈ సినిమా చూశాక చాలామంది ఆ రాత్రి నిద్రపోరు. అంతగా ఈ మూవీ వారిని వెంబడిస్తుంది. ప్రతి ఫ్యామిలీలో ప్రతి పర్సన్ ఈ మూవీలోని కథతో రిలేట్ అవుతారు. తమకు కాకున్నా తమకు తెలిసిన వారికి ఇలా జరిగింది అనుకుంటారు. ఈ సినిమాకు రేటింగ్ ఇవ్వడానికి క్రిటిక్స్ కూడా ఇబ్బంది పడతారు. రశ్మిక మంచి నటి అని తెలుసు. ఈ సినిమాలో జీవించేసింది. దీక్షిత్ పర్ ఫార్మెన్స్ చూసి ఇతను తెలుగులో స్థిరపడతాడు, ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించాలి అనిపించింది. వెంటనే నా సినిమాలో చేస్తున్నావు అంటూ చెక్ ఇచ్చాను. ఏ సీన్ చూసినా ఇంతకంటే బాగా చేయలేం అనేంతగా దీక్షిత్ పర్ ఫార్మ్ చేశాడు. విద్య, ధీరజ్ మంచి ఫ్రెండ్స్. ధీరజ్ ను వాళ్ల నాన్న నాకు పరిచయం చేశాడు. ఇండస్ట్రీలో నిర్మాతగా అంత సులువు కాదు అతనే తెలుసుకుంటాడు అనుకున్నా కానీ ఇలా మా గీతా సంస్థతో కలిసి సినిమాలు చేస్తాడని అనుకోలేదు. విద్య నా కూతురు లాంటిది. నా దగ్గరే పెరిగింది. ఈ రోజు మా గీతా ఆర్ట్స్ ను సొంతం చేసుకుంది. ధీరజ్, విద్య, వాసు, ఎస్ కేఎన్..ఇలా నేను ఎంకరేజ్ చేసిన వాళ్లంతా మాతో కలిసి సినిమాలు చేస్తూ గీతా ఆర్ట్స్ ను పచ్చగా ఉంచుతున్నారు. మీడియా కూడా ఈ సినిమాను ఒక బాధ్యతగా ఫీలై ప్రమోట్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు.

## మోనాలిసా కథానాయికగా 'లైఫ్' ప్రారంభం



కుంభమేళాలో పూసలమ్ముతూ విశాలమైన కనులతో సోషల్ మీడియా ద్వారా అందరినీ ఆకట్టుకున్న మోనాలిసా తెలుగులో కథానాయికగా మారింది. సాయిచరణ్ హీరోగా వెంగమాంబ క్రియేషనర్స్ బేనర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి లైఫ్ అని టైటిల్ ఫిక్స్ చేశారు. నిర్మాత అంజన్న నిర్మిస్తున్న ఈ సినిమాకి శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్నారు. లైఫ్ సినిమా బుధవారం నాడు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా ప్రారంభమైంది. సీనియర్ నేత గుత్తా సుఖేందర్ రెడ్డి పూజతో లైఫ్ చిత్రం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నటుడు సురేష్ క్లాప్ కొట్టగా, నిర్మాత డీఎస్ రావ్ కెమెరా స్విచ్చాన్ చేయగా శివన్నారాయణ గౌరవ దర్శకత్వం వహించారు. మోనాలిసా మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు రావడం చాలా ఆనందంగా వుంది. నాతో తెలుగు సినిమా చేయడం చెప్పలేని ఆనందంగా ఉంది. ఇప్పుడు తెలుగు రాదు కానీ తెలుగు త్వరలో నేర్చుకుంటా, హీరోయిన్‌గా చేస్తున్న లైఫ్ సినిమా అందరికీ మంచి లైఫ్ ఇస్తుందని భావిసు_న్నాను. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు.

## యువ హీరోలు ముఖ్య అథితులుగా ప్రేమిస్తున్నా ప్రీ రిలీజ్

వరలక్ష్మీ పప్పుల ప్రజెన్స్‌లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో మత్రి రవికుమార్ నిర్వాహణలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమా ప్రేమిస్తున్నా. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లుగా నటించారు. ప్రేమిస్తున్నా సినిమా నవంబర్ 7న థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను చిత్ర యూనిట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులలతో పాటు యువ హీరోలు పూరి ఆకాష్, రోషన్ కనకాల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో



రోషన్ కనకాల మాట్లాడుతూ... ఒక సినిమా విడుదల తేది వరుకు వచ్చింది అంటే దాని వెనక ఉన్న కష్టాలు నాకు తెలుసు. ప్రేమిస్తున్నా అందరి ఆశీస్సులతో నవంబర్ 7న విడుదల కానుంది, సాత్విక్ నటన చాలా బాగుం టుంది, డెబ్యూ హీరోలా కాకుండా బాగా చేసాడు. మూవీ యూనిట్ అందరికి బెస్ట్ విషెస్ తెలిపారు. పూరి ఆకాష్ మాట్లాడుతూ... హీరో సాత్విక్ తనకు తమ్ముడిలాంటివాడని, చిన్నప్పటి నుండి సాత్విక్ చైల్డ్ యాక్టర్‌గా ఎదిగి, ఇప్పుడు హీరోగా తన మొదటి సినిమా చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని చెప్పారు. సాత్విక్ ఎన్నో ఆడిషన్లు ఇచ్చి, తన సొంత కష్టం మీద ఎదిగాడని, అతను ఒక నిజమైన నటుడని ప్రశంసించారు. 'ప్రేమిస్తున్నా' టీజర్, పాటలు చూసినప్పుడు సాత్విక్ నటన సినిమాకు ప్రధాన ఆకర్షణ అని, అతని నటన కోసమే సినిమా చూడాలనిపిస్తుందని అన్నారు. దర్శకుడు భనుకి, నిర్మాత కనకదుర్గారావుకి ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. ప్రేమిస్తున్నా చిత్రం నుండి ఇటీవల సోల్ ఆఫ్ ప్రేమిస్తున్నా, మరియు చిత్ర ట్రైలర్ ను మేకర్స్ విడుదల చేశారు.

## డాల్బీ ఆట్మాస్ సౌండ్ తో స్టన్నింగ్ గా 'శివ'



కింగ్ నాగార్జున ఆల్ టైం కల్ట్ క్లాసిక్ 'శివ' బాక్సాఫీసు రికార్డులని తిరగ రాస్తూ ఇండియన్ సినిమాను 'బిఫోర్ శివ', 'ఆఫ్టర్ శివ'గా రీడిఫైన్ చేసింది. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో 1989లో విడుదలైన శివ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మాతలు అక్కినేని వెంకట్ సురేంద్ర యార్లగడ్డ నిర్మించారు. అన్నపూర్ణ స్టూడియోస్ 50 ఇయర్స్ సందర్భంగా శివ చిత్రాన్ని 4కె డాల్బీ ఆట్మాస్ లో నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఫ్యాన్స్ సమ క్షంలో శివ రీరిలీజ్ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో కింగ్ నాగార్జున, దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ పాల్గొన్నారు. అద్భుతమైన 4కె విజువల్స్, డాల్బీ ఆట్మాస్ సౌండ్ తో ట్రైలర్ అదిరి పోయింది. ప్రతి సీన్‌లో టెన్షన్, ఎమోషన్ ఆడియన్స్‌ని కట్టిపడేసింది. ట్రైలర్ చివర్లో నాగర్జున సైకిల్ చైన్ లాగిన సీన్ గూస్బంప్స్ క్రియేట్ చేసింది. శివ మ్యాజిక్‌ని 4కె డాల్బీ ఆట్మాస్‌లో థియేటర్స్‌లో చూడాలనే ఎక్సయిట్మెంట్ ట్రైలర్ మరింతగా పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కింగ్ నాగార్జున మాట్లా డుతూ... ఎంతో ప్రేమతో వచ్చిన మీ అందరికీ థాంక్యూ. ఈ సినిమాని మీ నాన్నగారు, అమ్మగారు థియేటర్స్‌లో చూసుంటారు. వాళ్ళందరికీ థాంక్యూ. ఇప్పుడు అదే ప్రేమతో మీరు వచ్చారు. మీకు థాంక్యూ. అందరికంటే నా మిత్రుడు రామ్ గోపాల్ వర్మకి థాంక్యూ. 36 ఏళ్ల క్రితం నాతో శివ సినిమా తీసి నన్ను పెద్ద స్టార్‌ని చేశారు. పొద్దున్నే సినిమా చూశాను. స్టన్నింగ్ గా అనిపిం చింది. రాము దాదాపు 6 నెలలు చాలా ప్రేమతో ఇష్టపడి ప్రతి సౌండ్ ట్రాక్ ని మళ్లీ ఒరిజినల్ సినిమా చేసినట్టుగా, ఒక మైల్ స్టోన్ గా నిలబెట్టాలని చాలా అద్భుతంగా డిజైన్ చేశాడు. సినిమా చాలా అవుట్ స్టాండింగ్‌గా వచ్చింది. ఇప్పటికి కూడా అంతే స్టన్నింగ్ గా అనిపించింది. ఇప్పుడు ఎందుకు ఇలాంటి సౌండ్ డిజైన్ తో నేను చేస్తున్న సినిమాలు రావడం లేదనిపించింది.


## సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో శ్రీవిష్ణు

వైవిద్యభరితమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీవిష్ణు కథానాయకుడిగా ప్రొడక్షన్ నెం.39 ని అధికారికంగా ప్రకటించింది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి సన్నీ సంజయ్ రచన మరియు దర్శకత్వం వహిస్తున్నారు."ప్రతి యువకుడి కథ"(The Story of Every Youngster) అనే అద్భుతమైన ట్యాగ్ లైన్‌తో ఆవిష్కరించబడిన ఈ అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. సినిమా యొక్క ఆలోచనాత్మక మరియు భావోద్వేగాలతో కూడిన ప్రపంచంలోకి ఈ పోస్టర్ ప్రేక్షకులను తీసుకొని వెళుతుంది. తనదైన వినోదాత్మక నటనతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడమే కాకుండా, అన్ని రకాల భావోద్వేగాలను గొప్పగా పలికించగల సామర్థ్యమున్న నటుడిగా పేరుగాంచిన శ్రీ విష్ణు, ఈ సినిమాలో మరో చిరస్మరణీయ పాత్రకు ప్రాణం పోసేందుకు సిద్ధంగా ఉన్నారు. 'అనగనగా'తో ఓటీటీలో అరంగేట్రం చేసి విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు సన్నీ సంజయ్, మరో గొప్ప కథతో రాబోతున్నారు. సున్నితమైన భావోద్వేగాలతో నిండిన, రోజువారీ జీవితాన్ని నిర్వచించే నిశ్శబ్ద సంఘర్షణలు, ఆశలు మరియు సంతృప్తిలను అన్వేషించే కథతో మరోసారి ప్రేక్షకుల మనసు దోచుకోబోతున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రంగా నిర్మిస్తున్నాయి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.39గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా, ఆకర్షణీయమైన కథాకథనాలతో ప్రేక్షకులను మరపురాని అనుభూతిని అందించనుంది.



## ప్రణవ్ మోహన్ లాల్ 'డీయస్ ఈరే'

ప్రణవ్ మోహన్ లాల్ కథానాయకుడిగా నటించిన సినిమా 'డీయస్ ఈరే'. మిస్టరీ హారర్ థ్రిల్లర్‌గా రూపొందింది. 'భూత కాలం', 'భ్రమ యుగం' ఫేమ్ రాహుల్ సదాశివన్ దర్శకత్వంలో నైట్ షిఫ్ట్ స్టూడియోస్, వైనాట్ స్టూడియోస్ సంస్థలపై చక్రవర్తి రామచంద్ర, ఎస్ శశికాంత్ నిర్మించారు. తెలుగు రాష్ట్రాల్లో సుప్రసిద్ధ నిర్మాణ సంస్థ శ్రీ స్రవంతి మూవీస్ విడుదల చేస్తోంది. మలయాళంలో అక్టోబర్ 31న 'డీయస్ ఈరే' విడుదలైంది. నవంబర్7న పెయిడ్ ప్రీమియర్లతో తెలుగు వెర్షన్ విడుదల చేస్తున్నారు. నవంబర్8న రెండు తెలుగు రాష్ట్రాల్లో పూర్తి స్థాయిలో సినిమా విడుదల కానుంది. 'డీయస్ ఈరే' తెలుగు ట్రైలర్ విడుదల చేశారు. 'డీయస్ ఈరే'ట్రైలర్ చూస్తే... ఓ విలాసవం తమైన భవంతి కనిపిస్తుంది. అందులో ఓ వ్యక్తి మహిళ హెయిర్ క్లిప్ పట్టుకుని కూర్చుంటాడు. ఆ తర్వాత వింత గొంతు ఒకటి వినబడుతుంది. 'ఆకాశం... భూమి... భూడిద అవ్వగా, లోకం కన్నీళ్ల భయంతో నిండుతుంది' అని ట్రైలర్ ముగిసింది. కథ ఏమిటి? అనేది రివీల్ చేయకుండా హారర్, థ్రిల్స్ ఎలిమెంట్స్ పుష్కంలంగా ఉన్నాయని చెప్పారు. మలయాళంలో 'డీయస్ ఈరే'కు సూపర్ హిట్ టాక్ వచ్చింది. వసూళ్లతో పాటు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి. కమల్ హాసన్ 'పుష్పక విమానం', 'నాయకుడు' నుంచి ధనుష్ 'రఘువరన్ బీటెక్' వరకు తెలుగులో శ్రీ స్రవంతి మూవీస్ విడుదల చేసిన పరభాషా సినిమాలు భారీ విజయాలు సాధించడంతో పాటు విమర్శ కుల - ప్రేక్షకుల ప్రశంసలు పొందాయి. ఆ కోవలో 'డియస్ ఈరే' కూడా చేరుతుందని చెప్పవచ్చు.



## 'పెద్ది' ఫస్ట్ సింగిల్ చికిరి చికిరి



మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా మూవీ 'పెద్ది' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఇంతకు ముందు ఎప్పుడూ చూడని పాత్రకు ప్రాణం పోసేందుకు రామ్ చరణ్ అద్భుతంగా ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఫస్ట్ గ్లింప్స్ పాన్ ఇండియా సెన్సేషన్ క్రియేట్ చేసింది. మరింత ఎక్సయిట్మెంట్ క్రియేట్ చేస్తూ మేకర్స్ ఫస్ట్ సింగిల్- చికిరి చికిరి ప్రోమోను రిలీజ్ చేశారు. ఈ ప్రోమో, దర్శకుడు బుచ్చిబాబు సానా, అకాడమీ అవార్డు విన్నింగ్ కంపోజర్ ఎ.ఆర్. రెహమాన్ పట్ల తనకున్న అభిమానాన్ని, గౌరవాన్ని పంచుకుంటూ, పాట సందర్భాన్ని వివరిస్తూ ప్రారంభమవుతుంది. కొండల మధ్య నివసించే హీరో, ఒక అమ్మాయిని చూసిన వెంటనే ఉప్పొంగే భావోద్వేగం సంగీతంగా, సంబరంగా వెలువడుతుందని సందర్భాన్ని వివరించారు. హీరో అమ్మాయిని 'చికిరి' అని పిలుచుకో వడం ఈ పాటకు ప్రాణం అయింది. రెహమాన్ సృష్టించిన హై వోల్టేజ్ బీట్‌లకు అనుగుణంగా రామ్ చరణ్ తన సిగ్నేచర్ మాస్ డాన్స్ స్టైల్, ఎనర్జీ తో అదరగొట్టారు. ఈ పాటలో చరణ్ హుక్‌స్టెప్ క్షణాల్లో వైరల్ అయ్యింది. నవంబర్ 7న విడుదల కాబోతున్న 'చికిరి చికిరి' లిరికల్ వీడియో కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే కాన్సెప్ట్ వీడియోతోనే ప్రేక్షకుల్లో క్యురియాసిటీ పెరిపోయింది. రెహమాన్ సంగీతం, చరణ్ స్టెప్స్, బుచ్చిబాబు మార్క్‌తో ఈ ఆల్బమ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## 'రాంబాయి నీ మీద నాకు..' సాంగ్ లాంచ్

అఖిల్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను



వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ సినిమా నుంచి 'రాంబాయి నీ మీద నాకు..' లిరికల్ సాంగ్ ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్, భూమా మౌనిక చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాకింగ్ స్టార్ మంచు మనోజ్ మాట్లాడుతూ - నా కెరీర్‌లో 2.ఓ ఈటీవీ విన్‌లో ఉస్తాద్ అనే షోతో స్టార్ట్ అయ్యింది. ఆ తర్వాత భైరవం, మిరాయ్ లాంటి హిట్ సినిమాలు దక్కాయి. మంచి కంటెంట్‌తో మూవీస్, షోస్ చేస్తూ ఈటీవీ విన్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఈ ప్రాజెక్ట్ గురించి నాకు తెలుసు. రెండేళ్లుగా ఈ టీమ్ "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా కోసం కష్టపడుతున్నారు. ఒక పల్లెటూరిలో జరిగిన యదార్థ ఘటన ఈ సినిమా. జరగకూడని ఘటన అది. ఇటీవల లిటిల్ హార్ట్స్ అనే ఎంటర్ టైనింగ్ మూవీ చేశారు. "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా కూడా లైట్ మూవ్ మెంట్స్‌తో వెళ్తూ హెవీ ఎమోషన్‌తో పూర్తవుతుంది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది. అన్ని అవార్డ్స్ ఈ సినిమాకు వస్తాయి. "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా సక్సెస్ మీట్‌కు వచ్చి డీటెయిల్డ్‌గా మాట్లాడుతా. జీవితంలో కష్టపడతా, ఎవరినీ మోసం చేయను, బాగా చూసుకుంటా అనే మాటను మౌనికకు ఇచ్చాను. మీరూ మిమ్మల్ని నమ్మి మీతో వచ్చిన వారి చేయిని జీవితంలో వదిలిపెట్టకండి. ఒక ప్రేమ జంటకు జరిగిన అన్యాయాన్ని ఒక ఊరు ఊరంతా బయటకు రాకుండా తొక్కిపెట్టిందంటే అది ఎంత దారుణమైన విషయమో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమా రిలీజ్ అయ్యాక డైరెక్టర్ సాయిలుకు బెదిరింపు కాల్స్ వస్తాయి. అప్పుడు నీకు సపోర్ట్‌గా నేనుంటా. ఇలాంటి పాయింట్‌ను డైరెక్టర్ సినిమాగా చేశాడంటే అతనికి హ్యాట్సాఫ్. ఇలాంటి మంచి సినిమాను థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయండి అన్నారు.

## ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్‌తో "చిరంజీవ" - అనిల్ రావిపూడి

రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఆహా ఒరిజినల్ ఫిల్మ్ "చిరంజీవ". ఈ చిత్రంలో కుషిత కల్లపు హీరోయిన్‌గా నటించింది. స్ట్రీమ్ లైన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాహుల్ అవుదొడ్డి, సుహాసినీ రాహుల్ నిర్మించారు. అభినయ కృష్ణ దర్శకత్వం వహించారు. ఈ నెల 7వ తేదీ నుంచి చిరంజీవ సినిమా ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ సినిమా ప్రెస్ ప్రీమియర్ షో, ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్



రావిపూడి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ - చిరంజీవ మూవీ కాన్సెప్ట్ గురించి అభి చెప్పాడు. చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. అభి నాకు గౌతమ్ ఎస్ ఎస్ సీ సినిమా టైమ్ నుంచి తెలుసు. ఆ సినిమాలో మంచి రోల్ చేశాడు. నేను అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేశాను. ఆ మూవీ తర్వాత మేము మంచి ఫ్రెండ్స్ అయ్యాం. యాక్టర్స్ ను బాగా ఇమిటేట్ చేస్తుంటాడు. కందిరీగ సినిమాకు తెలంగాణ యాసలో డైలాగ్స్ రాసేందుకు అభి హెల్ప్ చేశాడు. అదిరే అభిగా జబర్దస్త్ తో తెలుగు ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకున్నాడు. ఇప్పుడు దర్శకుడిగా మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నా. రాజ్ తరుణ్ కు కూడా ఈ సినిమా కమ్ బ్యాక్ కావాలని కోరుకుంటున్నా. చిరంజీవ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

## 'జిగ్రీస్' మీరేలే సాంగ్

కృష్ణ బురుగుల, ధీరజ్ ఆత్రేయ, మణి వక్కా, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో మౌంట్ మెరు పిక్చర్స్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ క్రేజీ ఎంటర్‌టైనర్ "జిగ్రీస్". హరిష్ రెడ్డి ఉప్పుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి కృష్ణ వోడపల్లి నిర్మాత. ఇప్పటికే విడుదలైన టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తాజాగా మీరేలే సాంగ్ లాంచ్ చేశారు. సయ్యద్ కమ్రాన్ ఈ సాంగ్ ని ఫ్రెండ్ షిప్ మెలోడీగా కంపోజ్ చేశారు.



హరీష్ రెడ్డి ఉప్పుల రాసిన లిరిక్స్ ఫ్రెండ్స్ మధ్య ఎమోషన్ ప్రజెంట్ చేశాయి. ఏక్‌నాథ్ వోకల్స్ సాంగ్ ని మరింత టచ్చింగ్ గా మార్చింది. ఈ సాంగ్ ఇన్స్టంట్ గా అందరికీ కనెక్ట్ అవుతుంది. జిగ్రీస్ ఫ్రెండ్షిప్, క్రేజీ అడ్వెంచర్స్, హిలేరియస్ రోడ్ ట్రిప్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ఈశ్వరాదిత్య డీవోపీ, కమ్రాన్ మ్యూజిక్, చాణక్య రెడ్డి ఎడిటర్. జిగ్రీస్ నవంబర్ 14న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044